
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

కర్నూలు  fb.com/vaartha

Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

24-10-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 266 పేజీలు: 10+4 వెల: 6.50


అసలు చట్టాలు అమలవుతున్నాయా? సుప్రీం 5లో

ఛోటా రాజన్‌కు బెయిలు మంజూరు

# దీపావళి నుంచి ఉచిత గ్యాస్



బుధవారం సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశం దృశ్యం

## 3 సిలిండర్లు ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం

## ఇక ఇసుక పూర్తిగా ఉచితం

## శారదా పీఠం భూకేటాయింపులు రద్దు

## ఆలయ కమీటీల సభ్యుల సంఖ్య పెంపు

## రాష్ట్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

**విజయవాడ అక్టోబరు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన ఎపి మంత్రి వర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. దీపావళి నుంచి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. నగదు చెల్లించి సిలిండర్ కొనుగోలు చేస్తే 48 గంటల్లో తిరిగి అకౌంట్‌లో నగదు జమయ్యేలా చూడాలని నిర్ణయించారు. ఒకేసారి మూడు సిలిండర్లు తీసుకోకుండా ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ ఇవ్వాలని నిర్ణయించారు. ఈ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వంపై ఏడాదికి రూ.2700 కోట్ల భారం పడుతుందని మంత్రివర్గంలో చర్చ జరిగింది. రాష్ట్రం ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్ వాగ్దానాలన్నింటిని అమలు చేస్తామని సిఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు. అందులో భాగంగానే దీపం పథకం కింద ఈ నెల 31 నుంచి మూడు వంట గ్యాస్ సిలెండర్లను ఇస్తున్నట్లు తెలిపారు. ఇది రాష్ట్ర మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న దీపావళి కానుకని స్పష్టం చేసారు.

రాష్ట్రంలో అర్హులైన మహిళలందరికి ఉచిత గ్యాస్ సిలెండర్లు అందించడం జరుగుతుందన్నారు. ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్ కలిగి, అర్హతలు ప్రతి కుటుంబానికి గ్యాస్ సిలెండర్లు ఇస్తామన్నారు. ఏడాదికి నాలుగు నెలల వ్యవధి ఒక్కో ఉచిత గ్యాస్ సిలెండరు ఇస్తామన్నారు. గ్యాస్ సిలెండరు కోసం ఈ నెల 24 నుండి బుకింగ్ ఏర్పాట్లు చేసామన్నారు. ఈ నెల 31న సిలెండరు ఇస్తామన్నారు. గ్యాస్ సిలెండరు తీసుకున్న లబ్దిదారులకు రెండు రోజుల్లో వారి బ్యాంకు ఖాతాల్లో సబ్సీడీ మొత్తం వేస్తామన్నారు, ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రభుత్వానికి ఇబ్బందన్నారు. అయినప్పటికి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉచిత సిలెండరు ఇస్తున్నామన్నారు. ఉచిత ఇసుక విధానంలో సీనరేజ్, జీఎస్టీ ఛార్జీల రద్దుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సీనరేజ్ ఛార్జీల రద్దు వల్లే ప్రభుత్వంపై రూ.264 కోట్ల భారమని అంచనావేశారు. ఉచిత ఇసుక లక్ష్యం నెరవేర్చేందుకు నష్టం భరిద్దామని సిఎం చెప్పినట్టు సమాచారం. పట్టా భూముల్లో ఎవరి ఇసుక వారు తీసుకునేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఉచిత ఇసుక సరిగా అమలయ్యేలా చూడాలని మంత్రులు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రులకు సిఎం ఆదేశాలు జారీ చేశారు.

ఇసుక లేని జిల్లాల్లో మినరల్ డీలర్లను పెట్టి ధరల నియంత్రణ చేపట్టాలని నిర్ణయించారు. ఉచిత ఇసుక విధానాన్ని పక్కగా అమలు చేయాలన్నారు. ఇసుక లభ్యతను పెంచేందుకు సీనరేజీని రద్దు చేసినట్లు వివరించారు. చెన్నయి, హైదారాబాద్, బెంగుళూరు మార్గాలో తరలింపు అధికంగా జరుగుతోందని నివేదికలు ఉన్నాయన్నారు. ఆయా మార్గాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటుచేసి పటిష్ట పర్యవేక్షణ ఉండాలని చంద్రబాబు స్పష్టం చేసారు. ఉచిత ఇసుక విధానం నిబంధన >>2

## మంత్రులకు సిఎం 'క్లాస్'

**విజయవాడ అక్టోబరు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలకు ఆమెదముద్ర పడింది. అయితే కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత మంత్రులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు సీఎం చంద్రబాబు తాజా రాజకీయ పరిస్థితులపై చర్చ సాగినట్టుగా తెలుస్తుండగా మంత్రులతో చంద్రబాబు సీరియస్ కామెంట్స్ చేశారు. మంత్రులు ప్రోయాక్టివ్‌గా పని చేయాలని స్పష్టం చేశారు. మంత్రులు స్పీడ్ పెంచాలి, అదే సమయంలో సమర్ధంగా పని చేయాలంటూ మంత్రులకు క్లాస్ తీసుకున్నారు. ఇకనుంచి ప్రతిరోజు ముఖ్యమేనంటూ సిఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు.

## రైల్వే సిబ్బందికి 3శాతం డిఎ

### జులై 1 నుంచి వర్తింపు

**గుంతకల్లు రైల్వే,అక్టోబరు 23,ప్రభాతవార్త:** రైల్వే మంత్రిత్వ శాఖతో పాటు, కేంద్ర ప్రభుత్వ సర్వీసులలో పనిచేస్తున్న సిబ్బందికి, పెన్షనర్లకు అదనంగా మరో మూడు శాతం కరువుభత్యం/భృతిని కేంద్ర ప్రభుత్వం ఆమోదించడంతో రైల్వే మంత్రిత్వ శాఖ ఈ మేరకు కేంద్రప్రభుత్వ నిర్ణయాన్ని అమలు చేసేందుకు ప్రక్రియలో భాగంగా రైల్వే బోర్డును మానవ వనరుల మేనేజ్‌మెంట్ సర్వీసుల విభాగం డిప్యూటీ డైరెక్టర్ తాజాగా ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 16న ప్రధాన మంత్రి >>2



బుధవారం రష్యాలోని కజన్‌లో బ్రిక్స్ సమావేశాల సందర్భంగా భేటీ అయిన చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్, ప్రధాని మోడీ

# యుద్ధాల శకానికి తెర

# ఇక అంతా దౌత్య బంధమే

## సవాళ్లను సమష్టిగా ఎదుర్కొందాం

## విభజన సిద్ధాంతాలు లేని కూటమి

## బ్రిక్స్ సదస్సులో ప్రధాని మోడీ

**కజన్, అక్టోబరు 23:** యుద్ధానికి భారత్ వ్యతిరేకమని, చర్చలు, దౌత్యసంప్రదింపులద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని భారత్ విశ్వసిస్తున్నదని ప్రధానిమోడీ వెల్లడించారు. బ్రిక్స్ సమావేశాల్లో పాల్గొనేందుకు రష్యా చేరుకున్న మోడీ కజాన్‌నగరంలో జరుగుతున్న ఐదు దేశాల కూటమిదేశాలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌తో భేటీ తర్వాత బ్రిక్స్ సమావేశంలో పాల్గొన్న మోడీ కీలక ప్రసంగంచేసారు. ఇప్పటికే పుతిన్‌వద్ద కూడా ఇదే అంశాన్ని ప్రస్తావించారు. అన్ని వివాదాలను చర్చలద్వారానే పరిష్కరించుకోవచ్చుని, యుద్ధాలశకం ముగిసిందని ఆయనఅన్నారు. ప్రపంచం మొత్తం అనేక తీవ్రస్థాయి సవాళ్లను ఎదుర్కొంటున్న >>2

## జిన్‌పింగ్‌తో ప్రధాని మోడీ భేటీ 7లో



వైసిపికి గట్టిదెబ్బ

## వాసిరెడ్డి పద్మ రాజీనామా

**విజయవాడ,అక్టోబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** వైసిపికి గట్టి దెబ్బ తగిలింది. ఆ పార్టీ మహిళా నేత, మహిళా కమీషన్ మాజీ చైర్మన్ వాసిరెడ్డి పద్మ ఆ పార్టీకి రాజీనామా చేసారు. గత కొంత కాలం నుంచి ఆమె పార్టీ కార్యక్రమాలకు ఆమె దూరంగా ఉంటున్నారు. ఈ క్రమంలో ఈ రోజు తాను పార్టీకి రాజీనామా చేసి, ఆ లేఖను పార్టీ కార్యాలయానికి పంపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసిపి అధ్యక్షుడు వైఎస్ జగన్‌పై తీవ్ర విమర్శలు చేసారు. గత అయిదేళ్లలో జగన్ పేద ప్రజలను దోచుకున్నారు. అయిదేళ్లలో మహిళలకు ప్రాధాన్యతను ఇవ్వలేదు. గత ప్రభుత్వంలో ఎన్నో అవమానాలు జరిగినా క్రమశిక్షణ కలిగిన పార్టీ కార్యకర్తగా భరించానన్నారు. గత ప్రభుత్వ హయంలోను అనేక దాడులు జరిగాయి. సిఎం హోదాలో జగన్ పరామర్శించలేదు. మహిళలపై జరుగుతున్న >>2



# అంకారాలో భారీ ఉగ్రదాడి

## ఇద్దరు టెర్రిస్టులు, ముగ్గురు పౌరులు మృతి

### మరో 14 మందికి తీవ్రగాయాలు

**అంకారా, అక్టోబరు 23:** తుర్కియే రాజధాని అంకారాలో భారీ ఉగ్రదాడి జరిగింది. ఈదాడిలో ఇద్దరు ఉగ్రవాదులతోపాటు ముగ్గురుపౌరులు చనిపోయారు. మరో 14 మందికి తీవ్ర గాయాలయినట్లు తుర్కియే అధికారులు తెలిపారు. టర్కీ ఏరోస్పేస్ ఇండస్ట్రీస్‌ప్రధాన కార్యాలయంపై బుధవారం భయంకరమైన దాడిజరిగింది. తుపాకులు బాంబులతో దాడిచేసారు. అంకారాలోని కహ్రామాంకజాన్‌లోని టియుఎస్ఎఎస్ సౌకర్యాలపై తీవ్రవాదదాడిజరిగింది. పదిమందికంటే ఎక్కువ మంది ప్రజలు చనిపోయినట్లు తెలుస్తోందని అంతర్గత వ్యవహారాల మంత్రి అలీ యెర్లికాయ సోషల్ మీడియాలో ట్వీట్‌చేసారు. ఈ దాడికి పాల్పడింది ఎవరన్నది స్పష్టత >>2

## వరి సేకరణ కోసం

# 1800 కోట్ల తాజా రుణం



బుధవారం మీడియా సమావేశంలో రాష్ట్ర మంత్రులు నాదెండ్ల, కొలుసు పార్థసారధి, అనిత.కొల్లు రవీంద్ర

మొదటి 100 రోజుల్లోనే రూ. 1674 కోట్ల ధాన్యం బకాయిలు చెల్లింపు

మీడియాకు వెల్లడించిన మంత్రులు కొలను, నాదెండ్ల, అనిత, కొల్లు రవీంద్ర

**విజయవాడ,అక్టోబరు23, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వరి సేకరణకోసం ఎపిమార్క్‌ఫెడ్ ద్వారా రూ.1800ల కోట్లు మేర తాజా రుణం పొందేందుకై ప్రభుత్వ హామీని జారీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఎపి పౌర సరఫరాల కార్పొరేషనన లిమిటెడ్ ఆధ్వర్యంలో 2924-25 ఈ కార్యక్రమం జరుగుతుంది, బుధవారం ఎపి సచివాలయంలో మంత్రులు కొలసు పార్ధసారధి, నాదెండ్ల మనోహర్, వంగలపూడి అనిత.కొల్లు రవీంద్ర సంయుక్తంగా నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నిర్వహించిన మంత్రి మండలి సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రైతన్న సంక్షేమం లక్ష్యంగా వ్యవసాయానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందన్నారు. మన ప్రభుత్వం అధికారలోనికి వచ్చిన తరువాతగత ప్రభుత్వం రైతన్నలకు పెట్టిన ధాన్యం బకాయిలను 100 రోజులల్లో రూ.1674 కోట్లను చెల్లించింది. ప్రస్తుత ఆర్దిక సంవత్సరంలో వ్యవసాయరంగానికి రూ264కోట్లురుణాలు అందజేయాలన్నారు. ఎపి విత్తన సంస్ద ఇప్పటికే ఎపి సహకర బ్యాంకునుంచి రుణాలను తీసుకుందన్నారు.

రూ 80కోట్ల బ్యాంక్ రుణానికి ప్రభుత్వం గ్యారెంటీ కొనసాగించడానికి ప్రతినాదనను రాష్ట్ర మంత్రివర్గం అంగీకరించిందన్నారం. దీపావళిపండుగ వచ్చిందనే విధంగా ఉచిత గ్యాస్‌సిలెండర్లు పంపిణీ జరుగుతుందన్నారు. ఈరోజు గ్యాస్‌సిలెండరు 894.92గా ఉందన్నారు. ఏడాదికి ఉచితంగా మూడు సిలెండర్లు అంటే రూ.2684 మేర లబ్ది లభిస్తోందన్నారు. జాతీయ మానవ హక్కుల కమీషన్ న్యూఢిల్లీ, భారత ప్రభుత్వ సామాజిక న్యాయమంత్రిత్వ శాఖ నుంచి అందిన సమాచారం ప్రకారం కుష్టు. బదిర, మూగవారి పట్ల వివక్షతను నిర్మూలించేందుకు శాసనసభ ముందు ఉంచడానికి చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపిందన్నారు. ఇసుక రవాణా పూర్తి పారదర్శకంగా నిర్ణయిస్తామన్నారు. సూపర్ సిక్స్ సంబంధించిన ప్రతి హామీ అమలు లోకి వస్తోందన్నారు. దీపావళికి దీపం పథకం ప్రారంభవుతుందన్నారు. విద్యార్దులకు రూ. వందల కోట్లు రావాల్సిన రీఎయింబర్స్‌ను చెల్లించేందుకు మంత్రి మండలి కీలక నిర్ణయం తీసుకుందన్నారు.

## ఉత్తరాంధ్రకు వర్ష సూచన

### రేపు తెల్లవారుజామున 'దానా' తుఫాన్ తీరందాటే అవకాశం

**విజయవాడ అక్టోబరు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** తూర్పు మధ్య బంగాళాఖాతంలో దానా తుఫాన్, రేపటికి వాయువ్య బంగాళాఖాతంలో తీవ్ర తుఫానుగా రూపాంతరం చెందుతుంది. గడిచిన 6 గంటల్లో గంటకు 15 కిమీ వేగంతో కదులుతున్న తుపాన్, గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం తెల్లవారుజామున లోపు తీరం దాటే అవకాశం ఉంది. పూరీ-సాగర్ ద్వీపం మద్య భితార్కానికా మరియు ధమ్రా సమీపంలో తీరం దాటనున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతానికి పారాదీప్ కి 520 కి.మీ సాగర్ ద్వీపానికి 600 కిమీ మరియు ఖేపుపరా కి 610 కిమీ దూరంలో దానా తుపాన్ కేంద్రీకృతమై ఉంది. దీని ప్రభావంతో శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలోని తీరప్రాతంవెంబడి ఈరోజు మధ్యాహ్నాం నుంచి గంటకు 80-100 కిమీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది . రేపు రాత్రి నుంచి 100-110కిమీవేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. భారీ >>2

## ఈసారి నాకోసం.. ఓట్లడుగుతున్నా!



నామినేషన్ అనంతరం వయనాడ్‌లో ప్రియాంక

మీ అనుబంధాన్ని ఎన్నిటికీ మరువలేను..

35 యేళ్లలో మొదటి సారి తనకోసం ప్రచారం చేసుకొంటున్నానన్న యువనేత


**కాల్పెట్టా, అక్టోబరు 23:** కాంగ్రెస్ పార్టీకోసం 35 ఏళ్లుగా ప్రచారంచేస్తూ మీ ఓట్లను అభ్యర్థిస్తూ వస్తున్నా. మొదటి సారి నాకోసం మిమ్మల్ని ఓట్లకోసం అభ్యర్థిస్తున్నా, వాయనాడు నియోజకవర్గంనుంచి తనను దీవించాలంటూ ఎఐసిసి ప్రధాన కార్యదర్శి వాయనాడు కాంగ్రెస్ అభ్యర్థి ప్రియాంక గాంధీ వాద్రా విజ్ఞప్తిచేసారు. వయనాడు రిటర్నింగ్ అధికారికి నామినేషన్‌పత్రాలను దాఖలుచేసిన తర్వాత జరిగిన భారీ ర్యాలీలో ఆమె ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. 1989 సంవత్సరం నుంచి తాను 17 ఏళ్ల వయసునుంచి కూడా తన తండ్రి దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీకోసం ప్రచారంచేసానని, అంతేకాకుండా తనతల్లి, సోదరుడుఎంతోమంది కాంగ్రెస్ నేతల విజయం కోసం ప్రచారంచేసానని తనకోసం ఓట్లు వేయమని ప్రచారం చేసుకోవడం తనకు ఇదే మొదటి సారి అని ప్రియాంక స్పష్టంచేసారు. అధికారంలో ఉన్న నేతలు ప్రజాప్రతినిధులు మతం ఆధారంగా విభజన సిద్ధాంతాలు అమలుచేస్తున్నారని, విద్వేషాలను పెంచిపోషిస్తున్నారని, స్వాతంత్ర్యం తర్వాత మన దేశంలో ఎన్నడూ ఇలాంటి ఆలోచనలు రాలేదని ఆమె గుర్తుచేసారు. బిజెపి వాయనాడు ఎంపి అభ్యర్థి నవ్యాహరిదాస్ తానే అన్నివిధాలా ప్రియాంకకంటే అనుభవశాలినని చేసిన వ్యాఖ్యలపై ఆమె పరోక్షంగా చురకలు వేసారు.

వాయనాడు యుడిఎఫ్ అభ్యర్థిగా తాను పోటీచేసేందుకు అవకాశం ఇచ్చిన ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గేకు ఆమె కృతజ్ఞతలు చెప్పారు. వాయనాడు ప్రజల తరపున ప్రాతినిధ్యం వహించడం తనకు లభించిన అరుదైన గౌరవంగా భావిస్తున్నానని, తనకు అవకాశం ఇస్తే ఇతోధిక సేవలు అందిస్తానన్నారు. వాయనాడులో గతంలో కూడా తాను పర్యటించానని, భారీ ఎత్తున కొండచరియలు విరిగిపడి 200 మందిప్రాణాలు బలిగొన్న తరుణంలో తానుసైతం ఈప్రాంతంలో పర్యటించా >>2

## బాధితులకు అండగా ఉంటా

### బద్వేలు బాధితురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సిఎం

### ఆమె కుటుంబానికి 10 లక్షల ఆర్థికసాయం ప్రకటించిన జగన్



బాధితురాలి కుటుంబాన్ని పరామర్శిస్తున్న జగన్

**బద్వేలు, అక్టోబరు 23 ప్రభాతవార్త:** రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న హత్యలు, అత్యాచారాలకు ప్రభుత్వం బాధ్యత వహించడంలో నిర్లక్ష్యం వహించడం వలన సంఘటనలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు.

బుధవారం బాధితురాలి కుటుంబాన్ని పరామర్శించేందుకు బద్వేలుకు వచ్చిన అనంతరం విలేకర్లతో మాట్లా డుతూ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలలలోనే రాష్ట్రంలో మహిళలపై 77 సంఘటనలు చోటు చేసుకున్నాయని ఇంతటి అసమర్థత పాలన మరొకటి ఉండదని, ప్రజలకు బుద్ధిచెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. బద్వేలులో మైనర్ బాలికపై శనివారం విఘ్నేష్ అనే యువకుడు దారుణంగా పెట్రోలు పోసి హత్య నిప్పంటిస్తే చావుబ్రతుకులలో ఉన్నఆమెకు వైద్యం అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందన్నారు. మెరుగైన వైద్యం అందకనే అనేకమంది మహిళలు సంఘటనజరిగిన వెంటనే చనిపోతున్నారని ప్రభుత్వంఇంత బాధ్యతా >>2



బుధవారం న్యూఢిల్లీలో కిట్టూర్‌రాణి చెన్నమ్మ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న లోక్‌సభస్పీకర్ ఓంబిర్లా తదితరులు

# ఇక అంతా దౌత్య బంధమే

>> తరుణంలో బ్రిక్స్ సమావేశం జరుగుతున్నదని, ఉత్తరదక్షిణం, తూర్పుపడమరలను విభజిస్తూ ప్రస్తుతం ప్రపంచం అతలాకుతలం అవుతున్నదని అన్నారు. ద్రవ్యోల్బణం కట్టడి, ఆహారం, విద్యుత్; ఆరోగ్యం, జలసంరక్షణ అంశాలనే ప్రధాన అంశాలుగా ప్రపంచానికి చేరువచేయాల్సిన అవసరం ఉందన్నారు. టెక్నాలజీ వృద్ధిచెందుతున్న నేటి యుగంలో కొత్త సవాళ్లుకూడా ఎదురవుతున్నాయని, తప్పుడు సమాచారం ఆన్‌లైన్‌లో వ్యాప్తి చెందుతున్నదని, సైబర్ మోసాలు కూడా పెరిగాయని, డీప్‌ఫేక్ వార్తలు పెరిగిపోతున్నాయని మోడీ ఆందోళన వ్యక్తంచేసారు. ఇలాంటి విపత్కర సమయంలో బ్రిక్స్ గ్రూపింగ్‌పై భారీ అంచనాలున్నాయని, సమ్మిళిత వేదికగా బ్రిక్స్ ఈ రంగాల్లో సానుకూల పాత్ర పోషిస్తుందని ప్రధాని అన్నారు. ప్రజోపయోగ పనులకే మా ప్రాధాన్యం ఎక్కువ ఉంటుందని, బ్రిక్స్ విభజన సిద్ధాంతాలు లేనిదని, ఏకైక నిర్ణయంతో కొనసాగుతుందని మోడీ పేర్కొన్నారు. బ్రిక్స్ పరంగా మేం చర్చలు, దౌత్యపరమైన విధానాలకే మద్దతిస్తామని, యుద్ధాలకు కాదని మోడీఅన్నారు. కరోనా మహమ్మారి సమయంలో కూడా బ్రిక్స్ కూటమి సమిష్టిగాపనిచేసిందని, అందువల్లనే కొవిడ్ సవాళ్లను అధిగమించగలిగామని అన్నారు. సురక్షిత భవిష్యత్తును అందించగలమన్న నమ్మకం మా కూటమికి ఉందన్నారు. ఉగ్రవాదంపై ప్రపంచ యుద్ధం కొనసాగుతూనే ఉంటుందని, భారత్ వెనకడుగువేసే ప్రసక్తి లేదని మోడీ అన్నారు. ఉగ్రవాద నిర్మూలన, ఉగ్రసంస్థలకు ఆర్థికవనరులు సమీకరించడం వంటి వాటిని కూకటివేళ్లతో పెకలించివేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఒకే దృక్పథంతో ముందుకు పోవాలని, అన్ని దేశాలనుంచి సమిష్టి మద్దతుతోనే ఉగ్రవాదంపై ఉమ్మడిపోరును కొనసాగించాలని అన్నారు. యువతను ఉగ్రవాదంవైపు మళ్లించే యోచనకు స్వస్తిచెప్పాలని ఆలాంటి చర్యలను కట్టడిచేయాలని ఆయన అన్నారు.
ఈజిప్టు, ఇరాన్, ఇథియోపియా, యునైటడ్ అరబ్ ఎమిరేట్స్ వంటి దేశాలు కొత్తగా బ్రిక్స్‌లో సభ్యత్వం పొందాయి. ఈదేశాలను సభ్యదేశాలుగా భారత్ స్వాగతిస్తోందని మోడీ అన్నారు. ఏకాభిప్రాయంతోనే అన్ని నిర్ణయాలు తీసుకోగలుగుతామని, బ్రిక్స్ వ్యవస్థాపక సభ్యదేశాల అభిప్రాయాలను మాత్రం గౌరవిస్తామని మోడీ అన్నారు. ఈసారి బ్రిక్స్ సదస్సును కజన్‌నగరంలో నిర్వహించేందుకు ముందుకు వచ్చిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు.

# రైల్వే సిబ్బందికి 3శాతం డిఎ

>> నరేంద్రమోడీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర మంత్రి మండలి ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ప్రతి ఏటా,రెండు దఫాలుగా(ప్రతి ఆరు నెలలకు ఒకసారి) దేశవ్యాప్తంగా ఉన్న నిత్యావసర ధరలను అఖిల భారత వినియోగదారుల ధరల సూచికను పరిగణనలోకి, సమీక్షించిన మేరకు కరువుభత్యాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తోంది.
దీంతో ఈ ఏడాది తొలిదఫాలో మంజూరు చేసిన నాలుగు శాతం కరువు భత్యం/భృతితో 50శాతానికి చేరుకోగ ప్రస్తుతం జులై 1 నుంచి అమలులోకి వచ్చిన రెండు దఫాలో తాజాగా పెంచిన మూడు శాతం కరువు భత్యం/భృతితో మొత్తం 53శాతం శాతా నికి చేరుకుంది. దీంతో మొత్తం కేంద్రప్రభు త్వంలో పనిచేస్తున్న 49.18లక్షల మంది సిబ్బం దితోపాటు మరో 64.89 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లకు లబ్ధి చేకూరనుంది. జూలై–సెప్టెంబరు మూడు మాసాల కరువు భత్యాన్ని అరియర్స్ చెల్లించనుండగా, అక్టోబరు డిఏను వేతనంలో విలీనం చేసి చెల్లించడం జరుగుతుందని రైల్వేఅధికార వర్గాలు తెలిపాయి.

# దీపావళి నుంచి ఉచిత గ్యాస్

>> లను ఎవరైనా అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అక్రమ ఇసుక తవ్వకాలపై సామాన్యులు కుడా ఫిర్యాదు చేసేలా సరికొత్త వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.గ్రామ పంచాయతీల పరిధిలో సొంత అవసరాలకు ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలించేందుకు అనుమతినిచ్చామన్నారు. ఇసుకను తీసుకుని వెళ్లేవారు గ్రామ,వార్డు సచివాలయాల్లో నమోదు చేయించాలన్నారు.రీచ్‌లలో తవ్వకాలు, లోడింగ్ ప్రైవేటుకు అప్పగించే విషయంపై పారదర్శకత ఉండాలన్నారు. ఇసుకను ఉచితంగా ఇచ్చే దశలో అక్రమాలకు తావు లేకుండా స్పందించాలన్నారు.మరో పర్యాయం నేను స్పష్టం చేస్తున్నా,ఇసుక అక్రమ రవాణా విషయంలో రాజకీయ నాయకుల జోక్యంపై తీవ్రంగా స్పందించాలన్నారు. ఏ స్థాయి ప్రజా ప్రతినిధులైన మొహమాటం లేకుండా కఠిన చర్యలుండాలన్నారు. ఆలయ కమిటీల్లో బ్రాహ్మణులు, నాయీ బ్రాహ్మణులకు చోటు కల్పించేందుకు సభ్యుల సంఖ్య పెంచే చట్ట సవరణకు కేబినెట్ ఆమెదం తెలిపింది. విశాఖకు చెందిన వివాదాస్పద పీఠాధిపతి స్వరూపానందేంద్రకు చెందిన శారదాపీఠానికి జగన్ ప్రభుత్వం అప్పనంగా కట్టబెట్టిన 15 ఎకరాల అత్యంత విలువైన భూమిని వెనక్కి తీసుకోవాలనే ప్రతిపాదనకు కేబినెట్ ఆమెదముద్ర వేసింది. వైకాపా ప్రభుత్వ హయాంలో అప్పటి సిఎం జగన్ తన గురువు, అత్యంత సన్నిహితుడైన స్వరూపానందేంద్ర కోరిందే తడవుగా భీమిలి పట్టణాన్ని ఆనుకుని కొత్తవలస గ్రామ పరిధిలో సముద్ర తీరానికి దగ్గర్లో రూ.కోట్ల విలువ చేసే భూమిని ఎకరం రూ.లక్ష చొప్పున అడ్డగోలుగా ఇచ్చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమ భూ కేటాయింపును రద్దు చేయాలని నిర్ణయించింది. అలాగే 13 కొత్త మున్సిపాలిటీల్లో 190 కొత్త పోస్టుల భర్తీ ప్రతిపాదనపైనా క్యాబినెట్ ఆమెదించింది.

# నాకోసం.. ఓట్లడుగుతున్నా!

>> నని ఆమె గుర్తుచేసారు. మీ ధైర్యసాహసాలు నాకు స్ఫూర్తినిచ్చాయని, వాయనాడు కుటుంబంతో కలిసేందుకు తనకు లభించిన అరుదైన అవకాశం సద్వినియోగం చేసుకుంటానని చెప్పారు. వాయనాడు ప్రజలు తన సోదరుడు రాహుల్ వెంటనే నిలిచారని, ప్రపంచం మొత్తం ఆయనకు వెన్ను చూపిస్తే వాయనాడు మొత్తం వెన్నంటి నడిచిందన్నారు. వాయనాడుతో రాహుల్‌కు ఉన్న అనుబంధాన్ని మరింత పటిష్టంచేసేందుకు కృషిచేస్తానని ఆమె చెప్పారు. మీవాణిని నేను వినిపిస్తానని ఆమెచెపుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. విద్వేషం, మతం ప్రాతిపదికన ఓట్లు వేసిన ప్రజలను విడదీస్తోందని ఆమె దుయ్యబట్టారు.కొండప్రాంతప్రజలు తనసోదరి ప్రియాంకను బాధ్యతగా చూసుకుంటారన్న నమ్మకం తనకున్నదని తనలాగే ఆమెనుసైతం పరిరక్షించాలని సూచించారు. ఇకపై పార్లమెంటులో ఇద్దరు వాయనాడుకు ఇద్దరు ఎంపిలుంటారని ఆయన భరోసా ఇచ్చారు. అనధికారిక ఎంపి తానయితే తనసోదరి ప్రియాంక అధికారిక ఎంపి అవుతుందన్నారు. ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గేమాట్లాడుతూ వాయనాడులో ప్రియాంక కేవలం నామినేషన్‌కోసమే రాలేదని, వాయనాడు ప్రజలతో తన అనుబంధం పెంచుకునేందుకు వచ్చారని, కొండప్రాంత ప్రజల పరిరక్షణకు ఛాంపియన్‌గా నిలుస్తారని, ఆమెను ఆశీర్వదిస్తే ఫలితాలుచూపిస్తారని భరోసా ఇచ్చారు.

# అట్టహాసంగా ప్రియాంక నామినేషన్

**వయనాడ్, అక్టోబరు 23 :** వయనాడ్ కాంగ్రెస్ యుడిఎఫ్ అధికార అభ్యర్థిగా భారీ ఎత్తున తరలివచ్చిన కేడర్‌తో కదిలి వచ్చి ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ బుధవారం నామినేషన్ దాఖలుచేసారు. ఆమెతోపాటు భర్త రాబర్ట్ వాద్రా, తల్లి సోనియా గాంధీ, ప్రియాంక కుమారుడు రైహన్ వాద్రా, ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే, రాయ్‌బరేలి ఎంపి రాహుల్ గాంధీ, ఎఐసిసి పార్టీ వ్యవహారాల కార్యదర్శి కెసి వేణుగోపాల్; ఐయుఎంఎల్, ఇతర యుడిఎఫ్ నాయకులు ఆమె వెంట కలెక్టరేట్‌కు వచ్చారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇతర రాష్ట్రాల పిసిసి చీఫ్‌లు కూడా వాయనాడులో ప్రియాంక నామినేషన్‌కు తరలివచ్చారు. సుదీర్ఘకాలం తర్వాత పార్టీపార్లమెంటరీ విభాగం ఛైర్మన్ సోనియా గాంధీ కేరళ పర్యటనకు వచ్చారు. ఆమె కుమార్తె నామినేషన్‌వేళ ప్రచారంలో పాల్గొన్నారు.
దారిపొడవునా కాంగ్రెస్ త్రివర్ణ బెలూన్లు, కార్యకర్తల ప్లకార్డులతో రోడ్లన్నీ నిండిపోయాయి. రాహుల్‌గాంధీకి, ప్రియాంకలకు మద్దతుగా పార్టీకార్యకర్తలు జిందాబాద్‌లు కొడుతూ రోడ్లపై నినాదాలు మారుమోగించారు. ఒక్కసారిగా వాయనాడు వీధులన్నీ కాంగ్రెస్ మయం అయిపోయాయి. ఐయుఎంఎల్ పార్టీకి చెందిన ఆకుపచ్చ రంగు జెండాలు ర్యాలీలో ఎక్కువ కనిపించాయి. కాంగ్రెస్‌త్రివర్ణ పతాకాలు మరింతగా మెరిసాయి. ఎల్డీఎఫ్ అభ్యర్థిగా సత్యం మోకేరి, బిజెపి అభ్యర్థి నవ్యా హరిదాస్‌లపై ప్రియాంక వాయనాడులో పోటీచేస్తున్న సంగతి తెలిసిందే.



బుధవారం వయనాడ్‌లో రాహుల్ గాంధీకి స్వాగతం పలుకుతున్న అభిమానులు, కార్యకర్తలు

# విద్యార్థులకు నారా లోకేశ్ శుభవార్త

## అకౌంట్లలో డబ్బులు జమ

**విజయవాడ అక్టోబరు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించకపోవడంలో వాటికోసం విద్యార్థులు ఎంతోకాలం ఎదురుచూస్తున్నారు. అవి వచ్చిన తర్వాత కళాశాలల్లో ఫీజులు చెల్లిస్తామని చెబుతున్నప్పటికీ వారు చదువుతున్న కళాశాల యాజమాన్యం మాత్రం ఫీజులు చెల్లించాల్సిందే అంటూ ఒత్తిడి చేస్తోంది. ఓవైపు రీయింబర్స్ మెంట్ విడుదల కాక మరోవైపు యాజమాన్యం ఒత్తిళ్ల మధ్య విద్యార్థులు నలిగిపోతున్నారు. ఇటువంటి తరుణంలో ఏపీ మానవ వనరులశాఖ మంత్రి నారా లోకేష్ శుభవార్త చెప్పారు. విద్యార్థులకు సంబంధించి ఫీజు రీయింబర్స్ మెంట్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు మంత్రి లోకేశ్ మంత్రివర్గంతోపాటు ఉన్నతాధికారులతో చర్చిస్తున్నారు. అతి త్వరలోనే విద్యార్థులందరికీ శుభవార్త అందుతోందని గత ప్రభుత్వం రూ.3500 కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో ఆడుకుందంటూ లోకేష్ మండిపడ్డారు. దీనిపై ఆయన ట్వీట్ చేశారు. నిధుల విడుదలకు సంబంధించి బుధవారం కేబినెట్ ఆమెదం తెలిపే అవకాశం ఉంది. ఫీజులు చెల్లించకపోతే పరీక్షలు రాయనివ్వమంజూ కళాశాలల యాజమాన్యం వేధిస్తోంది.
ఈ సమస్య ప్రభుత్వం దృష్టికి రావడంతో దీనిపై త్వరలోనే ఓ నిర్ణయం వెలువడనుంది. రానున్న నవంబరు డిసెంబరు నెలల్లో సెమిస్టర్ పరీక్షలున్నాయి. అయితే వీటిక సంబంధించి పరీక్ష ఫీజు కళాకాలల యాజమాన్యం కట్టించుకోవడంలేదు. ఇవి కట్టించుకోవాలంటే ట్యూషన్ ఫీజు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారు. వైఎస్ జగన్ విద్యార్థుల జీవితాలతో ఆడుకున్నారంటూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. తన తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని తీసుకువచ్చానని దీన్ని ఉపయోగించుకొని ఎంతోమంది వైద్యులు, ఇంజినీర్లు తయారయ్యారని, అటువంటి పథకానికి నిధులు పెండింగ్‌లో పెట్టడం సిగ్గుచేటంటూ గత ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దోచుకొని దాచుకోవడంపై పెట్టిన శ్రద్ధ విద్యార్థులపై పెట్టలేదన్నారు.

# వర్ష సూచన

>> వృక్షాలు, చెట్ల దగ్గర/కింద నిల్చోవడం కూర్చోవడం చేయవద్దు. వేలాడుతూ ఊగుతూ ఉండే రేకు/మెటల్ షీట్లతో నిర్మించిన షెడ్లకు దూరంగా ఉండండి, పాత భవనాలు, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉండకండి, కరెంట్/టెలిఫోన్ స్థంభాలకు లైన్లకు మరియు హోర్డింగ్స్‌కు దూరంగా ఉండండి. మీరు ప్రయాణంలో ఉంటే వెంటనే సురక్షిత ప్రాంతానికి వెళ్లండి, ఇవాళ రేపు సముద్రం అలజడిగా ఉంటుంది. మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లరాదు. ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు.

# ఎపిపిఎస్సీ చైర్‌పర్సన్‌గా అనురాధ

**విజయవాడ అక్టోబరు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిపిఎస్సీ చైర్‌పర్సన్‌గా విశ్రాంత ఐపిఎస్ అనురాధను నియమిస్తూ రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఇంటెలిజెన్స్ చీఫ్, హోంశాఖ కార్యదర్శిగా అనురాధ బాధ్యతలు నిర్వహించారు. గత వైసిపి ప్రభుత్వం ఎపిపిఎస్సీ ఛైర్మన్‌గా గౌతమ్‌సవాంగ్‌ను నియమించింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆయన రాజీనామ చేయడంతో కొన్ని నెలలుగా ఏపీపీఎస్సీ ఛైర్మన్ పోస్టు ఖాళీగా ఉంది. దీంతో అనురాధను నియమిస్తూ సీఎస్ ఆదేశాలు జారీ చేశారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 23/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:17
1st Prize Rs.100000/- 040750
2nd Prize Rs.7000/- 49751
3rd Prize Rs.3500/-
18584 22197 41386 41426 45985
49703 60878 67822 69498 81762
4th Prize Rs.200/-
1389 1790 3607 4163 4525
5018 7372 7991 8971 9480
5th Prize Rs.100/-
0590 1597 1751 4313 4363
4497 6205 6592 7674 9183
6th Prize Rs.50/-
0197 2103 3455 4557 6120 8385
0204 2280 3461 4568 6136 8392
0402 2296 3565 4765 6438 8600
0434 2349 3755 4833 6651 8613
0491 2370 3829 4906 6986 8723
0726 2375 3934 4992 7124 8744
1020 2446 4011 5218 7155 8870
1059 2526 4082 5252 7385 9029
1060 2664 4088 5339 7420 9151
1114 2776 4142 5452 7596 9234
1149 2799 4214 5470 7772 9252
1221 2885 4326 5512 7781 9467
1342 2896 4350 5949 7788 9680
1528 2947 4368 5955 8023 9777
1668 3045 4448 5983 8088 9979
1904 3068 4540 6002 8121
2047 3341 4556 6036 8212

SINGAM SERIES Dr No:17
1st Prize Rs.100000/- 873412
2nd Prize Rs.7000/- 86953
3rd Prize Rs.3500/-
15948 17604 21290 21346 29124
45865 54351 82650 86510 96512
4th Prize Rs.200/-
0638 2701 3523 3843 3932
4267 4984 6921 7394 9659
5th Prize Rs.100/-
2459 2617 3280 6489 6525
6654 7938 8697 8765 9918
6th Prize Rs.50/-
0039 1980 3375 4976 6199 8629
0087 1982 3396 4993 6290 9018
0122 2228 3505 4995 6746 9249
0250 2238 3520 5002 6806 9290
0315 2326 3534 5035 6969 9305
0418 2381 3675 5079 7017 9334
0441 2428 3697 5106 7194 9398
0542 2437 3708 5341 7199 9448
1009 2485 3924 5381 7517 9470
1019 2756 4023 5428 7692 9497
1094 2881 4145 5508 7989 9527
1203 2943 4231 5772 8048 9587
1401 3050 4276 5901 8173 9616
1517 3100 4589 5934 8186 9663
1642 3133 4709 5983 8243 9720
1877 3139 4777 6029 8433
1951 3145 4940 6089 8578

THE GOVERNMENT OF BODOLAND
Results of 23/10/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:17
1st Prize Rs.100000/- 641337
2nd Prize Rs.7000/- 19130
3rd Prize Rs.3500/-
00428 04572 14156 25375 73786
78301 78817 83759 84357 95651
4th Prize Rs.200/-
0971 1352 3157 6764 7212
7927 8338 9124 9247 9642
5th Prize Rs.100/-
0251 0501 1561 1830 2609
2699 7116 9153 9550 9808
6th Prize Rs.50/-
0035 1392 3359 5575 6865 8538
0073 1539 3810 5892 6899 8539
0237 1638 3843 5999 7022 8575
0476 1713 4006 6017 7208 8640
0503 1746 4202 6133 7224 8682
0538 1848 4226 6195 7264 8722
0626 1882 4459 6211 7312 8794
0651 2100 4512 6411 7651 8800
0712 2157 4753 6424 7682 8813
0772 2338 4829 6482 7763 9097
0921 2342 4830 6546 7808 9160
0922 2392 4873 6565 8007 9240
1052 2599 5007 6693 8247 9462
1135 2861 5119 6730 8253 9606
1341 2978 5275 6761 8365 9668
1358 3114 5292 6780 8430
1386 3216 5514 6861 8536

NALLANERAM SERIES Dr No:17
1st Prize Rs.100000/- 712162
2nd Prize Rs.7000/- 76192
3rd Prize Rs.3500/-
00925 04327 21872 29235 35349
43171 47887 64016 83364 88545
4th Prize Rs.200/-
0175 2680 2821 3193 4830
6474 6851 7260 7441 9654
5th Prize Rs.100/-
0284 1107 1306 2788 5259
6636 7437 8102 8751 9066
6th Prize Rs.50/-
0023 1656 3180 5205 6822 8995
0024 1711 3405 5279 6840 9069
0170 1907 3480 5294 6986 9280
0243 1909 3539 5432 7185 9295
0271 1951 3542 5439 7267 9540
0452 1985 3565 5489 7278 9544
0627 2033 3710 5635 7377 9651
0945 2256 4100 5762 7475 9688
0998 2306 4151 5774 7553 9709
1134 2345 4279 5919 7766 9723
1162 2351 4367 5958 7794 9738
1259 2363 4522 5960 8278 9793
1321 2390 4730 6162 8446 9866
1324 2690 4751 6184 8502 9871
1494 2797 4866 6371 8633 9873
1509 2819 4927 6776 8673
1637 3072 5108 6806 8978

KUIL SERIES Dr No:17
1st Prize Rs.100000/- 847834
2nd Prize Rs.7000/- 81414
3rd Prize Rs.3500/-
15313 24843 29253 35249 43637
51327 55930 90781 91259 99981
4th Prize Rs.200/-
0427 0935 1236 2749 4548
5786 7195 8061 9453 9623
5th Prize Rs.100/-
1426 1784 2290 2515 3052
3162 3368 5935 7678 7916
6th Prize Rs.50/-
0127 1507 3653 5450 7113 8568
0174 1519 3672 5486 7177 8603
0465 1598 3674 5578 7430 8739
0488 1631 3763 5600 7472 8973
0511 1684 3781 5693 7488 9049
0538 2027 3920 5761 7603 9148
0751 2064 3980 5913 7699 9215
0930 2150 4061 5986 7926 9276
0971 2381 4122 6039 7938 9488
1127 2487 4140 6367 8116 9490
1171 2575 4252 6578 8205 9732
1184 2666 4508 6595 8273 9802
1185 2784 4564 6898 8299 9843
1245 3169 4648 6923 8363 9861
1282 3231 4724 6934 8518 9878
1358 3252 4846 6955 8521
1425 3403 5352 6992 8548

ROSA SERIES Dr No:17
1st Prize Rs.100000/- 578415
2nd Prize Rs.7000/- 45077
3rd Prize Rs.3500/-
04745 08376 10003 13675 16349
26039 42220 49524 55429 97329
4th Prize Rs.200/-
0655 0789 5124 6382 6785
7480 7792 8397 8785 9914
5th Prize Rs.100/-
0626 0703 1559 3010 4086
4474 4699 6671 8491 9176
6th Prize Rs.50/-
0014 2288 4198 5523 6739 8786
0169 2618 4199 5610 6890 8822
0231 2653 4256 5628 7192 9042
0396 2775 4280 5648 7226 9092
0471 2890 4288 5761 7256 9122
0923 3011 4319 5891 7397 9128
1033 3022 4766 5942 7695 9161
1055 3153 4910 5978 7748 9381
1228 3207 4919 5985 7819 9398
1229 3342 5056 6121 7821 9456
1508 3650 5116 6133 7860 9632
1863 3698 5123 6169 7896 9702
1914 3914 5319 6441 7938 9749
1917 4028 5407 6447 8173 9929
2001 4092 5432 6495 8285 9981
2102 4185 5453 6599 8371
2127 4190 5511 6695 8574

KUMARAN SERIES Dr No:17
1st Prize Rs.100000/- 925250
2nd Prize Rs.7000/- 56403
3rd Prize Rs.3500/-
02152 12750 19289 39888 42662
82255 90576 91864 94150 96319
4th Prize Rs.200/-
0452 1215 2855 3016 3214
3558 4051 4910 7786 9932
5th Prize Rs.100/-
1445 1765 3064 4796 6326
6512 6676 7362 9758 9875
6th Prize Rs.50/-
0091 1632 3450 5407 6599 8497
0162 1727 3470 5411 6621 8609
0197 1858 3486 5497 6756 8635
0279 2007 3566 5499 6776 8780
0332 2014 3572 5529 7013 8813
0402 2025 3606 5543 7080 8870
0437 2077 3706 5663 7124 9110
0467 2202 4226 5911 7318 9202
0503 2500 4289 5915 7447 9252
0610 2585 4783 5962 7736 9304
0883 2633 4812 6047 7891 9344
0942 2697 5123 6048 7898 9350
1113 2710 5297 6107 7899 9662
1153 2958 5306 6165 7934 9719
1220 2986 5337 6274 8251 9975
1471 3055 5352 6281 8257
1542 3076 5392 6531 8358

VISHNU SERIES Dr No:17
1st Prize Rs.100000/- 175347
2nd Prize Rs.7000/- 64560
3rd Prize Rs.3500/-
10427 20185 26944 31616 42133
58138 70764 77173 81724 97235
4th Prize Rs.200/-
0801 1000 1118 3842 4022
6437 6510 8394 8441 9843
5th Prize Rs.100/-
0936 1053 1471 2092 3708
4148 4812 5533 9112 9442
6th Prize Rs.50/-
0006 1684 3190 5344 7032 8490
0057 1712 3285 5413 7143 8492
0125 2012 3551 5418 7352 8537
0396 2134 3573 5463 7798 8556
0426 2293 3627 5479 7812 8588
0538 2314 3687 5560 7827 8857
0568 2337 3798 5841 7891 8955
0704 2340 4567 6055 7912 9180
0705 2397 4577 6133 7944 9435
0826 2480 4711 6184 8056 9439
0849 2690 4729 6221 8200 9592
0894 2736 4809 6222 8305 9743
0956 2751 5112 6354 8318 9835
1108 2824 5114 6418 8326 9914
1110 2890 5127 6544 8365 9927
1520 2980 5241 6649 8426
1529 3102 5251 6961 8461

DEAR SERIES Dr No:17
1st Prize Rs.100000/- 819748
2nd Prize Rs.7000/- 96550
3rd Prize Rs.3500/-
04484 17038 17814 30785 38323
46121 50553 54186 69119 98838
4th Prize Rs.200/-
0306 0596 1341 5320 5624
7988 8501 9106 9214 9948
5th Prize Rs.100/-
1947 2116 2431 3365 4715
5010 5883 9026 9613 9855
6th Prize Rs.50/-
0223 1685 3315 5367 6430 7582
0321 1757 3406 5391 6501 7684
0413 1962 3489 5430 6526 8027
0509 2027 3615 5490 6583 8041
0615 2049 3662 5588 6653 8090
0741 2259 3695 5607 6680 8156
0797 2312 3819 5693 6744 8176
0799 2424 3994 5765 6899 8214
0887 2454 4037 5784 6932 8393
0902 2619 4072 5799 7047 8481
1075 2776 4234 5960 7156 8541
1186 2873 4436 5980 7179 8801
1275 2917 4583 6053 7222 8973
1399 2986 4637 6087 7225 9229
1440 2988 4962 6089 7415 9673
1466 3005 5069 6144 7481
1495 3282 5266 6269 7503

THANGAM SERIES Dr No:17
1st Prize Rs.100000/- 432232
2nd Prize Rs.7000/- 50747
3rd Prize Rs.3500/-
04754 12885 16323 21832 23989
26629 36105 53631 68334 97173
4th Prize Rs.200/-
0563 1088 2416 2938 3503
4230 4351 6994 7307 7725
5th Prize Rs.100/-
3380 3748 3837 5803 5880
6051 7328 7617 8454 9418
6th Prize Rs.50/-
0092 1695 3522 5883 6648 8631
0132 1697 3540 5901 6819 8641
0385 1711 3591 5979 7134 8651
0438 2006 3711 5981 7145 9018
0550 2089 3740 5985 7155 9040
0859 2115 3907 6012 7315 9130
0932 2233 4151 6024 7438 9266
0965 2544 4206 6088 7513 9369
1102 2865 4413 6154 7536 9386
1104 2877 4577 6160 7651 9398
1117 3015 4716 6208 7870 9470
1153 3032 4832 6265 8009 9492
1331 3045 5186 6322 8089 9505
1527 3087 5223 6429 8207 9712
1561 3361 5259 6441 8372 9845
1596 3431 5811 6452 8501
1624 3461 5828 6528 8606

SWARNALAXMI SERIES Dr No:17
1st Prize Rs.100000/- 638713
2nd Prize Rs.7000/- 51291
3rd Prize Rs.3500/-
16539 16991 27401 38439 49487
49704 62347 73638 84427 95503
4th Prize Rs.200/-
0808 1301 1766 1922 3981
4382 4579 5611 7615 8010
5th Prize Rs.100/-
2233 2485 4363 4789 5900
6540 7220 9228 9369 9764
6th Prize Rs.50/-
0062 1470 2779 5225 7091 8515
0313 1558 2786 5290 7580 8735
0553 1569 2833 5298 7722 8813
0664 1706 2855 5699 7727 8857
0688 1713 3193 5735 7760 8912
0704 1729 3256 6043 7784 9121
0859 1735 3361 6069 7796 9274
0947 1747 3520 6254 7833 9328
1014 1823 3589 6342 7991 9413
1020 1912 3610 6371 8139 9469
1067 1934 3705 6429 8237 9722
1084 2016 3710 6702 8277 9839
1153 2028 3947 6733 8280 9859
1173 2264 3960 6789 8311 9863
1178 2292 4199 6808 8360 9918
1263 2339 4535 6858 8415
1407 2359 5020 6932 8462

LION SERIES Dr No:17
1st Prize Rs.100000/- 126642
2nd Prize Rs.7000/- 61193
3rd Prize Rs.3500/-
15975 26160 37246 37624 48627
59535 61543 72412 83685 94521
4th Prize Rs.200/-
1236 1440 2232 2264 3120
4452 4753 6655 7419 8165
5th Prize Rs.100/-
3860 4002 4720 5411 7457
7990 8529 9167 9551 9677
6th Prize Rs.50/-
0062 2035 4202 5036 6547 8845
0305 2104 4258 5082 6586 8884
0488 2530 4310 5083 6637 8967
0583 2728 4351 5134 6717 9064
0878 2972 4458 5255 7011 9097
0942 3075 4467 5271 7038 9147
1020 3143 4480 5603 7194 9311
1221 3203 4522 5690 7352 9341
1298 3325 4556 5790 7767 9395
1414 3561 4557 5892 8080 9473
1570 3587 4563 5903 8095 9513
1590 3608 4608 5926 8398 9639
1616 3790 4716 6034 8405 9663
1677 3819 4730 6088 8571 9825
1804 4060 4767 6103 8614 9952
1983 4119 4790 6314 8679
2013 4191 5009 6403 8740

# అంకారాలో భారీ ఉగ్రదాడి

>> రాలేదు. చాలామందిని బందీలుగా చేసుకున్నారన్న వాదన కూడా ఉంది. ఆత్మాహుతి దాడిజరిగిందని,భవనంలో బందీలు కొందరు ఉన్నాయని వార్తలువెలువడుతున్నాయి. అయితే అధికారులు మాత్రం ధృవీకరించడంలేదు. ఉద్యోగులు సాయంత్రం ఇంటికివెళ్లే సందర్భంలో ఎగ్జిట్‌పాయింట్‌వద్ద బాంబు పేలుళ్లు జరిగాయని అధికారులు చెపుతున్నారు. దాడిచేసిన వ్యక్తులుభవనంలోనిరైఫిళ్లు, బ్యాక్‌ప్యాక్స్ తీసుకెళ్లారని గుర్తించారు. టుసాస్ తుర్కియేలోని అత్యంత ముఖ్యమైన రక్షణ మరియు విమానయాన సంస్థల్లో ఒకటి. ఇతరప్రాజెక్టులతోపాటు టుర్కియే మొట్టమొదటి జాతీయ యుద్ధవిమానం కాన్‌ని ఉత్పత్తిచేసింది. ఈ సంస్థలో పదివేలమందికిపైగా ఉద్యోగులుపనిచేస్తున్నారు. భద్రతా సిబ్బంది విధులు మారుతున్న సమయంలో దుండగులు లోపలికి ప్రవేశించి ప్రవేశమార్గంలో ఒక వ్యక్తి బాంబును పేలిస్తే మిగిలిన దుండగులు అందరూ లోపలికి ప్రవేశించినట్లు దర్యాప్తు ఏజెన్సీలు చెపుతున్నాయి. ఏరోస్పేస్‌లో ఇంకా కాల్పులు కొనసాగుతున్నాయని, కొంతమంది సిబ్బందినిబందీలుగా తీసుకున్నట్లు తెలుస్తుందని దర్యాప్తు సంస్థలు అనుమానిస్తున్నాయి. భద్రతా దళాలు రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి. సిబ్బందితోపాటు అంబులెన్సులు,అగ్నిమాపక యంత్రాలను ఘటనా స్థలంలో మొహరించారు. కాగా ఈ దాడిసమయంలో తుర్కియే అధ్యక్షుడు రిసెప్ తయ్యిప్ ఎర్డొగాన్ బ్రిక్స్ సదస్సులో పాల్గొనేందుకు రష్యాకు వెళ్లారు. గతంలో కూడా తుర్కియేలో గత జనవరిలో దాడులుజరిగాయి. ఒక వ్యక్తిని ఈసందర్భంగా కాల్చివేసారు. ఈ వ్యక్తి ఇస్తాంబుల్‌లోనికేథలిక్ చర్చిలో కాల్పులు జరిపాడు. ఈ దాడి ఇస్లామిక్‌స్టేట్ గ్రూప్ జిహాదిస్టులు తామే చేసామని ప్రకటించారు.చ అంకారాలోనే 2023లో ఇద్దరు పోలీసులకు కూడా ఉగ్రవాదులకాల్పుల్లో తీవ్రగాయాలయ్యాయి. ఒక వ్యక్తి కాల్పుల్లో చనిపోగా మరో వ్యక్తి ఆత్మాహుతి దాడిలో చనిపోయాడు. ఖుర్దిస్థాన్ వర్కర్స్ పార్టీ ఈదాడి తాముచేసినట్లు ప్రకటించుకుంది.

# వాసిరెడ్డి పద్మ రాజీనామా

>> అఘాయిత్యాలు,దాడులను ఆయన దృష్టికి తీసుకుని వెళ్లినా కనీసం స్పందించలేదన్నారు. ఇప్పుడు రాజకీయం చేయడం దారుణమన్నారు. జగన్‌కు పాలన పట్ల బాధ్యతలేదు.నియంతృత్వ ధోరణిని ప్రజలు మెచ్చుకోరన్నారు.జగన్ గుడ్‌బుక్ పేరుతో మరోసారి మోసానికి సిద్ధమయ్యారన్నారు. తన రాజకీయ భవిష్యత్తుపై త్వరలో వెల్లడిస్తామమన్నారు.వాసిరెడ్డి పద్మ 2009లో ఆ పార్టీ అధికార ప్రతినిధిగా పని చేసారు.వైకాంగ్రెస్ పార్టీ ఏర్పడిన తరువాత ఆ పార్టీలో చేసారు.గత ప్రభుత్వంలో మూడేళ్లకు పైగా మహిళా కమీషన్ ఛైర్మన్‌గా పనిచేసారు.గత ఎన్నికల్లో రాజమండ్రి నుంచి అసెంబ్లీకి పోటీ చేయాలని ఆశించారు. అయితే జగన్ అందుకు అంగీకరించలేదు.ఆ క్రమంలో మహిళా కమీషన్ ఛైర్మన్ పదవికి రాజీనామా చేసారు.ఎన్నికల తరువాత నుంచి పార్టీపై ఆమె అసంతృప్తితో ఉన్నారు. వాసిరెడ్డి పద్మ చిరంజీవితోను. పవన్ కల్యాణ్‌తో కుటుంబ పరంగా సన్నిహిత సంబంధాలున్నాయి.ఆ రీత్యా ఆమె జనసేన పార్టీలో చేరే అవకాశం ఉంది.

# బాధితులకు అండగా ఉంటా

>> రహితంగా వ్యవహరిస్తుందని తెలిపేందుకు బాలిక మరణమే ఉదాహరణ అన్నారు. శనివారం సంఘటన చోటు చేసుకుంటే ఇంతవరకు ఆ కుటుంబానికి ఎలాంటి ఆర్థిక సహాయం కానీ, భరోసా కానీ ఇవ్వలేదని, కేవలం జగన్‌మోహన్‌రెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించేందుకు వస్తున్నారని తెలిసి రాత్రికి రాత్రే పరిహారం ప్రకటించి ఉదయానికల్లా అధికారుల చేత, నాయకుల చేత అందించారన్నారు.
రాష్ట్రంలో మహిళలపై ఎక్కడ సంఘటనలు జరిగితే అక్కడికి ఆ కుటుంబాలను పరామర్శించేందుకు జగన్ వస్తున్నారంటే అప్పుడు ప్రభుత్వం స్పందించి న్యాయం చేస్తుందంటే ఇది ఎంతవరకు సమంజసమని జగన్ వస్తేనే ఆ కుటుంబాలకు పరిహారం ఇస్తారా అని ప్రశ్నించారు. బాలిక 10వ తరగతిలో పట్టణంలోని ప్రథమ స్థానంలో నిలిచి మంచి విద్యాబోధనలు చేస్తున్న తరుణంలో ఒక కిరాతకుని చేతిలో హత్య కావించబడడం దురదృష్టకరమన్నారు. రాష్ట్రంలో ఇంత అధ్వాన్నమైన పాలన సాగుతుందని మహిళలపట్ల చిత్త శుద్ధితో ప్రభుత్వం పనిచేయడం లేదని మండిపడ్డారు. ఇంత సంఘటన చోటు చేసుకుంటే ప్రభుత్వం నిద్రమత్తులో ఉందా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా మేలుకోకపోతే ప్రజలు తిరగబడతారని అన్నారు.
అనంతరం బాధితురాలి కుటుంబ సభ్యులను ఓదార్చి బాలికకు నివాళులర్పించారు. వారితో మాట్లాడి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.
అలాగే మా పార్టీ నాయకులు అందుబాటులో ఉంటారని ఏ ఒక్కరూ ధైర్యం కోల్పోకుండా ఉండాలని, నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం జగన్ మోహన్ రెడ్డి బాధిత కుటుంబానికి రూ.10 లక్షలు ఆర్థిక సహాయం అందించడమే కాకుండా రాష్ట్రంలో ఆరుమంది బాధిత మహిళా కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షలు ప్రకటించారు.

## వారం - వర్జ్యం

తేది : 24-10-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
అష్టమి రా.1.59
పునర్వసు ఉ.6.15
వర్జ్యం : మ.2.43-4.24
దు.10.04-10.51
(2) మ.2.43-3.30
శుభసమయం:ఉ.7.40-8.15,సా.4.50-5.30
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** ముఖ్యమైన కార్యక్రమాలలో జాప్యం జరిగినా సన్నిహితుల సాయంతో పూర్తి చేస్తారు.

**వృషభం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. కొత్త రుణాల వేట సాగిస్తారు.

**మిథునం:** బంధువుల నుండి శుభవార్తలు అందుకొంటారు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

**కర్కాటకం :** భాగస్వామ్య వ్యాపారాలలో ఏర్పడిన తగాదాలు పరిష్కరించు కొంటారు. ఆరోగ్యసమస్యలు ఎదురైనా అధిగమిస్తారు.

**సింహం:** అనుకొని అవకాశాలు లభిస్తాయి. వీటిని సద్వినియోగం చేసుకోండి. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు.

**కన్య :**జీవిత భాగస్వామి సలహాతో ముందుకు సాగుతారు. సంతానం సాంకేతిక విద్యావకాశాలు పొందుతారు.

**తుల :** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. దూరప్రాంతాల నుండి వచ్చిన వార్తవల్ల కొంత ఊరట చెందుతారు.

**వృశ్చికం:** ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. ఆస్తి విషయాలలో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలలో క్రమేపి అభివృద్ధి సాధిస్తారు. అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**మకరం:** పారిశ్రామిక, రాజకీయ వర్గాల వారు అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు. గృహనిర్మాణ యత్నాలు సాగిస్తారు.

**కుంభం:** ఆరోగ్య సమస్యలు ఎదురైన అధిగమిస్తారు. వివాహ, ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి. కోపతాపాలకు దూరంగా ఉండండి.

**మీనం :** షేర్లు, భూములు క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. సంతానమునకు నూతన విద్యావకాశాలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



# తల్లి, చెల్లిపై జగన్ పిటిషన్..

**విజయవాడ అక్టోబరు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్ కుటుంబం ఆస్తుల వివాదం నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌కు చేరింది. ఎన్‌సీఎల్‌టీలో సెప్టెంబరు 9న తన సోదరి షర్మిల, తల్లి విజయమ్మపై జగన్ భారతి పిటిషన్ వేశారు. సరస్వతి కంపెనీ షేర్ల వివాదాన్ని పరిష్కరించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. కంపెనీలో 51 శాతం షేర్లు తన పేరు మీద ఉన్నట్లు డిక్లేర్ చేయాలని కోరారు. నవంబర్ 8 న జగన్ పిటిషన్‌పై విచారణ జరగనుంది.

# ఆలయాలు భక్తికి మార్గాలు: శాంతికి ఆనవాళ్లు

## - బాలా త్రిపుర సుందరి ఆలయ కుంభాభిషేకం
## - సారె అందించిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 23 ప్రభాతవార్త:** ఆలయాలు భక్తి మార్గాలని, శాంతికి ఆలవాలని ప్రతి గ్రామంలో గుడి, బడి, ఉండాలని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి మండలం వాంపల్లి గ్రామంలో నిర్మించిన బాలత్రిపుర సుందరి సమేవత కేదారేశ్వరస్వామి ఆలయ కుంభాభిషేకానికి శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన స్వామి అమ్మవార్లకు భక్తి శ్రద్దలతో సారె అందించారు. ఆలయమర్యాదలతో ఆయనకు గ్రామస్తులు, ఆలయ చైర్మెన్ వెంకటేశ్వర్లు నాయుడు వారి సహాచరులు స్వాగతం పలికారు. వాంపల్లి గ్రామంలో గ్రామస్థుల సహాకారంతో ఆలయాన్ని నిర్మించారు. ఆలయ కుంబాభిషేకానికి బాలాలయం చేసారు. చైర్మెన్ వెంకటేశ్వర్లు నాయుడుఎంతో పట్టుదలగా గత ప్రభుత్వంలో స్థలం కకేటాయించగా ఇక్కడ ఆలయాన్ని నిర్మించారు. ఈ ఆలయానికి కుంబాభిషేకం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా హాజరైన ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గం శాంతికి చిహ్నంగా ఉందన్నారు. ఎన్నికల సమయంలోమాత్రమే రాజకీయాలు, పార్టీలు అని తరువాత గ్రామాల్లో అందరూ కలసికట్టుజీవనం సాగిస్తుంటారన్నారు. ప్రతి గ్రామంలోనూ శ్రీరామమందిరాలు, భక్తిని, ముక్తిని ప్రసాదించే ఆలయాలు ఉన్నాయన్నారు. గ్రామదేవతల ఆలయాలు వెలసి జనాన్ని భక్తి మార్గంతో నడుతున్నారన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం సరిహద్దులోని వాంపల్లిలో చక్కటి ఆలయాన్ని నిర్మించటం గ్రామస్థుల భక్తి భావానికి నిదర్శనం అన్నారు. ప్రతి గ్రామంలోనూ రాబోవు రోజుల్లో టిటిడి సహాకారంతో శ్రీరామమందిరాలు నిర్మిస్తామన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం శైవ క్షేత్రంగా విరాలజిల్లుతుందని ఏ గ్రామంలో అయినా శివాలయం నిర్మించుకోవాలంటే ప్రభుత్వంనుంచి దేవాదాయశాఖ నుంచి లేదా శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి సహాయ సహాకారాలు అందించుటకు ప్రయత్నిస్తామని ప్రకటించారు. ఏ నియోజకవర్గం అయితే శాంతి భద్రతలతో ఉంటుందో అక్కడ అభివృద్ది కూడా బాగా ఉంటుందన్నారు. అభివృద్ది విషయంలో వర్గాలు, రాజకీయాల్లేదన్నారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ పెద్దలు కుమారస్వామి నాయుడు, కుప్పయ్యనాయుడు, జగ్గరాజు పల్లి ముని, మునికుమార్, ప్రసాద్, ఈశ్వర్‌లు నాయకులకు స్వాగతం పలికారు.



ఆలయానికి సారె అందిస్తున్న తీసుకెళ్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

# తిరుమల సమాచారం

## నేడు టిటిడి దాతల దర్శనాల కోటా విడుదల

**తిరుమల,అక్టోబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** రానున్న జనవరి 2025నెలకు సంబంధించి టిటిడి ట్రస్ట్‌ల దాతల దర్శనాల కోటా నేడు విడుదల చేస్తుంది. టిటిడి నిర్వహిస్తున్న వివిధ ట్రస్టు,పథకాలతో బాటు ఎస్వీఆపన్నహృదయ పథకానికి విరాళం ఇచ్చిన దాతలకు జనవరి నెలకోటాను వైకుంఠ ఏకాదశి ద్వార దర్శనం తేదీలను మినహాయించి మిగిలిన రోజులకు గురువారం ఉదయం (నేటిఉదయం)కోటా విడుదల చేస్తున్నట్లు టిటిడి తెలిపింది. దాతలు గమనించి తమ టిక్కెట్లు బుక్‌చేసుకోవాలని కోరారు.

## తెలంగాణలో ప్రజలకు మంచి జరుగుతుంది

### - శ్రీవారి దర్శనంలో మంత్రి సీతక్క

**తిరుమల, అక్టోబర్ 23ప్రభాతవార్త ప్రతినిధి:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలుచేశారని తెలంగాణా మంత్రి సీతక్క తెలిపారు. ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. మంత్రి హోదాలో సీతక్క బుధవారం ఉదయం కుటుంబంతో కలిసి తొలిసారిగా శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆమె ఆలయంలోనికి చేరుకుని వెంకన్న ఆశీస్సులందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి, శేషవస్త్రం బహుకరించారు.



## పాండిచ్చేరి ముఖ్యమంత్రి పేరుతో విఐపి బ్రేక్ దర్శనం టిక్కెట్లంటూ మోసం

### - దళారీపై తిరుమల పోలీసుల ఆగ్రహం

**తిరుమల,అక్టోబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** ఇందుగలరు అందులేరనే సందేహం లేదనే రీతిలో కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి భక్తులను మోసం చేస్తున్న దళారులు పెరిగిపోతున్నారు. ఇప్పటికే కొండపై ప్రజాప్రతినిధుల లేఖలతో విఐపి బ్రేక్ దర్శనాల టిక్కెట్లు పొంది అదిక దరలకు విక్రయిస్తూ టిటిడి విజిలెన్స్, తిరుమల పోలీసులకు పట్టుబడ్డారు. తాజాగా ఓ రాష్ట్రముఖ్యమంత్రి లేఖను ఉపయోగించి నకిలీ దర్శన టిక్కెట్లు విఐపి బ్రేక్‌వి భక్తులకు విక్రయించిన ఘరానా దళారీ వ్యవహారం బయటకు వచ్చింది. శ్రీవేంకటేశ్వరస్వామి విఐపి బ్రేక్ దర్శనాలకు రోజురోజుకూ డిమాండ్ పెరిగిపోతోంది. స్వామివారిని దగ్గరగా వీక్షించవచ్చనే విశ్వాసంతో కొందరు భక్తులు దళారీల బారిన పడుతున్నారు. విఐపి బ్రేక్ దర్శన టిక్కెట్లను అధిక ధరకు విక్రయించి భక్తులను దోపిడీ చేస్తున్నారు. తాజాగా పాండిచ్చేరి ముఖ్యమంత్రి సిఫార్సు లేఖతో తమిళనాడుకు చెందిన బద్మనాభం అనే భరత్ నెల్లూరుకు చెందిన విజయకుమార్ మరో ఐదుమంది భక్తులకు 21వతేదీ విఐపి బ్రేక్ దర్శనం చేయిస్తానని 23వేల రూపాయలు తీసుకున్నాడు. అయితే విఐపి బ్రేక్ దర్శనం టిక్కెట్లు గాకుండా 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు ఇప్పించాడు. విఐపి దర్శనం టిక్కెట్లు రాక పోవడంతో డబ్బులు తిరిగి ఇవ్వాలని నెల్లూరు భక్తులు పద్మనాభంను కోరారు.

డబ్బులు తిరిగి ఇచ్చేందుకు అతను నిరాకరించడంతో బాధిత విజయకుమార్ టిటిడి విజిలెన్స్‌కు ఫిర్యాదు చేశాడు. విజిలెన్స్ అధికారులు తిరుమల 2టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నింది తుడు పద్మనాభంను అదుపులోకి తీసుకుని విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ శంకర్‌బాబు వివరాలు రాబట్టాడు. పాండిచ్చేరి ముఖ్యమంత్రి పేరుతో విఐపి బ్రేక్ దర్శనం టిక్కెట్లు ఇప్పిస్తానని మోసం చేయడంతో అతనిని తిరుమల 2టౌన్ పోలీసులు విచారణ చేస్తున్నారు. దళారీ ఏకంగా ఓ రాష్ట్రానికి చెందిన ముఖ్యమంత్రి లేఖపైనే దర్శన టిక్కెట్లు అదిక ధరకు విక్రయించేందుకు దళారీ చేతివాటం చూపడంతో అడ్డంగా పోలీసులకు చిక్కాడు.

## స్వామివారి ఆశీస్సులు అందరిపై ఉండాలి

### - తెలంగాణ సలహాదారుడు శ్రీనివాసరాజు

**తిరుమల,అక్టోబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలంగాణా ప్రభుత్వ సలహాదారుడు కెఎస్ శ్రీనివాసరాజు తెలిపారు. బుధవారం వేకువజామున ఆయన తోమాల సేవలో అనుచరులతో కలసి స్వామివారి సేవలో పాల్గొన్నారు. వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# పద్మావతి వర్సిటీలో సంగీతం, మ్యూజిక్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

**తిరుపతి,అక్టోబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** పద్మావతిమహిళ విశ్వవిద్యాలయం తిరుపతిలో మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్(సంగీతం), మాస్టర్ ఆఫ్ కామర్స్, డిప్లొమో ఇన్ మ్యూజిక్ (సంకీర్తన, వర్ణం, అన్నమయ్యఅంతరంగం)లో ప్రవేశానికి అర్హులైన మహిళా అభ్యర్థినులు దరఖాస్తు చేసుకోవాలని డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ సువర్ణలతాదేవి తెలిపారు. దరఖాస్తుఫారం, అర్హత ఫీజు, వివరాలు పద్మావతి వర్సిటీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉందని తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు ఈనెల 31వతేదీ లోపు సమర్పించాలని, నవంబర్ 15న స్పాట్ అడ్మిషన్లు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. మరిన్ని వివరాలకు 0877-2284524, 8121787415 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

# దుర్గమ్మ సేవలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 23, ప్రభాత'వార్త' :** దుర్గమ్మను బుధవారం కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజరపు రామమోహన్ నాయుడు, విజయవాడ ఎంపి కేశినేని చిన్ని (శివనాధ్), అనకాపల్లి ఎంపి సిఎం రమేష్, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి, ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ లు దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను ఇఒ కెఎస్ రామారావు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. దుర్గమ్మవారి ఆలయంలో నిత్యా న్నదాన పథకానికి బుధవారం కైకలూరుకు చెందిన ఇందుకూరి సత్య నారాయణ రాజు తమ కుటుం బ సభ్యులతో కలిసి రూ.1,00,116లను విరాళంగా అందించారు. అలాగే గుడివాడకు చెందిన బోను నాగమణి తమ కుటుంబసభ్యులతో కలిసి రు.1,01,116ల విరాళాన్ని ఎం వెంకటేశ్వర రావు, సరోజిని దేవిల పేరిట ఆలయాధికారులకు అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. పండితులు వేదాశీర్వచనాలు పలికారు. కళావేదికపై భారతి దేవి కూచిపూడి నృత్యనీరాజనాన్నిఆవిష్కరించారు.



# గూడూరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రజలతో కలిసి పనిచేస్తాం

## - బిజెపి నేత కె.కోటేశ్వరరావు

**కోట, అక్టోబర్ 23 ప్రభాతవార్త** గూడూరు నియోజకవర్గ ప్రజల అభివృద్ధికి, ప్రజల కోసం, ప్రజలతో కలిసి పనిచేస్తామని బిజెపి రాష్ట్ర నేత, రాష్ట్ర బిజెపి మాజీ ఉపాధ్యక్షుడు కె.కోటేశ్వరరావు ప్రకటించారు.



మాట్లాడుతున్న బిజెపి నేత కోటేశ్వరరావు

బుధవారంలోని స్వగృహంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు బిజెపి భాగస్వామ్య ఎన్డీఏ పక్షాలతో పనిచేస్తూ ముందడుగు వేసినట్లఉ తెలిపారు. తిరుపతి జిల్లాలోని గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాల్లో 75 శాతం మంది ప్రజలు ఏ పార్టీకి చెందని వారిగా ఉన్నారని తెలిపారు. వారు ఎన్నికల్లో మాత్రమే నచ్చిన పార్టీకి ఓట్లు వేసుకుంటారని, అలాంటి వారిని అభివృద్ధికి దూరంగా ఉంచకూడదని బిజెపి భావిస్తోందన్నారు. ఎన్నికల తర్వాత అన్ని పార్టీలు అందరి అభివృద్ధి కోసం పనిచేయాలని ఆయన కోరారు. రాష్ట్రంలో 23 వేల గ్రామ పంచాయతీలకు 4,500 కోట్లు విడుదల చేసి మహాత్మాగాంధీ ఆశించిన గ్రామ స్వరాజ్యం కోసం బిజెపి, టిడిపి, జనసేన కలిసి పనిచేస్తున్నాయని స్పష్టం చేశారు. రాష్ట్రానికి ఎన్ని నిధులు, పథకాలు అడిగినా కేంద్రం ఇవ్వడానికి సిద్ధంగా ఉందన్నారు. నడికుడి-శ్రీకాళహస్తి రైల్వేలైన్ నిర్మాణం కోసం కేంద్రం 100 కోట్లు విడుదల చేసిందని, భూసేకరణ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. దీని వలన తిరుపతి, నెల్లూరు జిల్లాలో కాళహస్తి, వెంకటగిరి, ఆత్మకూరు, ఉదయగిరి మెట్ట ప్రాంతాల ప్రజలకు తక్కువ ఖర్చులతో హైదరాబాద్ చేరుకునే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాంతం అభివృద్ధికి బిజెపి నిరంతరం పనిచేస్తుందని కోటేశ్వరరావు తెలిపారు. అలాగే కోట ప్రభుత్వాసుపత్రికి 50 పడకల స్థాయికి పెంచి మూడు లక్షల మంది ప్రజలకు మంచి వైద్యం అందించడానికి ప్రయత్నం చేస్తున్నామని ఆయన తెలిపారు. చిల్లకూరు మండలాన్ని ఇండస్ట్రియల్ పార్క్ చేయడానికి.. తద్వారా పెద్దఎత్తున పరిశ్రమలు తీసుకురావడానికి కృషి చేస్తున్నామన్నారు. కృష్ణపట్నం పోర్టు ద్వారా గూడూరు, వాకాడు, కోట, చిల్లకూరు మండలాల ప్రజల అభివృద్ధికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పులికాట్ సరస్సుకు మొత్తం నాలుగు ముఖద్వారాలు ఉన్నాయని, అందులో రెండు ఆంధ్రప్రదేశ్‌లో మిగతా రెండు తమిళనాడులో ఉన్నాయని తెలిపారు. మన వైపు ఉన్న ముఖద్వారాలు గత ప్రభుత్వ వైఫల్యాల కారణంగా ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని ఆయన ఆరోపించారు. ఈ రెండు ముఖద్వారాలలో పూడికలు తీయించి మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేస్తూ దీనిని ఒక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తామన్నారు. రాష్ట్ర అభివృద్ధికి, గూడూరు నియోజకవర్గం అభివృద్ధికి తనవంతు ప్రయత్నాలు నిరంతరం కొనసాగిస్తానని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు, మండల బిజెపి అధ్యక్షుడు రమేష్‌బాబు ఉన్నారు.

# రైతును హతమార్చిన ఏనుగు

## - పిఎంకె తాండాలో ఘటన.. బాధిత కుటుంబానికి 10లక్షల ఆర్థికసాయం

**రామకుప్పం, అక్టోబర్ 23 ప్రభాతవార్త** రామకుప్పం మండలం పులిమడుగుకొత్తూరు తాండా గ్రామ సమీపంలో వ్యవసాయ పొలాల వద్ద పనులు చేసుకుంటున్న ఓ రైతును ఒంటరి ఏనుగు హతమార్చింది. ఈసంఘటనకు సంబంధించి వివరాలిలా.. పిఎంకె తాండాకు చెందిన రెడ్యానాయక్ (46) మంగళవారం రాత్రి అటవీ సమీప ప్రాంతంలో ఉన్న తన పొలంలో ఉండగా ఒక్కసారిగా అటవీ ప్రాంతం నుంచి వచ్చి రెడ్యానాయక్‌పై దాడి చేసింది. ఘీంకారాలు చేస్తూ ఏనుగు రెడ్యానాయక్‌ను తొండంతో విసిరిపారేసింది. దీంతో తీవ్రంగా గాయపడ్డ అతను మృతి చెందాడు. కాగా సమాచారం తెలుసుకున్న జిల్లా అటవీ అధికారి భరణి ప్రభుత్వానికి సమాచారం అందించారు. బుధవారం పిఎంకె తాండాకు చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కాగా ప్రభుత్వం తరపున తక్షణం పదిలక్షల రూపాయల చెక్కును ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, డిఎఫ్ఒ భరణి, రాష్ట్ర నేత డా॥ బిఆర్ సురేష్‌బాబులు మృతుడి కుమారుడు సైరాజ్ నాయక్‌కు అందించారు. కార్యక్రమంలో పలమనేరు సబ్ డిఎఫ్ఒ వేణుగోపాల్, కుప్పం రేంజర్ జయశంకర్, రూరల్ సిఐ మల్లేష్ యాదవ్, కృష్ణనాయక్, మునిరాజు పాల్గొన్నారు. కాగా రెడ్యానాయక్ భార్య ప్రమీల రెండు నెలల క్రితమే మృతి చెందింది. తన భార్య మరణం తట్టుకోలేక రెడ్యానాయక్ తన భార్య సమాధి వద్దకు వెళ్లి రోదించేవాడు. అయితే రెడ్యానాయక్‌ను ఏనుగు మృత్యువు రూపంలో వెన్నాడి భార్య మృతి చెందిన రెండునెలలకే అతను సైతం కన్నుమూశాడు. రెడ్యానాయక్ మృతితో పిఎంకె తాండాలో విషాద ఛాయలు అలుముకున్నాయి.



బాధిత కుటుంబానికి పది లక్షల చెక్కు అందిస్తున్న ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, డిఎఫ్ఓ భరణి

## పేకాట ఆడకపోతే ఏమీ కాదులే: హైకోర్టు

**విజయవాడ అక్టోబరు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** రెండు వారాలు పేకాట ఆడకపోతే ఆకాశమేమి ఊడిపడదని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఇలాంటి వ్యాజ్యాల్లో వాస్తవాలను తెలుసుకోకుండా మధ్యంతర ఉత్తర్వులిస్తే పేకాటను కోర్టును ప్రోత్సహిస్తున్నాయని ప్రజలు భావించే ప్రమాదం ఉందని తెలిపింది. 13 కార్డుల రమ్మీ ఆట నిర్వహణ విషయంలో పోలీసుల జోక్యాన్ని నిలువరించాలని కోరుతూ ఏలూరులోని కాస్మోపాలిటన్ క్లబ్, గుంటూరులోని ఎల్‌వీఆర్ క్లబ్ యాజమాన్యాలు వేసిన వ్యాజ్యాలపై విచారణ సందర్భంగా హైకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది.

పూర్తి వివరాలు సమర్పించాలని పోలీసులను ఆదేశిస్తూ విచారణను 2 వారాలకు వాయిదా వేసింది. న్యాయమూర్తి జస్టిస్ బీవీఎల్ఎన్ చక్రవర్తి ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు.

# దానా తుఫాన్ ఎఫెక్ట్

## తెలుగు రాష్ట్రాల్లో రైల్వే హెల్ప్ లైన్‌లు ఏర్పాటు

**గుంతకల్లు రైల్వే,అక్టోబరు 23,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాలతో పాటు ప్రస్తుతం తూర్పు తీరంలో తీవ్ర ప్రభావాన్ని చూపుతున్న "దానా తుఫాన్" కారణంగా రైల్వే శాఖ ఇప్పటికే భారీ స్థాయిలో రైలు సర్వీసులను రద్దు చేయడంతో పాటు అనేక రైలు సర్వీసులను దారి మళ్లించి నడుపుతుంది. ప్రయాణానికి సంబంధించి,భద్రతా అంశాలకు సంబంధించి రైలు ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు,సమస్యలున్నా వెంటనే నివృత్తి చేసుకొనేందుకు ప్రత్యేకంగా హెల్ప్‌లైన్‌లను ఏర్పాటు చేసింది. హెల్ప్‌లైన్ నెంబర్లు : హైదరాబాద్ 906333040, సికింద్రాబాద్ 040-27786140, 27786170, విజయవాడ 0866-2576924,విశాఖపట్నం 0891-2746330,0891-2744619,8712641255,7780787054,ఖాజీపేట 070-27782660,070-2576430,ఖమ్మం 7815955306,వరంగల్లు 9063324898,తిరుపతి 6302216220,రేణిగుంట 9949198414,డోన్ 7815915535,ఏలూరు 7569305268,సామర్లకోట 0884-2327010,గూడూరు 08624-250795,నెల్లూరు 0861-2345863,ఒంగోలు 8592280306,రాజమండ్రి 08813-223325,

అనకాపల్లి 7569305 669,దువ్వాడ 8500358524,విజయనగరం 08922221202,8712641260,శ్రీకాకుళం 08942286213,08942-286245,రాయగడ 06856223400, 9439741071 నంబర్లకు ఫోన్ చేసి సహాయం తీసుకోవాలని సంబంధిత అధికారులు తెలిపారు.

## రాష్ట్రంలో పరిస్థితులు దారుణం: మాజీ సిఎం జగన్

**విజయవాడ అక్టోబరు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దారుణమైన పరిస్థితులు కనపడుతున్నాయని ఏపీ మాజీ సీఎం , వైసీపీ అధినేత జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. ఎక్స్ వేదిక ఆయన ఏపీ ప్రభుత్వ విధానాలపై విరుచుకుపడ్డారు.

రాష్ట్రంలో ఆడవారికి భద్రత లేదని అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నా ప్రభుత్వం అధికార పార్టీ నేతలు పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు.

## అత్యాచారాలు, దాడులకు కారణం గంజాయి, డ్రగ్స్: మాజీ మంత్రి పీతల సుజాత

**విజయవాడ అక్టోబరు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాలనతో ఏపీమ యువత భవిత నాశనమైందని మాజీ మంత్రి పీతల సుజాత ఆరోపించారు. అమరావతిలోని ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆడబిడ్డలపై అత్యాచారాలు , దాడులకు కారణం గంజాయి, డ్రగ్స్ అని మండిపడ్డారు. తాడేపల్లి ప్యాలెస్ సమీపంలో సొంత నియోజకవర్గం పులివెందులలోనూ అత్యాచారాలు జరిగినప్పుడు కాకినాడలో దుర్గాప్రసాద్ నెల్లూరులో హరిప్రసాద్ హత్యకు గురైనప్పుడు ఆ దళిత కుటుంబాలను ఎందుకు పరామర్శించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడ వైకాపా నేతలే నిందితులను ఆరోపించారు. ఏపీలో దిశ యాప్ లేకపోవటం వల్లనే నేరాలు జరుగుతున్నాయని అబద్దపు ప్రచారం చేస్తున్నారని వైకాపా హయాంలో దిశ యాప్ ఉన్నప్పుడు అన్ని అఘాయిత్యాలు ఎలా జరిగాయని ప్రశ్నించారు.

## బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తా: టిడ్కో చైర్మన్

**విజయవాడ అక్టోబరు 23 ప్రభాత వార్త ప్రతినిధి:** ఏపీ టిడ్కో చైర్మన్‌గా వేములపాటి అజయ్ కుమార్ బాద్యతలు స్వీకరించారు. విజయవాడ ఆర్టీసీ పరిపాలనా భవనంలోని తన ఛాంబర్‌లో ఆయన టిడ్కో చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక వ్యవహారాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి తదితరులు తరలివచ్చి అభినందనలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహిస్తానని అజయ్ కుమార్ చెప్పారు.



టీడ్కో చైర్మన్‌ను అభినందిస్తున్న మంత్రి దుర్గేష్

అనంతరం మంత్రి కందుల దుర్గేశ్ మాట్లాడుతూ టిడ్కో ఇళ్ల వ్యవహారంలో గత వైకాపా ప్రభుత్వం లబ్దిదారుల పట్ల అమానవీయంగా వ్యవహరించిందని ఆరోపించారు. ఎన్డీయే ప్రభుత్వ హయాంలో టిడ్కో లబ్దిదారులకు న్యాయం జరుగుతుందన్నారు.

# హత్యకేసులో ముద్దాయికి యావజ్జీవ కారాగార శిక్ష, జరిమానా

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 23 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పట్టణానికి సమీపంలోని కెవిబిపురం మండలం దిగువ పూడి గ్రామానికి చెందిన వంశీకృష్ణ(19) హత్య కేసులో బుధవారం శ్రీకాళహస్తిలోని 12వ అదనపు జడ్జి శ్రీనివాసులు నాయక్ తీర్పు చెబుతూ హత్యకు పాల్పడిన ముద్దాయికి యావజ్జీవ కారాగార శిక్ష విధించారు. శిక్షతో పాటు రూ.20వేలు జరిమాన విధిస్తూ తీర్పు చెప్పారు. వివరాలు ఇలా ఉన్నాయి. కెవిబిపురం పోలీసు స్టేషన్ పరిధిలోని దిగువ పూడి గ్రామానికి చెందిన వంశీ కృష్ణ దారుణ హత్యకు గురయ్యాడు. 2019 ఫిబ్రవరి 7వ తేది అడవికి కట్టెల కోసం వెళ్ళిన వంశీకృష్ణ రెండు రోజుల పాటు కనబడలేదు. తల్లిదండ్రుల ఊరూ వాడ వెతికారు. కానీ 9వ తేది అడవిలోనికోన కాలువ సమీపంలో తమ కుమారుడి తల, మొండెం, కుడిచేయి, ఎడమకాలు, తొడ భాగాలు వేరు చేసి పడేసినట్లు గుర్తించారు. ఈ కేసుకు సంబందించి బాధితుని తండ్రి మునిచంద్రమ్మ జి.నాగేష్‌పై అనుమానం ఉందని పిర్యాదు చేయగా క్రైమ్ నెంబర్ 08/2019యు/యస్ 302 ఆర్/డబ్ల్యు 341 ఐపిసి కింద కేసు నమోదు చేసారు. పోలీసులు దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుని బార్య నాగేష్‌తో వంశీకృష్ణ వివాహేతర సంబంధం కల్గి ఉన్నాడని పలుమార్లు పద్దతి మార్చుకోమని హెచ్చరించినా ఇరువురు పద్దతి మార్చుకోలేదని తేలిందన్నారు. దాంతో వంశీకృష్ణను అడవిలో కిరాతకంగా నరికి హత్య చేసినట్లు కోర్టులో చార్జి షీట్ దాఖలు చేసారు. బుధవారం నిందితుడు దురుద్దేశ్యంతోనే బాధితుని హతమార్చినట్లు సాక్ష్యాలను తారుమారు చేసినట్లు రుజువు కావటంతో ముద్దాయి గుంగి నాగేష్(30) యావజ్జీవ కారాగార శిక్ష విధించినట్లు రూ.20వేలు జరిమాన విధించారు. జరిమాన చెల్లించని ఎడల అదనంగా మరో ఒకటిన్నర ఏడాది సాధారణ శిక్ష ను అనుభవించాలని తీర్పు చెప్పారు. కేసు నేరనిరూపణకు విశేషంగా కృషి చేసినదర్యాప్తు అధికారి సిఐ దైవ ప్రసాద్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ వీరరాఘవరెడ్డి, కోర్టు లైజన్ ఆఫీసర్ గోపాల్‌రాజు, కోర్టు హెడ్ కానిస్టేబుల్ విశ్వనాథం, కోర్టు కానిస్టేబుల్ దామోదరం కోర్టు మానిటరింగ్ సిస్టం సిఐ వెంకటప్పలను జిల్లా ఎస్పి ఎల్ సుబ్బరాయుడు అభినందించారు.

### అటెండర్, నైట్ వాచ్‌మెన్ పోస్టులను భర్తీ చేయాలి

గురజాల, అక్టోబరు 23, ప్రభాతవార్త: గురజాల డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న అటెండర్, నైట్ వాచ్‌మెన్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని వీఆర్ఏలు కోరారు. రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ నాగరాజుకు బుధవారం వినతిపత్రం అందించారు. అనంతరం వీఆర్ఏల సంఘం మండల నూతన కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా షేక్ ఇమావలి, మండల ప్రధాన కార్యదర్శిగా ఏడుకొండలు, సహాయ కార్యదర్శిగా సత్యవతి, కోశాధికారిగా పిచ్చయ్యలు నియమితులయ్యారు.

> వయస్సులో ఉన్నప్పుడే మంచి పనులు చేయి, ఆలస్యం అయితే కాలం నీ చేతిలో ఉండదు.
>
> -ఎడ్వర్డ్ స్పెన్సర్

# యుద్ధతంత్రం కాదు శాంతి మంత్రమే శరణ్యం

**మొదటి, రెండవ ప్రపంచ యుద్ధాలు చిన్నచిన్న గొడవలతోనే ప్రారంభమై, పలుదేశాల మధ్య కార్చిచ్చును రగిలించాయి. మహాసంగ్రామాలకు తెరలేపాయి. గతం కళ్లముందు గోచరిస్తున్నా, జరిగిన వినాశనం నుండి గుణపాఠాలు నేర్చుకోకుండా, పలుదేశాలు ఇంకా యుద్ధకాంక్షతో పేట్రేగిపోవటం, గతచరిత్రను పునరావృతం చేయటానికి తపించటం గర్హనీయం.గతంలో జరిగిన రెండు మహాసంగ్రామాల వలన కోట్లాదిమంది ప్రజలు, సైనికులు సంహరించబడ్డారు. కొన్నిదేశాలు మాత్రమే వీటి దుష్పరిణామాలను అనుభవించాయి. ఆధునిక శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం వెల్లువెత్తిన నేటితరుణంలో,అణ్వస్త్రప్రపంచం ఆవిర్భవించిన నేపథ్యంలో మూడవప్రపంచ సంగ్రామం జరిగితే మానవజాతి ఉనికేప్రశ్నార్థకమవుతుందని చెప్పటంలో ఎలాంటిసందేహం లేదు.**



సుంకవల్లి సత్తిరాజు

ప్రపంచంలో పలు సమస్యల పరిష్కారానికి ఎన్నో అంతర్జాతీయ సంస్థలుఏర్పడ్డాయి. ప్రజాప్రయోజనాలకోసం పాటుపడటమే ఈసంస్థల ప్రధాన లక్ష్యం.అయితే బలమైన దేశాల అడుగులకు మడుగులొత్తుతున్న అంతర్జాతీయ సంస్థలు సమస్యల పరిష్కారంలో విఫలమవుతున్నాయి. ప్రపంచ చరిత్ర సమస్తం సామ్రాజ్య విస్తరణ కోసం జరిగిన యుద్ధాలతో, మారణహోమాలతో నిండిపోయింది. రక్తాశ్రువులను అక్షరాలుగా మార్చి అత్యంత విషాదభరితంగా లిఖించిన చరిత్ర అధ్యాయాలను నెమరువేసుకుంటూ ఇదేనా మానవ జాతిమహాచరిత్ర? అని భావి తరాలు ప్రశ్నించుకునే విధంగా చరిత్ర పుస్తకాలు భారంగా మారిపోతున్నాయి. ప్రపంచంలో నెలకొన్న అస్తవ్యస్తమైన పరిస్థితులను సరిదిద్ది, ప్రపంచ మానవాళి భద్రతకు అనువైన వాతావరణం కల్పించి, శాంతి సుస్థిరతలను నెలకొల్పటానికి వివిధ దేశాల భాగస్వామ్యంతో ఒక అంతర్జాతీయ సంస్థ అవసరమనే సదుద్దేశంతో 1920వ సంవత్సరంలో నానాజాతి సమితి (లీగ్ ఆఫ్ నేషన్స్) ఏర్పాటైనది. మొదటి ప్రపంచ యుద్ధం వలన ఏర్పడిన గాయాలను రూపుమాపి, ఇలాంటి యుద్ధాలకు స్వస్తిచెప్పాలనే లక్ష్యంతో ఏర్పడిన'లీగ్ ఆఫ్ నేషన్స్' నిర్దేశిత లక్ష్యాలను సాధించటంలో విఫలమై, అనతికాలంలోనే అదృశ్యమైనది. ఆయుధబలం, అర్థబలం గల దేశాల అహంకారపూరిత వైఖరి వలన యావత్ ప్రపంచం ప్రమాద స్థితిలోకి జారిపోవటం శాంతి కాముకులకు తీవ్ర నిరుత్సాహం కలిగించింది.అహంకారంతో, యుద్ధకాంక్షతో, కళ్లు నెత్తికెక్కి అమాయక ప్రజలను మృత్యు తీరాలకు చేరుస్తూ,శాంతిని దూరంచేస్తూ, మానవ మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్న దుశ్చర్యలను దునుమాడి, ప్రపంచంలోశాంతి స్థాపనకు కృషిచేయటమే ధ్యేయంగా మరోసంస్థ ఏర్పడింది. ఇదే 'ఐక్యరాజ్య సమితి'. ఐక్యరాజ్య సమితి ఉన్నతమైన ఆశయాలతో ఏర్పడినా, అన్ని దేశాలకు సమాన న్యాయం వర్తింప చేయటంలో ఘోరవైఫల్యం చెందటం చూస్తున్నాం. బలమైనదేశాల జోలికిపోని ఐక్యరాజ్య సమితి నిస్సహాయత ప్రస్తుత ప్రపంచాన్ని బాధిస్తున్నది. రెండేళ్లు దాటి మూడవ సంవత్సరంలోకి ప్రవేశించినా ఇంకా రష్యా-ఉక్రెయిన్ల మధ్య యుద్ధాన్ని ఆపలేకపోవటం ఐక్యరాజ్యసమితి మూల సిద్ధాంతానికే ప్రమాదంగా మారింది. శాంతిస్థాపన కోసం ఏర్పడిన ఒక ప్రతిష్ఠాత్మక ప్రపంచ సంస్థ ద్వంద్వ వైఖరితో తన అస్తిత్వాన్ని కోల్పోవటం బాధాకరం. ఉక్రెయిన్-రష్యా యుద్ధానికి కేవలం అమెరికా-రష్యాల ఆధిపత్య ధోరణే కారణం. ఈ యుద్ధం వలన ఇప్పటికే అపారమైన ప్రాణనష్టం జరిగింది. ప్రపంచంలోని పలుదేశాలు ఆర్థిక సంక్షోభంలోకినెట్టబడ్డాయి. ఎన్నో అంతర్జాతీయ వివాదాలకు ఐక్యరాజ్య సమితి పరిష్కారమార్గాలు అన్వేషించటంలో విఫలమైనది. బలమైన దేశాల వత్తిడికి లొంగటం, ఆయా దేశాల ఆదేశాలకు తలొగ్గి పని చేయటం వలన ఐరాస ప్రతిష్ఠ మసకబారిపోయింది.

మొదటి ప్రపంచ యుద్ధంలో అపారమైన జననష్టం, ఆర్థిక వనరుల విధ్వంసం జరగటం శాంతి కాముకులను బాధించింది.ఇలాంటి పరిస్థితులను నివారించటానికి 1945, అక్టోబర్24వ తేదీన ఒక పెద్ద అంతర్జాతీయసంస్థగా ఐక్యరాజ్య సమితి ఏర్పడింది. 78 వసంతాలు పూర్తి చేసుకుని, 79వ పడిలో పడిన ఐక్యరాజ్య సమితి ప్రపంచంలో ప్రస్తుతం ఏర్పడిన సంక్షోభాలను పరిష్కరించటంలో విఫలమైనది. అఫ్ఘాన్‌లో తాలిబాన్ల పునఃప్రవేశం ప్రపంచానికిచ్చే సందేశమేమిటి? భారత్ దేశం జనాభాలో ఇటీవల ప్రపంచంలో మొదటిస్థానం ఆక్రమించింది. భారత్ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా, అణ్వస్త్ర పాటవంగల శాంతికాముక దేశంగా పేరొందినప్పటికీ, నేటికీ భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం లేదు. వీటో అధికారం లేదు. ప్రపంచశాంతికి తోడ్పడవలసిన అమెరికా, రష్యా, చైనాలు ఇతర దేశాలపై తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తుంటే ఐరాస ధృతరాష్ట్ర పాత్రను పోషించటం క్షంతవ్యమా? టిబెట్‌పై చైనా వైఖరిని



ఐరాస మార్చగలదా? పాలస్తీనా విషయంలో ఇజ్రాయిల్ ధోరణి మార్చగలదా? సిరియా అంతర్యుద్ధానికి ముగింపు పలకగలదా?మయన్మార్‌లో సైనిక జులుంఆపగలదా?భారత్ పట్ల చైనా, పాక్‌ల వైఖరిని నిరసించే స్థితిలో లేని ఐరాస ప్రపంచశాంతిని కాపాడగలదా? ప్రస్తుతం ప్రపంచంలోని కొన్ని దేశాల మధ్యనెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు, సంఘర్షణలు ఎలాంటి పరిణామాలకు దారితీస్తాయో అవగతం కావటం లేదు. కొన్నిదేశాలు ఇప్పటికే పంతాలు, పట్టింపులు, ఆధిపత్య దురహంకారంతో భయంకరమైన యుద్ధ వాతావరణాన్ని సృష్టించాయి. రష్యా-ఉక్రెయిన్ల మధ్య యుద్ధం ఇంకా పరిసమాప్తి కాలేదు.ఈలోగా ఇజ్రాయిల్-ఇరాన్ గొడవలు, క్షిపణులతో దాడుల వలన ఏ క్షణంలో యుద్ధం ముంచుకొస్తుందో తెలియని సందిగ్ధం ఏర్పడింది. గాజా రక్తసిక్తమైనది. ఇజ్రాయిల్ హమాస్‌ల మధ్య పోరుతో గాజాస్ట్రిప్ దారుణ మారణకాండకు సజీవసాక్ష్యంగామారింది. పశ్చిమాసియా రుధిర రణ క్షేత్రంగా మారింది. ఐక్యరాజ్య సమితిని ఆటబొమ్మలా ఆడిస్తున్న అగ్రరాజ్యాలు ప్రపంచ పరిణామాల గురించి ఆలోచిస్తే ఆందోళన కలగక తప్పదు. కొన్నిదేశాల ఆధిపత్య ధోరణులు యావత్ప్రపంచాన్ని ఆర్థికంగా అతలాకుతలం చేస్తున్నాయి. ఎక్కడైతే శాంతికి విఘాతం కలుగుతుందో,అక్కడ ప్రజల జీవితాలు దుర్భరం, అభివృద్ధి శూన్యం. గతంలో జరిగిన పలు సంఘటనలు ఈ విషయాన్ని ధృవీకరిస్తున్నాయి. ఆధిపత్య భావజాలం, సామ్రాజ్యవాదం, ఫ్యూడలిస్టు విధానాల వలన పలు దేశాల్లో ఎన్నో అవాంఛనీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. యుద్ధాల వలన భౌగోళికంగా ఆధిపత్యం పెరగవచ్చునేమో కాని ప్రజలు మాత్రం అంతిమ పరాజితులే. రెండు ప్రపంచ యుద్ధాలు, వాటి ముందు, వెనుక జరిగిన అనేకయుద్ధోన్మాద సంఘటనలు,వాటి పరిణామాలను చరిత్ర కీర్తించగలదా? యుద్ధోన్మాదులను క్షమించగలదా? జీవించనంతకాలం నరమేధం కొనసాగించి, అత్యంత క్రూరంగా ప్రవర్తించిన నియంతలను ప్రపంచం గౌరవించిందా? చరిత్ర నేర్పిన పాఠాలనుంచి నేటికీ గుణపాఠాలు నేర్చుకోలేక ప్రపంచం భయంగుప్పిట్లో బిక్కుబిక్కుమని బ్రతుకీడ్చటం ఆధునిక నాగరికతను సవాల్‌చేస్తున్నది. ప్రపంచంలో ఎన్నోసమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయి. సమస్యల పరిష్కారానికి ఎన్నో దారులున్నాయి. సమస్యలను పరిష్కరించుకోకుండా అగ్రదేశాలు,ఆయుధబలం గల దేశాలు స్వార్థప్రయోజనాలకోసం దగ్గరదారులు వెతుక్కుంటున్నాయి. ఎదిరించిన దేశాలను బెదిరించటం, ఆంక్షలు విధించటం వంటి చేష్టలతో ఇతర దేశాలపై పెత్తనం చెలాయించాలనే ధోరణి సబబుకాదు. ప్రపంచాన్ని మింగేసే కాలుష్యం, వాతావరణ, పర్యావరణ సమస్యలను పట్టించుకోకుండా ఆయుధ సంపత్తితో, ఆర్థిక బలిమితో రెచ్చిపోయే దేశాల ఆధిపత్య హుంకార స్వరాలు ప్రపంచాన్ని కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి. వర్తమాన ప్రపంచంలో చాలామంది ప్రజలకు జీవించటానికి సరైన వసతులులేవు. తినటానికి సరైన తిండి, త్రాగటానికి సరైన నీరులేక దుర్భర జీవితాలనుఅనుభవిస్తున్నారు. బాల కార్మికవ్యవస్థ ఇంకా మనుగడలోనే ఉంది. ఆర్థిక అంతరాలు అపరిష్కృతంగా ఉన్నాయి. అందరికీ విద్య గగనకుసుమంలా మారింది. మాదకద్రవ్యాల అక్రమ రవాణా వినియోగం అక్రమమానవ రవాణా, లైంగికహింస వంటి పలు సమస్యలు ప్రపంచాన్ని వేధిస్తుంటే వీటిపరిష్కారానికి చొరవ చూపకుండా, యుద్ధోన్మాదంతో చెలరేగిపోవటం, సామ్రాజ్య విస్తరణ కోసం పావులు కదుపుతూ నిరంతరం కొట్లాడుకోవటం అత్యంత దారుణం. మొదటి, రెండవ ప్రపంచ యుద్ధాలు చిన్నచిన్న గొడవలతోనే ప్రారంభమై, పలు దేశాల మధ్య కార్చిచ్చును రగిలించాయి. మహాసంగ్రామాలకు తెరలేపాయి. గతం కళ్లముందు గోచరిస్తున్నా, జరిగిన వినాశనం నుండి గుణపాఠాలు నేర్చుకోకుండా, పలుదేశాలు ఇంకా యుద్ధకాంక్షతో పేట్రేగిపోవటం, గత చరిత్రను పునరావృతం చేయటానికి తపించటం గర్హనీయం. గతంలో జరిగిన రెండు మహాసంగ్రామాల వలన కోట్లాదిమంది ప్రజలు, సైనికులు సంహరించబడ్డారు. కొన్ని దేశాలు మాత్రమే వీటి దుష్పరిణామాలను అనుభవించాయి. ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం వెల్లువెత్తిన నేటి తరుణంలో, అణ్వస్త్ర ప్రపంచం ఆవిర్భవించిన నేపథ్యంలో మూడవప్రపంచ సంగ్రామం జరిగితే మానవజాతి ఉనికే ప్రశ్నార్థకమవుతుందని చెప్పటంలో ఎలాంటి సందేహం లేదు. ప్రపంచంలో శాంతిస్థాపన కోసం ఏర్పడిన ఐక్యరాజ్య సమితి స్వతంత్రంగా పనిచేయాలి. అప్పుడే అంతర్జాతీయ సమస్యలు పరిష్కారమవుతాయి. యుద్ధాలు అంతరించి అభివృద్ధి జరుగుతుంది. ●

# ప్రజారోగ్యాన్ని పీల్చుతున్నదెవరు?

జనారోగ్యమే జాతి మహాభాగ్యమనే లక్ష్యంతో దేశ ప్రజలను సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసేందుకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి లక్షలాది కోట్లు ఖర్చుచేశాం, చేస్తూనే ఉన్నాం. అటు కేంద్రప్రభుత్వం కానీ, ఇటు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కానీ లెక్కలేనన్ని పథకాలు ప్రవేశపెట్టారు. మనరాజ్యాంగ నిర్మాతలు ఆరోగ్యం విషయంలో పాలకులు తీసుకోవాల్సిన చర్యల గురించి రాజ్యాంగంలో పొందుపరిచారు. కానీ ఇన్నేళ్లు గడిచిపోయినా అందరికి సంపూర్ణ ఆరోగ్యం సంగతి దేవుడెరుగు. కనీస ఆరోగ్య వసతులు కల్పించడంలో పాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. ప్రజారోగ్యంపై రోగాల దాడుల పరంపర కొనసాగుతూనేఉంది. కొన్నివ్యాధులను నియంత్రించడం డాక్టర్లకు కూడాసాధ్యం కావడం లేదు. కొత్త మందులు,చికిత్సలు, అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సంపాదించుకుంటున్నా అంతకు రెట్టింపుస్థాయిలో కొత్తకొత్త వ్యాధులు వస్తున్నాయి.కోట్లాది మంది రోగపీడితులు అవుతున్నారు. లక్షలాది మంది ప్రాణాలు వదులుతున్నారు. నిన్నమొన్నటివరకు ప్రపంచాన్ని చిగురుటాకులా వణికించిన కరోనా రక్కసి శాంతించినా అప్పుడు వాడిన మందుల ప్రభావం నుండి ఇప్పటికీ లక్షలాది మంది కోలుకోలేకపోతున్నారు. కిడ్నీ సమస్యలు పెరిగిపోయాయి. డయాలసిస్ కేంద్రాలు ఎన్ని పెట్టినా సరిపోవడం లేదు. దోమల ద్వారా వస్తున్న వ్యాధులు అన్నీఇన్నీ కావు. గతంలో వచ్చిన స్వైన్‌ఫ్లూ, ఎబోలా, డెంగ్యూ, చికెన్‌గున్యా ఒకటేమిటి రకరకాల జ్వరాలు విస్తరిస్తూనే ఉన్నాయి. ఇటీవల కాలంలో డెంగ్యూ, చికెన్ గున్యా విజృంభించాయనే చెప్పొచ్చు. తెలుగు రాష్ట్రాలతో సహా అనేకప్రాంతాల్లో ఈ వ్యాధులబారిన పడి ప్రజలు పడుతున్న అవస్థలువర్ణనాతీతం. ముఖ్యంగా చికెన్‌గున్యా సోకినవారికి ప్రాణభయం లేకపోయినా దాదాపు రెండు నెలలవరకు మంచానికే పరిమితం కావాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఈవ్యాధి సోకిన వారైతే కొన్ని రోజుల కాలకృత్యాలకు కూడా మరొకరి సహాయం లేకుండా తీర్చుకోలేకపోతున్నారు. గతంలో ఇదితగ్గినా ఈయేడాది చాలా ప్రాంతాల్లో ఈ వ్యాధిసోకినట్లు వార్తలు అందుతున్నాయి. వాస్తవంగా చికెన్ గున్యా ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చింది కాదు. మొదటిసారిగా 1953లో టాంజేనియాలో దీనిని కనుగొన్నారు. 1955లో కోల్‌కతాలో కన్పించినా తిరిగి 1962లో కేరళ, తమిళనాడు ద్వారా అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా విస్తరించింది. విషజ్వరాల తాకిడి ఊహించని విధంగా పెరిగింది. ఇందుకు వదలని వర్షాలు కూడా కారణం. అయితే ఈ వ్యాధుల నుండి రోగనిరోధక శక్తిఉన్నవారు కొంతవరకు బయటపడే అవకాశాలున్నట్లు డాక్టర్లు పేర్కొంటున్నారు. ఒక్క అల్లోపతి డాక్టర్లే కాదు. ఆయుర్వేదం తదితర అన్ని విభాగాల డాక్టర్లు వైద్యరంగ నిపుణులు శరీరంలో ఇమ్యూనిటీని పెంచుకోవాలని సూచిస్తున్నారు. రోగనిరోధక శక్తి ఒక్క రోజులో పెరిగేది కాదు. బాల్యం నుంచి సమతుల్యమైన పోషకవిలువలు కలిగిన పౌష్టికాహారాన్ని అందించాలి. ఏమేరకు అందిస్తున్నామో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు.పౌష్టికాహార సంగతి దేవుడెరుగు. అర్ధాకలితో అలమటించేవారు కోట్ల సంఖ్యలో ఉన్నారు. వారిలో రోగనిరోధక శక్తి ఎలా వస్తుంది? ఎక్కడి నుంచి వస్తుంది? మరొకపక్క కాలుష్యం ప్రజారోగ్యాన్ని కాటువేస్తున్నది. కాలుష్యనియంత్రణకు తీసుకుంటున్న చర్యలు దాదాపు కాగితాలకే పరిమితమవుతున్నాయి. వాయు,నీటి కాలుష్యం అదుపు తప్పిపోతుందని చెప్పొచ్చు. ఢిల్లీలో ప్రస్తుతం వాయుకాలుష్యం తారాస్థాయికి చేరుకున్నట్లు వార్తలు అందుతున్నాయి. ఢిల్లీయే కాదు భారతదేశంలోని అనేక నగరాలు, పట్టణాలు వాయుకాలుష్యంతో అతలాకుతలం అవుతున్నాయి. మరొకపక్క వాహన కాలుష్యం దీనికి తోడవుతున్నది. ఇక గుండెవ్యాధులు, కేన్సర్‌లాంటి ప్రాణాంతక వ్యాధులు విస్తరిస్తున్నాయి. భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కూడా కేన్సర్ విజృంభణకు అడ్డకట్ట వేయలేకపోతున్నారు. 2022లో పధ్నాలుగు లక్షల అరవై వేలకుపైగా కేన్సర్ కేసులు నమోదు కాగా మరో మూడేళ్ల నాటికి పదిహేను లక్షల డెబ్బైవేల వరకు పెరగవచ్చునని భారత వైద్యపరిశోధన మండలి,జాతీయ కేన్సర్ నమోదు కార్యక్రమం నివేదిక వెల్లడించింది. ఈ ముప్పు నుంచి ప్రజలను కాపాడేందుకు జాతీయ ఆరోగ్య కమిషన్ పలు చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్రం వెల్లడించింది. యాభై యేళ్ల వయసు రాకముందే మహిళలు, పురుషులు రకరకాల కేన్సర్ల బారిన పడుతున్నారు. పెరుగుతున్న ధూమపానం కేన్సర్‌ను పెంచేందుకు తనవంతు కృషి చేస్తున్నది. పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండడంవల్ల ఊపిరితిత్తులు, గొంతు, స్వరపేటిక, కేన్సర్‌ల నుండి తప్పించుకోవచ్చని డాక్టర్లు చెబుతున్నారు. మద్యపానం కూడా ప్రజారోగ్యానికి హాని కలిగిస్తుందనే విషయం పాలకులకు తెలియంది కాదు. ప్రజాసంక్షేమమే తమ లక్ష్యమని చెప్పుకునే పాలక పెద్దలు ఈ ప్రజారోగ్యాన్ని పణంగా పెట్టి మద్యంద్వారా ధనార్జన చేయడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. ఇవేకాదు కల్తీ కూడా ప్రజారోగ్యంపై ప్రభావం చూపుతున్నది. ఇలాంటివి ఎన్నో ప్రజల అనారోగ్యానికి కారణాలవుతున్నాయి. పాలకులు ఇప్పటికైనా మనసు పెట్టిఆలోచించాలి. వీటికి మూలకారణాల్లో ప్రధానమైన గ్రామీణ నీటి సరఫరాశాఖ మంచినీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే పంచాయితీరాజ్ పురపాలక శాఖలు పారిశుధ్యం విషయంలో పటిష్టమైన చర్యలు చేపట్టాలి. ప్రజారోగ్యం సంరక్షణ బాధ్యత ప్రభుత్వంపై మాత్రమే వదలకుండా ప్రజలు, స్వచ్ఛంద సేవా సంస్థలు కూడా ఈ యజ్ఞంలో పాలుపంచుకోవాలి.

> మన గొప్పతనం ఎప్పుడూ పతనం కాకపోవడంలో లేదు. పతనమైన ప్రతిసారీ మళ్లీపైకి లేవడంలోనే ఉంది.



రాచెల్

> మనిషికి మనసును మించిన మహాశత్రువు వేరొకరు లేరు. అందుకే మనస్సును జయిస్తే ప్రపంచాన్ని జయించవచ్చు.



గురునానక్

# దౌత్య సంబంధాలను పణంగా పెడుతున్న కెనడా ప్రధాని!

బి.మధుపాలి

నేడు కెనడా దేశ జనాభా 4.10 కోట్లు ఉన్నది. 2021 గణాంకాల ప్రకారం కెనడాలో భారతీయసంతతికి చెందిన జనాభా 18.6 లక్షలు ఉన్నది. వీరిలో సిక్కులు దాదాపు 7.70 లక్షలున్నారు. కెనడాలో చదువుతున్న విదేశీ విద్యార్థుల్లో 10.79శాతం వరకు అనగా 1.25 లక్షల భారతీయ యువత విద్యను అభ్యసిస్తున్నారు. భారతదేశంలో అధిక పెట్టుబడులు పెట్టే 20 ప్రధాన దేశాల జాబితాలో కెనడా కూడా ఉండడం గమనించాల్సిన అంశమే. కెనడాలో స్థిరపడిన సిక్కులు తమ ఓటు హక్కుతో కెనడా రాజకీయాలను ప్రభావితం చేయగల స్థితిలో ఉన్నారు. కెనడా రాజకీయ నాయకులు ముఖ్యంగా పాలకులు సిక్కులను మచ్చిక చేసుకోవడానికి, వారి సపోర్టు పొందడానికి రాజకీయాలను ఏ స్థాయిలోనైనా వాడుకోగలరని గత చరిత్ర కూడా చెబుతున్నది. ప్రస్తుతం కెనడాలో వ్యతిరేకతను ఎదుర్కొంటున్న ఆ దేశ ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడో కూడా తన రాజకీయ స్థిరత్వం కోసం 'ఖలిస్థాన్' అనే పేరుతో మరో నవ్య నాటకానికి తెర లేపారని, దానితో రెండు దేశాల మధ్య దౌత్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. ట్రూడో కూటమిలో భాగంగా ఉన్న 'న్యూ డెమొక్రటిక్ పార్టీ' నేత జగ్మీత్ సింగ్‌తో చేతులు కలిపి నేడు రెండు దేశాల సంబంధాలను సందిగ్ధంలో పడేసారు. కెనడాకు చెందిన ఖలిస్థానీ వేర్పాటు వాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్యకు గురికావడంతో భారత్, కెనడాల మధ్య దౌత్య సంబంధాలు అస్థిరస్థితికి చేరాయి. ఈ హత్య వెనుక భారత ప్రభుత్వ హస్తం ఉందంటూ ఆదేశ ప్రధాని ట్రూడో బాహాటంగా ప్రకటన చేయడంతో భారత్‌కు వెంటనే స్పందించి తగు సమాధానం కూడా ఇవ్వడం,దౌత్యపరమైన సమస్యలు ఉద్భవించడం జరిగింది. ఈ కేసులో పర్సన్ ఆఫ్ ఇంటరెస్ట్'గా నిజ్జర్ ఇరు దేశాల మధ్య నిలిచారు. హత్య జరిగిన వెంటనే ట్రూడో స్పందనగా భారత దౌత్యవేత్తలను 'పర్సోనా నాన్ గ్రాటా'గా పేర్కొంటూ కెనడా వదిలి వెంటనే వెళ్లాలంటటూ వాగడంతో భారత్ కూడా ప్రతి చర్యగా భారత్‌లో ఉన్న కెనడా దౌత్యవేత్తలను వెలివేయడం కూడా వేగంగా జరిగిపోయింది. దీని పర్యవసానంగా రెండు దేశాల మధ్య దౌత్య సంబంధాలు పతన స్థాయికి చేరడంతో వాటి ప్రభావం స్టూడెంట్ వీసాగ్రాటింగ్ పరిమితులు,వ్యాపారం,పెట్టుబడులు లాంటి ఇతర రంగాలమీద కూడా పడడం ఖాయంగా తోస్తున్నది. యూఎస్, యూకె,కెనడా, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్ అనబడే ఐదుదేశాల భద్రతకు సంబంధించిన ఇంటెలిజెన్స్ సహకారం కోసం ఏర్పడిన సమూహానికి 'ఫైవ్ఐస్ కూటమి' అని పేరు పెట్టడం మనకు తెలుసు. నేడు ట్రూడో చేసినఅభియోగంతో ఈ ఫైవ్ఐస్‌కూటమిని కూడాఇండియా, కెనడా ఎగిసిన వివాదం మధ్యలోకి లాగినట్లయింది. ఈ దౌత్య వివాదానికి కారణమైన నిజ్జర్‌హత్య కేసును దర్యాప్తు చేస్తున్న 'రాయల్ కెనెడియన్ మౌంటెడ్ పోలీస్ (ఆర్‌సిఎంపి) పాత్ర కూడా ప్రధామని తెలుస్తున్నది. నేటివరకు ఆర్‌సిఎంపి నిశ్శబ్దంగా ప్రేక్షకపాత్ర వహించడం కూడా పలు అనుమానాలకు తావిస్తున్నది. ఇప్పటికైనా ప్రపంచ శాంతిని నెలకొల్పే మహా యజ్ఞంలో కెనడా ప్రధాని ముందుండాలి. ●

# ప్రజావాక్కు



## దళితులే సమిధలు!

రాష్ట్రంలో వైకాపాకు పూర్తిస్థాయిలో అండగా నిలిచిన దళితులకు గత వైకాపాపాలనలో ఎటువంటి మేలు జరగలేదు. ఉద్యోగ నియామకాలు చేపట్టకపోవడంతో వారికి చట్టపరంగా రావలసినఉద్యోగాలు సైతం రాకుండాపోయాయి.కొత్తగా పరిశ్రమలు వచ్చింది లేదు. చాలా మంది దళిత యువకులు జగన్‌మోహన్ రెడ్డి వారికి ఏదో ఒరగబెడుతున్నాడన్న నమ్మకంతో చట్టపరిధి అతిక్రమించి ప్రవర్తించారు. సోషల్‌మీడియాలో అయితే వైకాపా వ్యతిరేకులపైదుర్భాషలతో అసభ్యకరమైన పోస్టులుపెట్టారు. పలు కేసులు కూడా నమోదు అయ్యాయి. ఇప్పుడు అధికారం కోల్పోవడంతో ప్రభుత్వం చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుంది.వీరికి అండగానిలబడాల్సిన వైకాపా నేతలు మొహం చాటేస్తున్నారు.వారినిఉసిగొల్పిన సూత్రధారులు తమకేమీ తెలియదన్నట్లు దూరం జరుగుతున్నారు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద్, కృష్ణాజిల్లా

## ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలి

దేశంలో ఉన్న అన్ని రవాణా వ్యవస్థల్లో రైల్వే రవాణా సగటుభారతీయునికి తక్కువఖర్చుతో అధిక ప్రయోజనం కలిగిన వ్యవస్థగా ఉండేది. కానీ ఇటీవల జరుగుతున్న తరచూ ప్రమాదాలవల్ల అమలు చేస్తున్న అసాధారణ నిర్ణయాల వలన రైల్వేల పట్ల నిర్లిప్తత వ్యక్తం అవుతున్నది. గతంలో జరిగిన 200 రైల్వే ప్రమాదాల్లో దాదాపు 350 మంది మరణించినట్లు, 970 మంది ప్రమాదాల బారిన పడినట్లు తెలుస్తున్నది. 2020 సంవత్సరంలో కవాచ్ ప్రవేశపెట్టిన తర్వాత కూడా దాదాపు 200 ప్రమాదాలు జరిగాయి. రక్షణభద్రత బదులుగాఆధునికమైన నవీకరణ ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నారు.

-దండంరాజు రాంచందర్‌రావు, హైదరాబాద్

## క్షేత్రస్థాయి పర్యటనలు అవశ్యం!

తెలంగాణ రాష్ట్రంలోనిఎస్సీ,ఎస్టీ బిసి మైనారిటీ వికలాంగుల సంక్షేమ శాఖ బాలికల గురుకులాల, సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు గురుకులాలలో, హాస్టల్లో తినడానికి నాణ్యమైన ప్లేట్లు, గ్లాసులు సరఫరా చేయాలి. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మధ్యాహ్నం భోజనంచేయడానికి గాను ప్రభుత్వం ప్రతి విద్యార్థికి, టీచింగ్ స్టాఫ్ అందరికీ ప్లేట్‌లు, గ్లాసులు సరఫరా చేయాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## విద్యుత్ ఛార్జీల పెంపు ఆలోచన తగదు

ఇటీవలి తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ ఛార్జీల పెంపునకు కసరత్తుచేస్తోంది. దానికొరకు అనుమతులకై ప్రయత్నాలు చేస్తున్నారు అని ప్రతిపక్ష నేత కేటిఆర్ తెలిపారు. అసలే బిల్లులు షాక్ కొట్టిస్తున్న తరుణంలో మళ్లీ పెంపా? ఇప్పటికే కస్టమర్ ఛార్జీలు అని సర్చర్జీలు ఫిక్సెడ్ ఛార్జీలు అని సర్చార్జీలు అని అడ్డగోలుగా వసూలు చేస్తున్నారు. ఒక్కో బిల్లుపై వందకుపైగా అదనంగా వేస్తున్నారు.దీనివల్ల ప్రజలకు ఎంతోఇబ్బంది కలుగుతుంది.ఇకనైనా ఈ అదనపు ఛార్జీలు తొలగించాలి. మళ్లీ విద్యుత్ ఛార్జీల పెంపు ఆలోచన మానుకోవాలి. సోలార్ విద్యుత్‌పై ప్రజలకు అవసరమైన అవగాహన కలిపించాలి. అన్ని ప్రభుత్వ శాఖలలో సోలార్ విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## అమెరికా, కెనడాలు అవకాశవాదులు

ప్రస్తుతం ప్రపంచ దేశాల మధ్య సొంత అవసరాలే మిత్రత్వానికైనా, శత్రుత్వానికైనా ఏకైక ప్రాతిపదిక అవుతున్నాయి. ఈ ధోరణి ఎంతో కొంత ముందు నుండే ఉన్నప్పటికీ సైద్ధాంతికతనో, ఉమ్మడి ప్రయోజనాలో కొంత భూమికను పోషించేవి. ఇప్పుడా మొహమాటాల తెర తొలగిస్వార్థ ధోరణి పెచ్చరిల్లింది. నిన్నటి విధానం మార్చుకుని నేడు కొత్తపాట అందుకోడానికి ఏమాత్రం జంకు చూపించడం లేదు. శాశ్వత స్నేహాల వరకూ ఎందుకు, నిలకడైన స్నేహాలు కూడా ఉండడం లేదు. అమెరికా తన పౌరుడు,భారత వ్యతిరేకి, ఖలిస్థాన్ వేర్పాటు వాది పన్నున్‌పై హత్యాప్రయత్నం జరిగినట్టు,దాంట్లో ప్రథమ నిందితుడు భారత్ ప్రభుత్వ అధికారి వివేక్ యాదవ్ అని, అతన్ని అప్పగించమని మన దేశాన్ని కోరింది.ఆయనిప్పుడు ప్రభుత్వంలో పని చేయడంలేదంటూ,అమెరికా ఆరోపణని ఖండించింది మన దేశం. ఇప్పటికే భారతీయ వ్యాపారి నిఖిల్ గుప్తను ఈ కేసులోనే అమెరికా ఖైదులో ఉంచింది.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం, విజయనగరం

## పెరిగిన రసాయన ఎరువులు

పారిశ్రామికవిప్లవం తర్వాతమొదలైన రసాయన ఎరువుల వాడకం ప్రస్తుతం సాగులో విపరీతంగా పెరిగింది. అధిక రసాయనఎరువుల వాడకంవల్ల భూములు సారంకోల్పోతున్నాయి. పంట ఉత్పత్తులు ఆరోగ్యానికి ప్రయోజనం కలిగించడం లేదు. ప్రభుత్వాలు సేంద్రియవ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. తద్వారా భావి తరాలకు మేలు జరుగుతుంది.

-ఎం. ముత్యం రెడ్డి, అందెగ్రామం, సిద్ధిపేటజిల్లా

# మానవ విపత్తులుగా మారుతున్న ప్రకృతి విపత్తులు

వేద కుమార్ మణికొండ

ప్రకృతి ఎప్పుడూ చల్లగానే చూస్తుంది. కాకపోతే అది ప్రకోపించేలా చేస్తున్నది మాత్రం మనిషే. ఒకప్పుడు ప్రకృతి విపత్తులు అంటే ప్రకృతి కారణంగా చోటు చేసుకునే విపత్తులు అనే అర్థం చెప్పుకునేవాళ్లం. ఇప్పుడు ఆ పరిస్థితి మారిపోయింది.ప్రకృతివిపత్తు అంటే మానవ నిర్మిత విపత్తు అనే అర్థంవచ్చేస్తుంది. కానీ ఇప్పుడు ప్రకృతిని ప్రకోపింపచేస్తోంది మాత్రం మానవచర్యలే. వాటికి ప్రకృతి స్పందనగానే ప్రకృతి విపత్తులు ఏర్పడుతున్నాయి.దాదాపుగా వందేళ్ల నుంచీ ప్రకృతి విపత్తులతీరులో పెనుమార్పులు చోటు చేసుకుంటున్నాయి. మరీముఖ్యంగా ఓ పదేళ్లకాలంగా ప్రకృతి విపత్తు అంటే దానివెనుక మానవ హస్తం స్పష్టంగా కనిపిస్తోంది. ఈకారణంగానే ఇప్పుడు ప్రకృతి విపత్తుల దినానికి ముందెన్నడూ లేనిప్రాధాన్యం ఏర్పడింది. ప్రపంచంలో ఏ ప్రాంతంలోనైనా ప్రకృతివిపత్తులు చోటు చేసుకునే అవకాశం ఉంది. తెలంగాణకు సముద్రం లేదుకదా పెద్దపెద్ద పర్వతాలు లేవుకదా. తీవ్రభూకంపం జోన్ పరిధిలో లేదు కదా. వర్షాలుబాగానే పడుతున్నాయి కదా. మనకు వచ్చేవిపత్తులు ఏముంటాయి అని తేలిగ్గా తీసుకునేందుకు వీల్లేదు. తెలంగాణలోనూ విపత్తులు చోటు చేసుకోవడం అధికమైపోయింది. అంతేకాదు వాటి తీవ్రతలో అవి ఏర్పడుతున్నందుకు గల కారణాల్లోనూ పెనుమార్పులు చోటు చేసుకుంటున్నాయి.అదే ఇప్పుడు యావత్ తెలంగాణ సమాజానికి ఆందోళనకలిగించే అంశంగా మారింది. తెలంగాణలోనూ ఇప్పుడు అనేకరకాల విపత్తులు చోటు చేసుకుంటున్నాయి. తెలంగాణలో మరెన్నో పట్టణాల్లో వీధులు కాల్వలుగా మారిపోతున్నాయి.అడవుల్లో కార్చిచ్చులు అధికమైపోతున్నాయి. వీటన్నింటి వెనుకఉన్నది మాత్రం ప్రకృతికాదు మనిషే. అందుకే ఇక ప్రకృతి విపత్తులు అనే పదానికికాలం చెల్లింది. ఏ విపత్తు అయినా కూడా దాని వెనుక ఉంటున్నది మనిషే.తెలంగాణ ఎదుర్కొంటున్న మరో ముఖ్యమైన విపత్తుకరవు. వరదలు వస్తే ఆ ప్రభావం ప్రత్యక్షంగా కనిపిస్తుంది. వరదబాధితులను ఆదుకునేందుకు ప్రజలు, ప్రభుత్వాలూ ముందుకు వస్తాయి. కరవు విషయం అలాకాదు. అది కంటికి కనిపించకుండానే ప్రజలను కాటేస్తుంది. దాని ప్రభావం ఒకటి,రెండు రోజులకే పరిమితం కాదు. కనీసం ఒక యేడాది అంతా ఉంటుంది. అయినా కూడా కరవుపీడితులకు దక్కేసాయం మాత్రం నామమాత్రంగానే ఉంటోంది. సాధారణంగా కరవు ఏర్పడితే వర్షాలు కురవలేదు అంటూ ఆ నెపాన్ని ప్రకృతిపైకి వేసే ప్రయత్నం చేస్తారు. ఆ రోజులు గతించిపోయాయి.కరవు కూడా మనిషి సృష్టించిందిగానే మారింది. ఒక సీజన్‌లో వర్షాలు కురియకపోతేనేం. అంతకు ముందు కురిసిన రోజుల్లో వర్షపు నీటిని ఒడిసిపట్టుకున్నామా?ఇక తుఫానులగురించి చెప్పనక్కర్లేదు. ఎక్కడో తుఫానువస్తే ఆ ప్రభావం తెలంగాణలో పడుతోంది. అక్టోబరు నుంచి డిసెంబర్ మధ్యకాలంలో తెలంగాణపై తుఫానుల ప్రభావం అధికంగానే ఉంటోంది. ఎక్కడోఉన్న



బంగాళాఖాతంలో ఏర్పడే తుఫాను తెలంగాణలో కుంభవృష్టికి కారణమవుతోంది. చాలా సందర్భాల్లో పంటలను నష్టపోతున్నాం.పంట బీమాసదుపాయం అంతంత మాత్రంగానే ఉంటోంది. పంటను కాపాడుకునే విషయంలో చర్యలు తీసుకోలేకపోతున్నాం. ఇక వడగాలుల విషయానికి వస్తే కొన్నేళ్లుగా వీటిబెడద కూడా అధికమైపోతోంది. ఎండాకాలం నిజంగా మండేకాలమే అయిపోయింది. ఒకప్పుడు యేడాదిలో మూడు రోజులే వడగాలులు వీచేవి. ఇప్పుడు అలాంటి రోజులసంఖ్య 10కి పెరిగింది.రోజువారీ కార్మికుల ఉపాధిపై దెబ్బపడుతోంది. ఇవి మాత్రమేకాదు మరెన్నోరకాలవిపత్తులు ఇప్పుడు తెలంగాణతో సహాయావత్ దేశంపై తమ ప్రభావాన్ని కనబరుస్తున్నాయి. కేరళ మొదలు కొని కాశ్మీర్ దాకా గుజరాత్ మొదలుకొని ఈశాన్యభారతం దాకా విపత్తులు అధికమవుతున్నాయి.వాటి ప్రభావాలూఅధికమవుతున్నాయి. విపత్తులను సమర్థంగా ఎదుర్కోవాలంటే ప్రజల్లో అవగాహన పెరగాలి.ప్రభుత్వపరంగా హెచ్చరికలు సకాలంలో ప్రజలకు అందాలి.ప్రభుత్వ యంత్రాంగానికి సన్నద్ధత ఉండాలి. స్పందించే వ్యూహాలుండాలి. నష్టాలను తగ్గించే ప్రణాళికలు ఉండాలి. విపత్తులను ఎదుర్కోవడంలో గ్రామస్థాయి నుంచి స్థానిక సంస్థలను బలోపేతంచేయాలి. దేశంలో ఇటీవలి కాలంలో వివిధ రాష్ట్రాల్లో విపత్తులను ఎదుర్కొనేందుకు ప్రత్యేక యంత్రాంగాలను కూడా ఏర్పాటు చేయడం మొదలైంది. విపత్తులు ఏర్పడిన సమయంలో స్పందించేందుకు, కోలుకునే చర్యలు తీసుకునేందుకు, నష్టాలను తగ్గించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే సమగ్ర ప్రణాళికను రూపొందించింది. రాష్ట్రస్థాయిలో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీని ఏర్పాటు చేసింది. వరదలు, తుఫానులు వచ్చే సందర్భాల్లో ప్రజలకు సకాలంలో హెచ్చరికలు జారీ చేసే సాంకేతికత కూడా ప్రభుత్వం వద్దఉంది.అయితే సాధారణ ప్రజానీకాన్ని కూడా విపత్తుల నిర్వహణలో భాగస్వాములుగా చేయాల్సిన అవసరం ఉంది. ప్రజలకు శిక్షణఇవ్వాలి. విపత్తుల నిర్వహణను పాఠ్యాంశంగా చేసి పిల్లలకు అవగాహన కల్పించాలి. వర్క్‌షాప్స్,మాక్ డ్రిల్స్ నిర్వహించాలి.ఎన్జీఓలను, కమ్యూనిటీ సంస్థలను భాగస్వాములుగా చేయాలి. సత్వర సాయం అందించేందుకు, ఆదుకునేందుకు వలంటీర్ నెట్‌వర్క్‌లను ఏర్పాటు చేయాలి.ఎమర్జెన్సీ రెస్పాన్స్‌టీమ్‌లను ఏర్పాటు చేయాలి. ఇలాంటి వాటికి నిధులు కేటాయించాలి. విపత్తుల నిర్వహణలో కీలకపాత్ర పోషించేది రెవెన్యూ విభాగమే. తెలంగాణలో గ్రామస్థాయిలో వీఆర్‌ఏ,వీఆర్వోలు లేకపోవడం కొత్త సమస్యలు తీసుకువచ్చింది. క్షేత్రస్థాయి సమాచారం వెంటవెంటనే తెలుసుకునే అవకాశం లేకుండాపోయింది. బాధితుల గుర్తింపు,తరలింపు, సాయంఅందచేత లాంటివన్నీ సమస్యగా మారాయి. మరోవైపు ఆధునిక సాంకేతికతలు అందుబాటులోకి వచ్చినా వాటిని పెద్దగా ఉపయోగిస్తున్న దాఖలాలు లేవు. విపత్తు అనేది ఆ ఒక్క రోజు సమస్యగానే మిగిలిపోతుంది.ఒక్కరోజు సమస్యభావనతో ప్రజలపై మరెన్నో రోజుల భారంపడుతోంది.సమస్య ఏంటో ప్రభుత్వాలకు తెలుసు. పరిష్కారాలేంటో కూడా తెలుసు. అయినా కూడా సమస్యను పరిష్కరించడంలో వెనుకంజ. ప్రజాకర్షక పథకాలకు అందుబాటులో ఉండే నిధులు, విపత్తుల నిర్వహణకు మాత్రం ఉండవు. తాజాగా కేంద్రప్రభుత్వం తీసుకువచ్చినది డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కూడా విపత్తు నిర్వహణలపై రాష్ట్రాలకు మరింత బాధ్యతనుపెంచింది. మనరాష్ట్రం,మనప్రజలు అనేభావన నాయకుల్లో, అధికారుల్లోఉండాలి.ప్రజలు సైతం చైతన్యంతో తోడ్పాటును అందించాలి.అప్పుడు మాత్రమే ఎలాంటి విపత్తులనైనా సమర్థంగా ఎదుర్కోగలుగుతాం. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# అసలు చట్టాలు అమలవుతున్నాయా?





## ఉన్నచట్టాలను నీరుగార్చారు...జరిమానాతో సరా!

## హర్యానా, పంజాబ్‌లపై సుప్రీం ఆగ్రహం

**న్యూఢిల్లీ, అక్టోబరు 23:** దేశరాజధాని ఢిల్లీలో పర్యావరణ కాలుష్యానికి ప్రధాన కారణం పొరుగు రాష్ట్రాలు వరిదుబ్బులు మండించడమే నని సుప్రీంకోర్టు మండిపడింది. ఢిల్లీనగరంలో వాయుకాలుష్యం తీవ్రస్థాయికి చేరటానికి గల కారణాల్లో ఇదొకటని సుప్రీం కోర్టు అభిప్రాయప డింది. దేశ రాజధాని సరిహద్దుల్లో ఉన్న పంజాబ్, హర్యానా రాష్ట్రాలు ఈ వరిదుబ్బుల మంటల కట్టడికి ఏం చర్యలు తీసుకున్నారని సుప్రీంకోర్టు ధనుమాడింది. రాజధానిలో వాయు ప్రమాణాల సూచీ పడిపోయిందని, అత్యంత హీన దశకు చేరిందని గుర్తులేదా అని మండిప డింది. దీనివల్లనే శ్వాసకోశవ్యాధులు ఎక్కువ సోకుతున్నాయని, అయినా పాలకులుకు ఎంత మాత్రం పట్టదా అని చురకలువేసింది. జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ అమానుల్లా, జస్టిస్ ఎజి మశీహ్‌లు కంటితుడుపు చర్యలు ఎంత మాత్రం అంగీకరించబోమని పంజాబ్ హర్యానా ప్రభుత్వాలు ముందు ఈ కళ్లాల్లో మంటలను కట్టడిచేయాలని, రైతులు వ్యవసాయ చెత్తను మండిస్తున్నారని, దీనివల్ల గాలిలో విషకారకాలు ఎక్కువవుతున్నాయని, కొంతమంది రైతుల సంక్షేమంకోసం మీరు విధివిధానాలనే మార్చే సారా అని బెంచ్ తీవ్రస్వరంతో ప్రశ్నించింది. కేంద్ర ప్రభుత్వం కూడా పసలేని పర్యావరణ పరిరక్షణ చట్టాలతో కొనసాగుతోందని, ఈ చట్టాలు కాలుష్యం నియంత్రణకు మాత్రమేనని, 2021లో ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ కమిషన్ చట్టం అమలుకు వచ్చినా అందుకు సంబంధించి అమలుకోసం పాలనాపరమైన యంత్రాంగాన్ని సమకూర్చలేదని ప్రశ్నించింది. పర్యావరణ పరిరక్షణ చట్టంలోని 15వ సెక్షన్ చట్టాలను అతిక్రమిస్తే పెనాల్టీలు వేయవచ్చని, ఈ విధానాన్ని కూడా ఇప్పటివరకూ అమలుచేయలేదని కేంద్రాన్ని ప్రశ్నించింది. ఈ సెక్షన్‌ను పది రోజుల్లోనే పూర్తిస్థాయిలో అమలుకు తీసుకువస్తామని అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్యభాటి అన్నారు. సుప్రీం ఎక్కువ ప్రశ్నలు పంజాబ్‌పైనే సంధించింది. జస్టిస్ ఓకా మాట్లాడుతూ 44 మందిని ప్రాసిక్యూట్‌చేసారని, మీ అడ్వకేట్ జనరల్ ఏమీ జరగలేదని చెపుతున్నారని,ఒక్క ప్రాసిక్యూషన్ కూడా జరగలేదని పంజాబ్‌తరపు న్యాయవాది అభిషేక్ సింగ్వీని ప్రశ్నించారు. 11 లక్షల రూపాయలు జరిమానాల రూపంలో వసూలుచేసామని, 417 మంది వరిదుబ్బులు మండించి చట్టాన్ని అతిక్రమించారని చెప్పగా కేవలం నామమాత్రపు వసూళ్లు మాత్రమే చేసారని మండిపడింది.

మీరు కేవలం నామమాత్రపు జరిమానా మాత్రమే విధించారని, జరిమానాలు కూడా 2500 నుంచి ఐదువేలకు పైబడి ఉండాలన్నారు. 684 మంది ఉల్లంఘనులు ఉన్నప్పటికీ ఎలాంటిజరిమానాలు విధించలేదన్నారు. పంజాబ్‌ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ వరిచెత్తను కొన్ని చోట్లమాత్రమే మండిస్తున్నారని, అయినా కూడా ఎందుకు ఫైన్ వేయలేదని ఆయన్ను ప్రశ్నించింది. ఇక హర్యానా ప్రభుత్వం అయితే 2021 జూన్‌నుంచి ఒక్కరినికూడా ప్రాసిక్యూట్‌చేయలేదని, ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్‌కమిషన్ ప్రాసిక్యూట్‌చేయాలని ఆదేశించినా ఇప్పటివరకూ జరగలేదన్నారు. అయితే హర్యానా ప్రభుత్వం మాత్రం 655 కేసులునమోదుచేసామని, అంతకుముందు ఏడాది అయితే పదివేలకుపైగా కేసులు నమోదయ్యాయని, రానురాను వరిచెత్తను మండించడం కట్టడిచేయగలిగామన్నారు.

400 చోట్ల కాల్చారని,32 పోలీస్ కేసులు దాఖలుచేసామన్నారు. రెండుకోట్లకుపైగా జరిమానాలరూపంలో వసూలుచేసినట్లు తెలిపారు. ఇది కేవలం పొగమంచు వాష్ వంటిదేనని, కఠినమైన విధివిధానాలను మీరు నీరుగార్చారని కొందరిని అరెస్టుచేసారని, మరికొందరికి కేవలం జరిమానాతో సరిపెట్టారని ఈవిధానాన్ని సందేహించాల్సిందేనని అన్నారు. అసలు పంజాబ్, హర్యానా రాష్ట్రాలు ఈచట్టాలు అమలుకు ఆసక్తి చూపుతున్నాయా అని ధనుమాడింది. ఎయిర్ క్వాలిటీమిషన్ అధికారులను కూడా సుప్రీంకోర్టు హెచ్చరించింది. అలాగే పర్యావరణ పరిరక్షణ కమిటీపైనా చురకలు వేసింది. ఢిల్లీ, ఎన్‌సిఆర్‌లలో శీతాకాలం వచ్చిందంటే వాయు నాణ్యత మరింతపడిపోతుందని, శ్వాసకోసవ్యాధులు కూడా పెరుగుతాయని హెచ్చరించింది.



బుధవారం న్యూఢిల్లీలో భారత్ బ్రాండ్ పప్పుల వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించిన కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి

# బోగస్ కోర్టు, నకిలీ న్యాయమూర్తి

## గుజరాత్‌లో బట్టబయలుచేసిన పోలీసులు





**అహ్మదాబాద్, అక్టోబరు 23:** గుజరాత్‌లోని గాంధీనగర్ ప్రాంతంలోజరిగిన భూ వ్యవహారాలకు సంబంధించి కేసులు దాఖలు కావడం, తానే ఒకజడ్జిగా నమ్మించి బోగస్ కోర్టులు ఏర్పాటుచేసుకుని 2019 నుంచి యధేచ్ఛగా తీర్పులు చెపుతుండటాన్ని పోలీసులు వెలికితీసారు. ఇదొక పెద్ద మాఫియా రాకెట్‌గా నడుస్తున్నట్లు కూడా గుర్తించారు. నిందితుడు అనేకమందిని ఇదేనిజమైన కోర్టు అని కూడా నమ్మించగలిగాడని పోలీసులు తెలిపారు. ఈ నకిలీకోర్టు వెనుక మోరిస్ శామ్యూల్ క్రిస్టియన్ అనే వ్యక్తి మాస్టర్‌మైండ్‌గా పనిచేసాడని, తనక్లయింట్లకు సానుకూలంగా అన్ని తీర్పులు వెలువరించడాని, తానే సొంతంగా ఏర్పాటు చేసిన నకిలీ కోర్టులో వీటన్నింటినీ పాస్‌చేసినట్లు తేలింది. నిజమైన కోర్టు హాలు తరహాలోనే ఒక బోగస్ ట్రిబ్యునల్‌ను ఏర్పాటుచేసాడు. ఏళ్ల తరబడి ఈ నకిలీకోర్టును ఎవ్వరూ కూడా గుర్తించలేదు. 2019 నుంచి బోగస్ కోర్టు యధేచ్ఛగా పనిచేస్తోంది. భారీ ఫీజులను వారినుంచి వసూలుచేయడంతోపాటు వారికి అనుకూలంగా తీర్పులుచెప్పి అధికారులనుంచి తమకు అనుకూలంగా మార్పులుచేసుకోవచ్చని చెప్పేవాడు. జడ్జి అవతారం ఎత్తిన ఈ క్రిస్టియన్ వ్యక్తిగత లాభం కోసం న్యాయవ్యవస్థనే వాడుకున్నట్లు గుజరాత్‌పోలీసులు గుర్తించారు. క్రిస్టియన్ సహచరులందరూ కోర్టు సిబ్బందిగా పోజులిస్తూ క్లయిట్లను మోసగించేవారు. గాంధీనగర్‌లో ఈ మాక్ కోర్టురూమ్ పనిచేసేది. 2019లో క్రిస్టియన్ తన క్లయింట్‌కోసం ఒక ఉత్తర్వులు జారీచేసాడు. జిల్లా కలెక్టర్‌పరిధిలో ఉన్న ఒక ప్రభుత్వ భూమికి సంబంధించిన ఉత్తర్వును జారీచేసాడు. దీన్ని ఆసరాగాచేసుకుని రెవెన్యూ రికార్డులను తన పేరిటమార్చుకోడానికి భూయజమాని ప్రయత్నించాడు. పాల్డి ప్రాంతంలోని భూమిమార్పిడి వ్యవహారంలో ఈ నిజాలు వెలుగు లోకి వచ్చాయి.

ఆర్బిట్రేషన్, కన్సిలియేషన్ చట్టం కింద ఏ కోర్టు కూడా ఎలాంటి ఉత్తర్వులు జారీచేయదని అధికారులు గుర్తించారు. క్రిస్టియన్ తన క్లయిట్‌కు మాత్రం ప్రభుత్వం తనను అధికారిక ఆర్బిట్రేటర్‌గా నియమించిందని చెప్పాడు.క్రిస్టియన్ ఉత్తర్వులు అమలుచేసేందుకు మరొక లాయర్ సిటీ సివిల్‌కోర్టులో అప్పీలు దాఖలుచేసాడు. దీనికి క్రిస్టియన్ జారీచేసిన ఉత్తర్వులను జత చేసాడు. కోర్టు రిజిస్ట్రార్ హార్దిక్ దేశాయి అన్ని పరిశీలించి క్రిస్టియన్ మధ్యవర్తికానేకాదని, ఆ ట్రిబ్యునల్ బోగస్ అని తేల్చారు. ఆయన ఇచ్చిన ఫిర్యాదుతోనే కరంజ్‌పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదుచేసారు.

ఐపిసి 170, 419కింద కేసులునమోదుచేసి అరెస్టుచేసారు. న్యాయవ్యవస్థనే తప్పుదారి పట్టించేవిధంగా తన వ్యక్తిగత లాభాపేక్షకోసం న్యాయమూర్తి అవతారం ఎత్తాడని పోలీసులు తమ ఛార్జిషీటులో పేర్కొన్నారు. 2015లోనే మణినగర్‌పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఈ కేసు దర్యాప్తుచేసి మొత్తం కొలిక్కి తెచ్చారు.



## సంపన్నుల జాబితాలో మరోసారి ట్రంప్!

**న్యూఢిల్లీ, అక్టోబరు 23:** మరో రెండువారాల్లో అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ నుంచి డొనాల్డ్ ట్రంప్, డెమొక్రటిక్ పార్టీనుంచి కమలా హారిస్‌లు బరిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో అత్యంత సంపన్నుల జాబితాలో ట్రంప్ మరో సారి చోటు సంపాదించుకున్నారు. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ సూచీ ప్రకారం ప్రపంచంలోని 500 మంది సంపన్నుల జాబితాలో ట్రంప్ 481వ స్థానంలో ఉన్నారు. సెప్టెంబర్ చివరిలో ట్రంప్ మీడియా, టెక్నాలజీ గ్రూప్‌లోని ట్రూత్ సోషల్ మీడియా షేర్లు మూడు రెట్లు పెరిగాయి. దీంతో ఆయన సంపద 6.5 బిలియన్ డాలర్లకు పెరిగింది. నవంబర్ 5న అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ఇక, ఈ ఎన్నికల్లో కమలాహారిస్‌కు గెలిచే అవకాశాలు ఎక్కువగాఉన్నట్లు పలుసర్వేలు వెల్లడిస్తున్నాయి. మరోవైపు ట్రంప్‌కుసైతం గెలిచే అవకాశం ఉన్నట్లు పలువురువిశ్లేషకులు పేర్కొంటున్నారు.

# బిష్ణోయ్‌తెగ మొత్తం లారెన్స్‌కే మద్దతు

## సోదరుడు రమేష్ బిష్ణోయ్ వెల్లడి



**న్యూఢిల్లీ, అక్టోబరు 23:** సుదీర్ఘకాలంగా అనేక క్రిమినల్‌కేసులు నమోదయి జైలులో ఉన్న లారెన్స్ బిష్ణోయ్‌కి ఆతని కుటుంబం పూర్తి మద్దతుప్రకటించింది. మేమంతా లారెన్స్‌వైపే నిలుస్తామని, ఆతనికి అండగా నిలుస్తామని ప్రకటించింది. అంతేకాకుంబా బిష్ణోయ్ కులానికి చెందిన ప్రతి ఒక్కరు కూడా ఆతనికి మద్దతివ్వడమేకాకుండా కృష్ణజింకలు కాపాడేందుకు అవసరమైతే ప్రాణత్యాగంచేస్తామన్నారు. ఆతని సోదరుడు రమేష్ బిష్ణోయ్ మాట్లాడుతూ నటుడు సల్మాన్‌ఖాన్ వెంటనే తమ కులానికి క్షమాపణలు చెప్పాలని, కృష్ణజింకల వేటకు సంబంధించి సల్మాన్ తప్పించుకోలేరని అన్నాడు. ఆతని కుటుంబం మా మతానికి చెందిన సెంటిమెంట్స్‌తో ఆటలాడుకుంటున్న దని, ఆతడు క్షమాపణలు చెప్పకపోతే చట్టం తనపని చేసుకుపోతుందని రమేష్ అన్నాడు. 2015నుంచి లారెన్స్ బిష్ణోయ్ జైలులోనే ఉంటున్నాడు. కోర్టులోనే 2018లో తాను బాలివుడ్‌నటుడిని హత్యచేస్తానని, తమ కుల సెంటిమెంట్లను దెబ్బతీసాడని ప్రకటించాడు. అందుకు తగినట్లుగానే సల్మాన్‌ఖాన్ కూడా ఇటీవలికాలంలో అనేక హెచ్చరికలు కూడా అందుకున్నాడు. బిష్ణోయ్‌గ్యాంగ్‌సభ్యులు రెక్కీలు కూడా నిర్వహించడంతో సల్మాన్ ఫామ్‌హౌస్, అపార్టుమెంట్‌వద్ద సెక్యూరిటీని పెంచారు. బిష్ణోయ్ కులానికి చెందిన ప్రతి ఒక్కరు సల్మాన్‌పై అగ్రహంతో ఉన్నారని, తమ ఆరాధ్య దైవం అయిన కృష్ణజింకలను కాపాడుకునేందుకు త్యాగాలకు సైతం వెనుకాడరని చెప్పారు. జంతువులు, వృక్షాలను తమ సొసైటీ ఎంతో ఆరాధిస్తుందని, తమ వంశీకులు 363 మంది వక్షపరిరక్షణకు ప్రాణాలను త్యాగాలుచేసారన్నారు. సల్మాన్‌ఖాన్ కృష్ణజింకను చంపిన సమయంలో బిష్ణోయ్ తెగ రక్తం కుతకుతలాడిందని అన్నారు. నిర్ణయం కోర్టుకే వదిలిపెట్టామన్నారు.

ఈ అంశంలో మొత్తం బిష్ణోయ్ కులం లారెన్స్‌వెంటే ఉంటుందన్నారు. సల్మాన్‌ఖాన్ గతంలో బిష్ణోయ్‌కులానికి సొమ్ములు ఆఫర్‌చేసినా తిరస్కరించామన్నారు. సల్మాన్‌ఖాన్ తండ్రి సలీమ్‌ఖాన్ ఇదంతా సొమ్ములకోసమే లారెన్స్‌గ్యాంగ్‌చేస్తోందని ఆరోపించడాన్ని కూడా ఆతడు తప్పుపట్టాడు. సొమ్ములకోసమే అయితే మేం ఎప్పుడో తీసుకునేవారమని, మాకాళ్లవద్దకే వచ్చేదని రమేష్ బిష్ణోయ్ అన్నాడు. లారెన్స్ బిష్ణోయ్‌కుటుంబం సంపన్న కుటుంబమని, సొమ్ములకు దిగజారదని అన్నారు. లారెన్స్‌కు 110 ఎకరాలభూమి ఉందని, ఆతడికి భూస్వాములైన ఇద్దరు సోదరులున్నారని, సొమ్ములకోసమే అయితే ఈపనిచేసేవాడే కాదని అన్నారు. విద్యాపరంగా కూడా లారెన్స్ ప్రతిభ కలిగినవాదని, ఉపకార వేతనం కూడా ఉందని, రమేష్ చెప్పాడు. ఇప్పటికీ ఆతడు గ్యాంగ్‌స్టర్ అయ్యాడంటే నమ్మలేకుండా ఉన్నామన్నారు. గతంలో తాను ఆతడిని అబోహార్‌కోర్టులో కలిసామనని, కేవలం ఐదునిమిషాలే మాట్లాడానని ఈ మార్గం వీడాలని కోరానని, తనను కేసుల్లో ఇరికించారని, ఎవ్వరూ వినిపించుకోవడంలేదని చెప్పాడని రమేష్ బిష్ణోయ్ చెప్పాడు.

# గ్యాంగ్‌స్టర్ చోటా రాజన్‌కు బెయిల్ మంజూరు



**న్యూఢిల్లీ, అక్టోబర్ 23:** ఒకప్పటి అండర్‌వరల్డ్ డాన్‌గా పేరొందిన చోటా రాజన్‌కు బాంబే హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. 2001లో హోటల్ యజమాని జయాశెట్టి హత్య కేసులో చోటా రాజన్ దోషిగా తేలడంతో జీవిత ఖైదు విధిస్తూ తీర్పు ఎంపిసివోసిఎ కోర్టు వెలువరించడంతో నాటినుంచి జైలుశిక్ష అనుభవిస్తున్నారు. తాజాగా ఆ శిక్షను రద్దు చేస్తూ బాంబే హైకోర్టు ఆయనకు బెయిల్ మంజూరుచేసింది. న్యాయమూర్తులు రేవతి మోహితేదేరే, పృథ్వీరాజ్ చవాన్‌లతో కూడిన డివిజన్ బెంచ్ చోటారాజన్‌కు బెయిల్ ఇవ్వడం కోసం రూ.లక్ష బాండ్ ఇవ్వాలని ఆదేశించింది. అయితే అతడిపై ఉన్న ఇతర క్రిమినల్ కేసుల వల్ల ఆయన ప్రస్తుతం జైల్లోనే ఉంటారని పేర్కొంది.

కాగా దాదాపు 20 సంవత్సరాలుగా పరారీలో ఉన్న గ్యాంగ్‌స్టర్ ప్రసాద్ పూజారిని ఈ యేడాది మార్చిలో ముంబయి క్రైం పోలీసులు ఎట్టకేలకు భారత్‌కు రప్పించారు. చైనా నుంచి ఢిల్లీకి అక్కడి నుంచి ముంబయికి తీసుకొచ్చి అరెస్టు చేశారు. సెంట్రల్ ముంబయిలోని గామ్‌దేవి ప్రాంతంలోఉన్న గోల్డెన్ క్రౌన్ హోటల్ యజమాని జయశెట్టిని కొందరు దుండగులు 2001న మే 4న హోటల్ మొదటి అంతస్తులో చోటా రాజన్ ముఠాలోని ఇద్దరు సభ్యులు కాల్చి చంపారు. చోటా రాజన్ గ్యాంగ్ సభ్యుడు హేమంత్ పూజారి డబ్బులు ఇవ్వాలని జయశెట్టిపై బెదిరింపులకు పాల్పడ్డారని, డబ్బులు చెల్లించేందుకు అతడు నిరాకరించడంతో ఆయనను హత్య చేసినట్లు విచారణలో తేలినట్లు పోలీసులు పేర్కొన్నారు.

ఈ హత్య కేసులో చోటా రాజన్‌తో పాటు మరికొందరిని దోషులుగా నిర్ధారించిన ప్రత్యేక కోర్టు వారికి యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. తన శిక్షను సస్పెండ్ చేసి మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని చోటారాజన్ బాంబే హైకోర్టులో అప్పీలు చేశారు. ప్రముఖ క్రైమ్ రిపోర్టర్ జే డే హత్య కేసులో ప్రస్తుతం జీవిత ఖైదు అనుభవిస్తున్న రాజన్ ప్రస్తుతం ఢిల్లీలోని తీహార్ జైల్లో ఉన్నారు.

# నోయిడాలో టయోటా ఫార్చ్యూనర్ దగ్ధం



## కారులోనే వ్యక్తి సజీవదహనం

**నోయిడా, అక్టోబరు 23:** గ్రేటర్ నోయిడాలోని దాద్రిపోలీస్ స్టేషన్‌పరిధి లోఒక టయోటా ఫార్చ్యూనర్ మంటల్లో చిక్కుకోగా ఆ కారులోనే ఒక వ్యక్తి సజీవదహనం అయ్యాడు. బుధవారం ఉదయం ఈ సంఘటన జరిగింది. ఘజియాబాద్‌లోని నెహ్రూనగర్ నివాసి సంజయ్ యాదవ్‌గా మృతుడిని గుర్తించారు. స్థానికులు టయోటా మంటల్లో చిక్కుకుందని గుర్తించారు. కోట్‌పుల్ నాగ్లావద్ద ఈ ప్రమాదంజరగడంతో వెంటనే పోలీసులను అప్రమత్తంచేసారు. అంతేకాకుండా వారు ఆతడిని టయోటా కారు మంటలనుంచి బయటికి తెచ్చేందుకు విశ్వ ప్రయత్నంచేసారు. పోలీసులు అగ్నిమాపక సిబ్బంది తక్షణమే సీన్‌లోకి వచ్చి ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. అడవిలో వందమీటర్ల దూరంలో ఉన్నట్లు గుర్తించారు. అయితే వ్యక్తిని హత్యచేసి కారులో ఉంచి దగ్ధంచేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఇందుకు సంబంధించి మృతుడు కుటుంబీకులు దాద్రిపోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులుచేసారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు పంపించినట్లు ఎస్ఐ తెలిపారు. గ్రేటర్ నోయిడా ఎడిసిపి అశోక్‌కుమార్ మాట్లాడుతూ ముందురోజు అర్ధరాత్రి ఈసంఘటన జరిగిందని మంటల్లో ఉన్న ఫార్చ్యూనర్‌ను గుర్తించి స్థానికులు ఫోన్‌చేసారని, వెళ్లిచూడదా అందులో యాదవ్ కాలిపోతున్నట్లు చూసామన్నారు. వెంటనే వెలికి తీసే ప్రయత్నంచేసామని, అప్పటికే పూర్తిగా దగ్ధం అయినట్లు చెపుతున్నారు. సంజయ్‌యాదవ్ తన ఇద్దరు స్నేహితులతోకలిసి బయటకు వెళ్లాని, ఈ సంఘటనకు ముందే ఇద్దరు స్నేహితులతో ఆభరణాలపరంగా వివాదం నడిచిందని కుటుంబీకులు ఆరోపించారు. దీనితో ఆతడితో ఉన్న ఇద్దరు అనుమానితులనుకూడా అదుపులోకి తీసుకున్నామని ఎడిసిపి తెలిపారు. ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోందని, ఫోరెన్సిక్ టీమ్‌లు క్రైమ్‌సీన్‌ను పరిశీలిస్తున్నారని, అన్ని కోణాల్లో సంజయ్ యాదవ్‌మృతిని దర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు.

## మహారాష్ట్ర ఎన్సీపి అభ్యర్థుల మొదటి జాబితా విడుదల



**ముంబయి, అక్టోబరు 23:** త్వరలో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపి) 38 మంది అభ్యర్థులతో కూడిన మొదటి జాబితాను విడుదల చేసింది. పార్టీ అధినేత అజిత్ పవార్ అతడి కుటుంబానికి కంచుకోట అయిన బారామతి స్థానం నుంచి పోటీ చేస్తారని ప్రకటించింది. భారతీయ జనతా పార్టీ, శివసేన ఎన్సీపిలతో కూడిన మహాయుతి కూటమి ఎన్నికల్లో పోటీ చేస్తోంది. కాగా శివసేన పార్టీ 45 మంది అభ్యర్థులతో తొలి జాబితాను విడుదల చేసింది.

ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే కోప్రి,పచ్‌పఖాడి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగుతున్నట్లుగా పేర్కొంది. అయితే ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ కూటమిలో సీట్ల పంపకంపై ఇంకా చర్చలు కొనసాగుతున్నాయి. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు నవంబరు 20న ఒకే దశలో పోలింగ్ జరగనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. నవంబరు 23న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు వెల్లడించింది.

అయితే శివసేన, ఎన్సిపి చీలిక తర్వాత జరుగుతున్న తొలి అసెంబ్లీ ఎన్నికలు కావడంతో దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. అసలైన శివసేన, ఎన్సీపి ఏవో ప్రజలు తేల్చనున్నారు.

# బిష్ణోయ్ సోదరునితో సిద్దిఖీ హంతకుల చాట్..

**ముంబయి, అక్టోబర్ 23:** ఎన్సీపి సీనియనర్ నేత, మాజీ మంత్రి బాబా సిద్దిఖీ హత్య మహారాష్ట్రతో పాటు బాలీవుడ్‌లోనూ సంచలనం రేపింది. కాగా ఈ కేసులో మరో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. సిద్దిఖీని హత్య చేయడానికి ముందు లారెన్స్ బిష్ణోయ్ సోదరుడు అన్మోల్ బిష్ణోయ్‌తో షూటర్లు సంప్రదింపులు జరిపినట్లు పోలీసులు వెల్లడించారు. స్నాప్‌చాట్ ద్వారా నిందితులు తరచూ అన్మోల్‌తో సంభాషణలు జరిపినట్లు గుర్తించామని తెలిపారు. స్నాప్‌చాట్‌లో 24 గంటల్లోపు చాట్ మాయమయ్యే ఆప్షన్‌ను ఉపయోగించి సంప్రదింపులు జరుపుకునేవారని, దానిద్వారానే అన్మోల్ వారికి సిద్దిఖీ, అతడి కుమారుడి ఫొటోలు పంపాడని నిందితులు పేర్కొన్నట్లు వెల్లడించారు. ఇప్పటివరకు ఈ కేసులో 10మంది నిందితులను అరెస్టు చేశామని, మరో నిందితుడు శివకుమార్ గౌతమ్ పరారీలో ఉన్నాడని తెలిపారు. స్నాప్‌చాట్‌లో 24 గంటల తర్వాత మెసేజ్‌లు మాయమయ్యే ఆప్షన్ ఉండటం వల్ల వారి సంభాషణలను సేరించలేకపోయినట్లు పేర్కొన్నారు. సిద్దిఖీని హత్య చేసేందుకు కాంట్రాక్ట్ తీసుకున్న షూటర్లు దాడికి ముందు అటవీ ప్రాంతంలో చెట్లను లక్ష్యంగా చేసుకుని షూటింగ్ ప్రాక్టీస్ చేసినట్లు పేర్కొన్నారన్నారు. దీనిపై విచారణ కొనసాగుతోందని తెలిపారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటివరకు మొత్తం తొమ్మిది మందిని పోలీసులు అరెస్టు చేశారు. మరో ముగ్గురు కీలక నిందితులు పరారీలో ఉన్నారు. వారికోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

ముంబయిలోని బాంద్రాలో తన కుమారుడి కార్యాలయంలో ఉన్న సిద్దిఖీపై దుండగులు ఆరు రౌండ్ల కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. వెంటనే ఆయన్ని లీలావతి ఆసుపత్రికి తరలించగా చికిత్సపొందుతూ మృతి చెందారు. అనంతరం సిద్దిఖీని చంపింది తామే అని లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటించింది. అండర్ వరల్డ్



డాన్ దావూద్ ఇబ్రహీంతో ఎన్సీపి నేతకు సంబంధం ఉన్నందువల్లే ఆయనను హత్య చేసినట్లు పేర్కొంది. బాలీవుడ్ నటుడు సల్మాన్‌ఖాన్‌పై బెదిరింపులకు పాల్పడింది. సిద్దిఖీ కుమారుడు ఎమ్మెల్యే జిషన్ సిద్దిఖీ కూడా బిష్ణోయ్‌గ్యాంగ్ హిట్‌లిస్ట్‌లో ఉన్నట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి.

# బాంబు బెదరింపుల హెచ్చరికలపై ఈ చర్యలేమిటి?

## సోషల్ మీడియా సంస్థలను ప్రశ్నించిన కేంద్రం

**న్యూఢిల్లీ, అక్టోబరు 23:** దేశీయంగా నడిచే, విదేశాలకు వెళ్లే పలు విమానాలకు బాంబు బెదిరింపు హెచ్చరికలు రావడం కలకలం సృష్టిస్తోంది. అయితే ఈ బెదిరింపులు ఎక్కువగా సామాజిక మాధ్యమాల వేదికగానే వస్తున్నట్లు ఇటీవల పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు తెలిపారు. ఈ క్రమంలోనే కేంద్రం ఆయా మాధ్యమాల ప్రతినిధులతో వర్చువల్‌గా భేటీ అయింది. కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి సంకేత్ ఎస్.భోండ్వే అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో సామాజిక మాధ్యమాల పనితీరుపై ఆయన అసహనం వ్యక్తంచేసినట్లు తెలుస్తోంది. ఈ భేటీలో ఎక్స్, మెటాతో సహా పలు సామాజిక మాధ్యమాల ప్రతినిధులు హాజరయ్యారు. ఎక్స్ తీరు నేరాలను ప్రోత్సహిస్తున్నట్లుగా ఉందంటూ కేంద్రం మండిపడినట్లు సమాచారం. అదే విధంగా ఇటువంటి బెదిరింపులు మాధ్యమాల వేదికగా వ్యాప్తి చేస్తుంటే మీరు ఎలాంటి చర్యలు



చేపట్టారో తెలియజేయాలని ఆదేశించినట్లు తెలుస్తోంది. ఇక, గత వారం రోజుల్లోనే దాదాపు 100 విమానాలకు బాంబు బెదిరింపులు రావడం ఆందోళన కలిగిస్తుంది. ఇలా బాంబు బెదిరింపులకు పాల్పడేవారిపై కఠినంగా వ్యవహరిస్తామని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు హెచ్చరించారు. అదేవిధంగా వారిని నో ఫ్లై లిస్ట్‌లో చేర్చేలా భద్రత నిబంధనలను కఠినతరం చేస్తామని తెలిపారు. అదేవిధంగా ప్రస్తుత విమానయాన భద్రతా నిబంధనల సవరణకు ప్రయత్నిస్తున్నట్లు వెల్లడించారు.

# వేదవిద్య ఉన్నతమైనది



## వేదాల్లోని భావార్థానికి విస్తృత ప్రచారం అవసరం

### కంచికామకోటి పీఠాధిపతి విజయేంద్రసరస్వతి

**తిరుమల,అక్టోబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** అన్నివిద్యల్లోకెల్లా వేదవిద్య ఉన్నతమైనదని కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్రసరస్వతిస్వామి అన్నారు. వేదాల్లోని బావార్థం విస్తృతంగా ప్రచారం చేసినపుడే బావితరాలకు మంచి జరుగు తుందని చెప్పారు. బుధవారం రాత్రి తిరుమలలోని వేదగిరి ధర్మపాఠ శాలలో వేదవిద్యా ర్థులకు స్వామి అనుగ్రహభాషణం చేశారు. వేదవిద్యార్థులు ధర్మపరిరక్షణకు కృషి చేయాలన్నారు. వేదాలు అభ్యసించే విద్యార్థులకు స్వరూపం, స్వధర్మం ,స్వభావం ముఖ్యమని చెప్పారు. ధర్మాన్ని తెలుసుకోవాలంటే వేదాలను తెలుసుకోవడం తప్పనిసరి అన్నారు. భారతదేశం సాధువులు, మహ ర్షులతో నడుప బడుతున్న దేశమని తెలపారు. మనం ధర్మంకోసం త్యాగం చేయాలనీ గానీ, ధర్మాన్ని త్యాగం చేయకూడదని వివరించారు. మనదేశానికి ధర్మం, ఆలయం, సంస్కృతి,ఆచారం ముఖ్యమని ఉపదేశించారు. దేశంలోని ప్రతిగ్రామంలో ఉన్న ఆలయాలను తిరుమల ఆలయ స్థాయిలో అభివృద్ది చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. టిటిడి చేస్తున్న అనేక కార్యక్రమాల్లో వేదవిజ్ఞాన అభివృద్ధి కార్యక్రమం చాలాగొప్పదని తెలిపారు. విద్యార్థులందరూ వేదవిద్య పూర్తయ్యాక ధర్మానికి కార్యకర్తలుగా పనిచేసి సంస్కృత భాషను ప్రచారం చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో వేదవిజ్ఞానపీఠం ప్రిన్సిపాల్ కుప్పా సుబ్రమణ్యఅవధాని, టిటిడి ఎస్టేట్ అధికారిణి విజయలక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదుపై ఎమ్మెల్యేల ఫోకస్

**- 26నుంచి టిడిపి సభ్యత్వ నమోదు - తెలుగుతమ్ముళ్లకు సిఎం చంద్రబాబు బంఫర్ ఆఫర్ - బీమా రూ.2లక్షల నుంచి రూ.5లక్షల వరకు పెంపు - జిల్లాలో విస్తృత స్థాయి సమావేశాలకు శ్రీకారం**

**ఒంగోలు, ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండటం, అధిక స్థానాలు అత్యధిక మెజార్టీతో టీడీపీ కూటమి అధికారంలోకి రావడంతో తమకు తిరుగు లేదన్నట్లుగా ఉన్న టీడీపీ అధినేత సీఎం చంద్రబాబు పార్టీని క్షేత్ర స్థాయి నుంచి మరింత బలోపేతం చేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా ఏమిటో చూపించి బలమైన పార్టీగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఇందులో భాగంగానే ఈనెల 26వ తేదీ నుంచి సభ్యత్వ నమోదుకు శ్రీకారం చుట్టారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టాలని చంద్రబాబునాయుడు ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలకు సూచించారు. అడక్ కమిటీ వేసి జిల్లాల వారీగా సభ్యత్వ నమోదు చేపట్టడం బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కమిటీలను నియమించడం, పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. పార్టీ కోసం శ్రమించిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందని సీఎం చంద్రబాబు ఇప్పటికే భరోసా ఇచ్చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు కూడా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారు. ప్రకాశం జిల్లాలో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డితో పాటు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, రెండు నియోజకవర్గాల ఇన్‌ఛార్జీలు సభ్యత్వ నమోదుపై దృష్టి సారించారు. బూత్ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు ప్రతి కార్యకర్తకు కూడా సభ్యత్వం ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగానే ఆయా నియోజకవర్గాల్లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం డివిజన్లు, మండలాలు, గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే కొన్ని నియోజకవర్గాల్లో పార్టీ శ్రేణులతో సమావేశమై నమోదుకు పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా ఇప్పుడు పార్టీ శ్రేణులంతా కలిసికట్టుగా పని చేస్తే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మన సత్తా ఏమిటో చూపించే అవకాశం ఉంటుందని అధినేత చంద్రబాబు సూచించడంతో ఎమ్మెల్యేలు కూడా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సీరియస్‌గా తీసుకుంటున్నారు. ఇదిలా ఉండగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన నియోజకవర్గాల్లో టీడీపీ శ్రేణులకు సరైన గుర్తింపు లేకుండా పోయిందని కొందరు వాపోతున్నారు. పదవులు లేకపోతే గుర్తింపు ఇవ్వడం లేదని పలు నియోజకవర్గాల్లో కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సాధారణ సభ్యత్వ రుసుం ఎప్పటిలానే వంద రూపాయలుగా నిర్ణయించారు. ఈ ఏడాది నుంచి కొత్తగా జీవిత కాల సభ్యత్వం ఇవ్వనున్నారు. నమోదు కార్యక్రమాన్ని ముమ్మరంగాచేపట్టాలని చంద్రబాబు ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలకు సూచించారు. సభ్యత్వ నమోదులో అందరూ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలోనే తొలిసారి కార్యకర్తలకు భీమా సదుపాయం కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది. టీడీపీ సభ్యులకు భీమా గతంలో రూ.2లక్షలు ఉండేది, ప్రస్తుతం రూ.5లక్షలకు పెంచుతూ టీడీపీ అధినేత నిర్ణయంతీసుకున్నారు.

## తహసీల్దార్‌ను సస్పెండ్ చేసిన కలెక్టర్



తహసిల్దార్ వీరవసంతరావ్

**అనంతసాగరం,అక్టోబర్23ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అనంతసాగరంలో తహసిల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న వీరవసంతరావ్‌ను బుధవారం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సస్పెండ్ చేశారు. పొదలకూరులో 2023 జూన్ 14నుంచి 2024 జూన్ 5వరకు తహసిల్దార్ విధులు నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల అనంతరం అనంతసాగరం మండలానికి బదిలీపై వచ్చారు. గత ప్రభుత్వ హయాంలో పొదలకూరు మండలంలో తహసిల్దార్‌గా విధులు నిర్వహిస్తున్నప్పుడు ఆయన తోడేరుకు పక్కనే ఉండే మరుపూరులో నకిలీ పట్టాలు సృష్టించి గ్రామంలో లేనివారిపేరుతో భూములు నమోదు, ఆదాయపన్ను కట్టేవారిని, భూస్వాములు, కోటీశ్వరులకు ప్రభుత్వ భూములను కట్టపెట్టారని, ఇదే తరహాలో పలికల్లులో 40ఎకరాలు, ప్రభుగిరిపట్నంలో 28ఎకరాలకు దొంగపట్టాలు సృష్టించి ప్రభుత్వ భూములను స్వాహా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. కొండపోరంబోకు, వాగుపోరంబోకు, మేత పోరంబోకుతో సహా ఏ ప్రభుత్వ భూములను వదలిపెట్టని ఓ బడా నేత అండదండలతో ఇష్టానుసారంగా దాదాపు వెయ్యి ఎకరాల పట్టాలని పంపిణీ చేసినట్లు ఆరోపణలున్నాయి. క్షేత్ర స్థాయి విచారణ సందర్భంగా రికార్డులను పరిశీలించే క్రమంలో అన్ని విషయాలు బయటకు వచ్చాయి.

## బద్వేల్‌లో యువకుడి దుర్మార్గానికి బలైన బాలిక కుటుంబాన్ని ఫోన్‌లో పరామర్శించిన సిఎం

**విజయవాడ అక్టోబరు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** పెట్రోల్ పోసి నిప్పంటించిన ఘటనలో ప్రాణాలు విడిచిన ఇంటర్ విద్యార్థిని. విద్యార్థిని కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడి అండగా ఉంటామని ధైర్యం చెప్పిన ముఖ్యమంత్రి . ఇప్పటికే నిందితుడిని అరెస్టు చేశారని అత్యంత కఠిన శిక్ష పడేలా చేస్తామని హామీ ఇచ్చిన సీఎం. నిందితుడికి త్వరగా శిక్ష పడేలా చేసేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారన జరుపుతామని తెలిపిన సీఎం . అత్యంత కఠిన శిక్ష పడేలా చేస్తామని బాధిత కుటుంబానికి సీఎం హామీ. బాదిత కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థికం సాయంతో పాటు

బాలిక సోదరుడి చదువు బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపిన సీఎం. బాలిక తల్లికి ఉపాధి కల్పించే విధంగా తగు ఏర్పాటుల చేయాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశించారు.

## 25న ఇందిరాపార్క్ వద్ద మహా ధర్నా

### బిజెపి ఎమ్మెల్యేలతో కలిసి బాధితులకు భరోసా ఇచ్చిన ఈటల

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), అక్టోబరు 23 ప్రభాతవార్త:** మూసి ప్రక్షాళన పేరిట రాష్ట్ర మంత్రులు సియోల్, న్యూయార్క్ దేశాలలో తిరగడం కాదని మూసి నదికి ఇరువైపులా తిరిగి ప్రజల కష్టాలు తెలుసుకోవాలని మల్కాజ్‌గిరి పార్ల మెంటు సభ్యుడు ఈటల రాజేందర్ సూచించారు. ఎల్బీనగర్ నియోజకవర్గం కొత్తపేట, చైతన్యపురి డివిజన్ పరిధిలోని మూసి పరివాహక ప్రాంతంలో బుధవారం రాత్రి ఈటెల రాజేందర్ బిజెపి ఎమ్మెల్యేలు, బిజెపి నాయకులతో కలిసి బాధితులను కలిసి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీ బాధితులకు అండగా నిలుస్తుందని స్థానిక కార్పొరేటర్లు నిత్యం మీకు తోడుగా ఉంటారని అన్నారు. ముఖ్యమంత్రి అనాలోచిత నిర్ణయాలతో పేద ప్రజల జీవితాలు మట్టిలో కలిసిపోయే విధంగా తయారయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి హోదాలో ఉండి ఇండ్లు కట్టించాల్సింది పోయి ఉన్న ఇండ్లను కూల్చివేయడమేనా రేవంత్‌రెడ్డి పాలన అని



ప్రశ్నించారు. మూసి ప్రక్షాళన కోసం రూ.141 కోట్లు ఖర్చు అవుతుందని, డిపిఆర్ కోసం 18 నెలలు పడుతుందని ప్రకటిస్తున్న ముఖ్యమంత్రి ప్రజలకు సరైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాన్ని నిరసిస్తూ ఈనెల 25వ తేదీన మూసి ప్రాంత బాధితులతో కలిసి ఎంపీలు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర బిజెపి ప్రజా ప్రతినిధులతో కలిసి ర్యాలీ ధర్నా నిర్వహిస్తామని అప్పటికీ ప్రభుత్వం దిగిరాకపోతే ప్రజా ఉద్యమానికి దిగుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు రాకేష్‌రెడ్డి, హరీష్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, కార్పొరేటర్లు రాధాధీరజ్‌రెడ్డి, నాయికోటి పవన్‌కుమార్, నరసింహగుప్తా, బద్దం ప్రేమ్‌మహేష్‌రెడ్డి, కొప్పుల నరసింహారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ఎలిమినేటి జంగారెడ్డి, చైతన్యపురి డివిజన్ అధ్యక్షులు వినోద్‌యాదవ్, మంచి రాజేష్ పాల్గొన్నారు.

# గాంధీభవన్‌లో ముఖాముఖికి 328 విన్నపాలు

### పోలీసు అభ్యర్థుల సమస్య పరిష్కారానికి సిఎస్‌తో సమావేశం: మంత్రి శ్రీధర్‌బాబు



బుధవారం గాంధీభవన్ మంత్రుల ముఖాముఖిలో ప్రజల నుంచి విన్నపాలు స్వీకరిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, అక్టోబరు 23,ప్రభాతవార్త:** పోలీసు అభ్యర్థులకు జివో 46 కారణంగా ఏరకమైన నష్టం జరుగుతుందో వాటి పరిష్కారంకు సాధ్యా సాధ్యాలు ఏంటో అనే అంశంపై సిఎస్‌తో సమావేశం ఏర్పాటు చేయిస్తానని బాధితులు వారి సమస్యలను చెప్పుకోవచ్చని రాష్ట్ర ఐటి పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు హామి ఇచ్చారు. బుధవారం గాంధీభవన్‌లో మంత్రులతో ముఖాముఖి కార్యక్రమంలో శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. శ్రీధర్ బాబుతో ముఖాముఖి కార్యక్రమం ఉందని తెలిసి పెద్ద ఎత్తున ప్రజలు గాంధీ భవన్‌కు వచ్చారు. ఆయనకు 328విన్నపాలు సందర్శకుల నుంచి వచ్చాయి. పోలీసు అభ్యర్థులతో వారి సమస్య లను మంత్రి అడిగి తెలుసుకున్నారు. మీకు సి ఎస్‌తో అపాయింట్‌మెంట్ ఇప్పిస్తా మీకు సమ స్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్దితో ఉం దని అనితెలిపారు. వికలాంగులు, విఆర్ఎస్, డిఎస్‌సి, అభ్యర్థులు, తదితర సంఘాల ప్రతిని ధులు మంత్రి శ్రీధర్‌బాబుకు విజ్ఞప్తులు అందజే శారు.తమ సమస్యలను మంత్రికి విన్న విం చుకేందుకు వినతులు అందించేందుకు గాంధీ భవన్‌కు భారీగా చేరుకున్నారు.ఈనెల 26న రాష్ట్ర సిఎస్‌తో అత్యవసరభేటికి హామి ఇచ్చారు.సిఎస్ భేటికిరావాలని మంత్రి చెప్పారు. నష్టం జరగ కుండా చూడటమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

## అటవీ శాఖ సిబ్బందికి ప్రతి యేటా ప్రెసిడెన్షియల్ గ్యాలంటరీ అవార్డులు ఇవ్వాలి

### కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్‌కు మంత్రి కొండా సురేఖ లేఖ




**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా అటవీ సిబ్బంది అందిస్తున్న నిరుపమానమైన సేవలను గుర్తిస్తూ వారికి ప్రతీ ఏడాది ప్రసిడెన్షియల్ గ్యాలంట్రీ అవార్డులు అందించాలని కేంద్ర పర్యావరణ, అడవులు, వాతావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్‌కు రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ విజ్ఞప్తి చేశారు. ఈమేరకు బుధవారం ఆమె కేంద్ర మంత్రికి రాసిన లేఖలో ఆల్ ఇం డియా రేంజ్ ఫారెస్ట్ ఆఫీసర్స్ ఫెడరేషన్ విన్నపాన్ని తెలుపుతూ అటవీ అధికారులకు ఈ అవార్డును అందించాల్సిన అవసరాన్ని కేంద్ర మంత్రికి వివరించారు. ఈ అవార్డు వారిలో నైతిక స్థైర్యాన్ని పెంచడంతో పాటు ఇతర యూనిఫామ్ సర్వీసు ఉద్యోగులతో సమానంగా వారికి గుర్తింపు లభించినట్లు అవుతుందన్నారు. అటవీ ఉద్యోగు లకు ప్రెసిడెన్షియల్ గ్యాలంట్రీ అవార్డును అం దించే దిశగా చర్యలు చేపట్టి అడవులు, వన్యప్రాణుల సంరక్షణకై విలువైన సేవలు అందిస్తున్న వారిని ప్రోత్సహించాలని కోరారు. అటవీ శాఖ సిబ్బందికి అవార్డులను అందించాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రతిపాదించారు. విధి నిర్వహణలో భాగంగా అటవీ సిబ్బంది ఎన్నో ప్రమాదాలను ఎదుర్కొం టారనీ, వన్యప్రాణులు, స్మగ్లర్ల నుంచి వీరి ప్రాణాలకు ముప్పు పొంచి ఉంటుం దన్నారు.ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పోలీసులకు రాష్ట్ర స్థాయిలో సేవా పతకాలు అందిస్తున్న మాదిరిగానే అటవీ సేవా పతకాలు అందించాలని కోరారు. అలాగే, అటవీ, వన్యప్రా ణుల సంరక్షణలో ఉత్తమ సేవలు అందించే వారికి ఇంతకు పూర్వం అందించిన వన సంరక్షణ సేవా పతకాలు తిరిగి పునరుద్ధరించాలని ఈ సం దర్భంగా మంత్రి కొండా సురేఖ కేంద్ర మంత్రికి రాసిన లేఖలో విజ్ఞప్తి చేశారు.

## ధాన్యం ఉత్పత్తిలో అగ్ర స్థానంలో తెలంగాణ

**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిచింది. 2023-24 వ్యవ సాయ సీజనులో వానాకాలం, యాసంగి సీజన్లకు సంబంధించి 168.74 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి చేసింది. దీంతో దేశంలోనే టాప్ పొజి షన్‌కు చేరింది. కేంరద వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ 2023-24 వ్యవసాయ సంవత్సరానికి గాను ధాన్యం ఉత్పత్తి తుది అంచనాలను విడుదల చేసింది. 159.9 లక్షల టన్నులతో ఉత్తరప్రదేశ్ రెండో స్థానంలోను, 156.87 లక్షల టన్నులతో పశ్చిమబెంగాల్ మూడో స్థానంలో నిలిచాయి. పంజాబ్ 143.56 లక్షల టన్నులతో నాల్గవ స్థానంలో, 97.03 లక్షల టన్నులతో ఛత్తీస్‌ఘడ్ 5వ స్థానంలో నిలిచాయి.

# కులాలు, మతాలతో బిఆర్ఎస్, బిజెపి రాజకీయాలు

### తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనీల్




**హైదరాబాద్, అక్టోబరు 23,ప్రభాతవార్త:** కులాన్ని అడ్డం పెట్టుకొని బిఆర్ఎస్, మతాన్ని అడ్డం పెట్టుకొని బిజెపి రాజకీయాలు చేస్తాయని తెలంగాణ ఖనిజాబి.వృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనీల్ ఆరోపిచారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ బిఆర్ఎస్ నేతలకు అధికారం కోల్పోయిన తరువాత మతిభ్రమించింది అని ఆయన విమర్శించారు. అంబెద్కర్ విగ్రహం వద్ద గోడ కట్టలేదు కేవలం బ్యూటిఫికేషన్ మాత్రమే చేస్తున్నారని ఆయన తెలిపారు. సరిత అనే అమ్మాయి సోషల్ మీడియాలో బంధి అయిన బాబా సాహెబ్ అంబెద్కర్ విగ్రహం అని సామాజిక మాధ్యమాల్లో పెట్టిందని ఆయన అన్నారు.పార్లమెంట్ బిల్డింగ్‌లాగా అంబెద్కర్ విగ్రహం ముందు చేయాలని జిహెచ్ఎంసి భావిస్తున్నదని సుందరీకరణలో భాగంగా చేస్తున్నారని ఆయన అన్నారు. కెటిఆర్ పక్కన ఉన్న దొంగలు ఆ విగ్రహం ముందున్న గోడలు పగలగొట్టారని ఆయన ఆరోపించారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు దళితులను మోసం చేసిందని కెటిఆర్ మీద ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు పెట్టాలని డిజిని కలుస్తామని తెలిపారు. అంబెద్కర్ విగ్రహం కూలగొట్టాలని కెటిఆర్ అనుచరులు కుట్రలు చేశారని ఆయన ఆరోపించారు.ఎస్సీ కార్పొరేష్ చైర్మన్ మాట్లాడుతూ పంజాగుట్ట చౌరస్తాలో అంబెద్కర్ విగ్రహం డంపింగ్ యార్డులో పడేశారని ఆరోపించారు. ఎంగిలి మెతుకులకు ఆశపడే క్రిశాంక్ ఏదీపడితే అది మాట్లాడుతున్నాడని బాబా సాహెబ్ అంబెద్కర్ విషయంలో ఏం చేసినా ఊర్కోమని హెచ్చరించారు. దళితసంఘాలను కెటిఆర్ రెచ్చగొడుతున్నారని వారిపై కఠినంగా పోలీసులు వ్యవహరించాలని కోరారు. పదిసంవత్సరాలు అధికారంలో ఉండి దళితులకు చేసిన అభివృద్ధి ఏంటని ప్రశ్నించారు.కెసిఆర్ అంబెద్కర్‌కు ఒక్కసారి కూడా దండవేయలేదని మరియమ్మ, రంగయ్య లాంటి వాళ్ళను విపరీతంగా కొట్టారని అన్నారు. అంబెద్కర్ విగ్రహం చుట్టు ఉన్న సీకులు కుచ్చి డ్రెస్‌లు బిఆర్ఎస్‌వి చిరిగినాయని ఆయన తెలిపారు. విలేఖరుల సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్, ఫిషెరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టుసాయి, మీడియాకమిటీ చైర్మన్ సామ రాంమోహన్‌రెడ్డి అధికార ప్రతినిధి లింగంయాదవ్ పాల్గొన్నారు.

## రోడ్డెక్కిన స్పెషల్ పోలీసు కానిస్టేబుళ్ల కుటుంబీకులపై ఉన్నతాధికారుల ఆగ్రహం

### అన్నెపర్తి బెటాలియన్‌లో ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు నలుగురు కానిస్టేబుళ్లపై వేటు

### మామనూర్ జవాన్లపై చర్యలకు రంగం సిద్ధం?

**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** తమ డిమాండ్ల సాధనకు రోడ్డెక్కిన తెలంగాణ స్పెషల్ పోలీసు కానిస్టేబుళ్ల కుటుంబీకుల వ్యవహారంపై ఉన్నతాధికారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయ సాగారు. వారం రోజుల వ్యవధిలో మొదట వరంగల్ జిల్లాలోని మామనూర్‌లో గల నాలుగవ బెటాలియన్, ఆ తరువాత నల్లగొండ పట్టణం లో గల అన్నెపర్తి 12వ బెటాలియన్‌లో కానిస్టేబుళ్ల కుటుంబీకులు తమ సమస్యలు పరిష్కరించాలని రహదారులపై ధర్నాకు దిగడం సంచలనం రేపింది. అన్నెపర్తిలో ఈ నెల 21వ తేదీన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం రోజున కానిస్టేబుళ్ల కుటుంబీకులు ఏకంగా నార్కెట్‌పల్లి, అద్దంకి రహదారిని కొంతసేపు దిగ్బంధించడంతో వాహనాల రాకపోకలకు తీవ్రంగా ఆటంకం కలిగింది. అయితే స్థానిక పోలీసులు, బెటాలియన్ అధికారులు ఆందోళన చేస్తున్న కానిస్టేబుళ్ల కుటుంబీకులకు నచ్చ చెప్పి వారిని సముదాయించడంతో కొంతసేపటి తరువాత వారు శాంతించారు. ఈ క్రమంలో ఇదంతా పథకం ప్రకారం జరిగిందని నిర్ధారణకు వచ్చిన ఉన్నతాధికారు లు అన్నెపర్తి బెటాలియన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుళ్లు రామకృష్ణ, నర్సింగ్ నాయక్, కానిస్టేబుళ్లు వినోద్, సురేష్ నాగరాజు, అష్రఫ్‌లను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వీరంతా కలిసికట్టుగా తమ కుటుంబ సభ్యులతో పాటు మరికొందరితో కలిసి రోడ్డుపై ధర్నాకు దిగారని, క్రమశిక్షణ కలిగిన పోలీసు శాఖలో ఇలాంటివి ఉపేక్షించమని ఉన్నతాధికారులు తమ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కాగా ఇదే ఘటనకు సంబంధించి మామనూర్ బెటాలియన్‌కు చెందిన కానిస్టేబుళ్లపైనా చర్యలు తీసుకునే ఒదుకు ఉన్నతాధికారులు రంగం సిద్ధం చేసినట్లు తెలిసింది, దీనికి సంబంధించి ఒకటి రెండు రోజుల్లో ఉత్తర్వులు వెలువడే వీలుందని సమాచారం. మామానూర్, అన్నె పర్తి బెటాలియన్లలో కానిస్టేబుళ్ల కుటుంబీకులు ఆందోళనకు దిగినట్లు ఇత బెటాలియన్లలో కూడా ఎవరైనా ఆందోళనకు దిగకముందే మొదటగా ధర్నాకు దిగిన అన్నెపర్తి బెటాలియన్ జవాన్లపై ఉన్నతాధికారులు వేటు వేశారు. ఇలా చేయడం వల్ల మిగతాచోట్ల దిక్కార స్వరం వినిపించకుండా చేయవచ్చని వారు భావిస్తున్నట్లు తెలిసింది.

# అసాంఘిక శక్తులపై గట్టి నిఘా పెట్టాలి

### మాదకద్రవ్యాలను ఉక్కుపాదంతో అణిచివేయాలి

### డయల్ 100కాల్ పై వెంటనే స్పందించాలి: డిజిపి డాక్టర్ జితేందర్



బుధవారం సిద్దిపేటలో జరిగిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న డిజిపి డాక్టర్ జితేందర్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** కేసులలో పారదర్శకంగా పరిశోధన చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని డిజిపి డాక్టర్ జితేందర్ అన్నారు. సిద్దిపేట జిల్లా సీపీ కార్యాలయాన్ని ఆయన బుధవారం సందర్శించారు. మొదటి సారి సీపీ కార్యాలయానికి విచ్చేసిన డిజిపి సీపీ డాక్టర్ అనురాధ స్వాగతం పలికి పూల మొక్కను అందించారు. అనంతరం డిజిపి సీపీ కార్యాలయ చుట్టూ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం జిల్లాలోని పోలీసు స్టేషన్లలో నమోదైన కేసుల వివరాలు,సీసీ కెమెరాల ఏర్పాటు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల సమస్యలు ఉత్ప న్నమయ్యే అవకాశం ఉంటే ముందస్తు సమాచారం తెలుసుకొని పటిష్టమైన బం దోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. శాంతిభద్రతలకు పెద్దపీట వేయాలన్నారు. డయల్ 100 కాల్ పై వెంటనే స్పందించి సంఘటన స్థలానికి వెళ్లి సమస్యను పరిష్కరించాలన్నారు. అసాంఘీక శక్తులపై గట్టి నిఘా ఏర్పాటు చేయాలన్నారు. గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలపై గట్టి నిఘా పెట్టి ఉక్కుపాదంతో అణిచివేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. మల్టీజోన్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు మాట్లాడారు.

సమావేశంలో సీపీ డాక్టర్ అను రాధ,పోలీసు అధికారులు మల్లారెడ్డి, రామ చంద్ర రావు, మధు, పురుషోత్తంరెడ్డి, సతీష్, సుమన్ కుమార్, యాదగిరి, రవీందర్, శ్రీనివాస్, కిరణ్, శ్రీధర్ గౌడ్, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలులో జాప్యమొద్దు

### ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

### సిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశం తీర్మానం

**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలకి ముందు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలులో జాప్యం చేయొద్దని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ సూచించింది. రాష్ట్రంలోని ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని బుధవారం జరిగిన సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశం తీర్మానం చేసిందని రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. పార్టీ సీనియర్ నాయకులు చెరుపల్లి సీతారాములు అధ్యక్షతన పార్టీ రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, ఏ విజయరాఘవన్, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ ఎన్నికలకి ముందు ప్రజా సమస్యల పరిష్కారానికి మేనిఫెస్టోలో ప్రకటించిన అంశాలను అమలు పర్చడంలో జాప్యం చేస్తోందని.. ముఖ్యంగా 49 కేంద్రాల్లో ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరించకుండా, పేదల ఇండ్లను పడగొట్టి వారిపై అక్రమ కేసులు బనాయిస్తోందని మండిపడ్డారు. ప్రజా పాలన అంటూనే.. ప్రజలపై నిర్బంధాన్ని కొనసాగిస్తోందని విమర్శించారు. మూసీ పునరుజ్జీవం పేరుతో నదికి ఆనుకుని ఉన్న ఇండ్లను తొలగించడానికి చేస్తున్న ప్రయత్నాలను సీపీఎం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు రాష్ట్ర కమిటీ తీర్మానం చేసిందని తమ్మినేని తెలిపారు. రివర్‌బెడ్‌లో ఇండ్లు నిర్మించుకున్న వారికి ప్రత్యామ్నాం చూపాలని డిమాండ్ చేశారు. మొదట నిర్ణయించిన అలైన్‌మెంట్ ప్రకారమే రీజినల్ రింగ్‌రోడ్ నిర్మాణం చేపట్టాలన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం మార్కెట్ ధరకు మూడురెట్లు పెంచి భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం చెల్లించాలన్నారు. స్కీమ్ వర్కర్లకు, గ్రామపంచాయతీ, మున్సిపల్, మెడికల్, హెల్త్ కాంట్రాక్ట్ కార్మికుల బకాయి వేతనాలను తక్షణమే విడుదల చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ప్రకటించిన రూ. 2 లక్షల రుణమాఫీని అర్హులైనవారందరికీ అమలు చేయాలని, ప్రస్తుతం 42 లక్షల మంది బాకీపడి ఉండగా.. 22 లక్షల మందికే రూ. 18వేల కోట్లు మాత్రమే మాఫీ చేశారని తెలిపారు. మిగిలిన 20 లక్షల మంది రైతులరుణమాఫీ చేయాలని తీర్మానం చేసినటు తెలిపారు. గ్రూప్-1అభ్యర్థులకు న్యాయం చేసేవిధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని అభ్యర్థులపై పెట్టిన కేసులను ఉపసం హరించుకోవాలని తీర్మానంచేసినట్టు తెలిపారు.

## డిఎపై మంత్రిమండలిలో నిర్ణయం తీసుకోవాలి

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్సీ నర్సిరెడ్డి లేఖ

**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** ఈ నెల 26న జరగనున్న మంత్రివర్గ సమావేశంలో ఉద్యో గులు, ఉపాధ్యాయులకి చెల్లించాల్సిన 5 డీఏలపై నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి. ఈ మేరకు ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి బుధవారం లేఖ రాశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఐదు విడతల డీఏ చెల్లించుటకు 26న జరిగే మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోవాలని లేఖలో కోరారు. అలాగే ఈ-కుబేర్ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంబంధించిన జీపీఎఫ్, టీజీ జీఎల్ఐ, మెడికల్ రీయింబర్స్‌మెంట్, సరెండర్ లీవ్, లీవ్ సేలరీ, సప్లిమెంటరీ బిల్లులో చేసిన సేలరీలు వంటి బిల్లులు నెలల తరబడి పెండింగ్‌లో ఉన్నాయని గుర్తు చేశారు. 2024 మార్చి నుంచి రిటైర్ అయిన వారి చెల్లింపులు కూడా పెండింగ్‌లోనే ఉన్నాయని సీఎంకి రాసిన లేఖలో నర్సిరెడ్డి గుర్తు చేశారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించడానికి క్రమపద్దతిలో 2024 డిసెంబర్‌లోగా చెల్లించుటకు తగు నిర్ణయం తీసుకోవాలన్నారు.

# సరిహద్దుల్లో శాంతి,సుస్థిరతలకు కట్టుబడి ఉన్నాం

**కాజన్(రష్యా), అక్టోబరు 23:** గాల్వన్ లోయలో ఘర్షణల తర్వాత ఉభయదేశాలమధ్య సంబంధాలు దెబ్బతిన్న తరుణంలో ఐదేళ్ల తర్వాత జరిగిన భారత్‌చైనా అధినేతల భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది. సరిహద్దుల్లో శాంతి, సుస్థిరత, ప్రగతిపూర్వక వాతావరణం కోసమే భారత నిరంతరం కృషిచేస్తుందని, నేడు జరిగిన ద్వైపాక్షిక భేటీ కేవలం మన దేశాలకోసమే కాకుండాప్రపంచ శాంతి, శ్రేయస్సుకోసం కూడా అని ప్రధానిమోదీ సందర్భంగా జిన్‌పింగ్‌సమక్షంలో వ్యాఖ్యానించారు. గడచిన నాలుగేళ్లుగా సరిహద్దుల్లో నెలకొన్న పరిస్థితులపై ఒప్పందానికి రావడం మంచిపరిణామం అని సరిహద్దుల్లో శాంతి, సుస్థిర వాతావరణం నెలకొనడం రెం డుదేశాల పరస్పర నమ్మకాన్ని పెంపుతుందని అన్నారు. ఇరుదేశాలుపరస్పరం గౌరవించు కోవాలని, సున్నిత అంశాలను పరస్పరం చర్చించుకుని పరిష్కరించుకుందామని మోదీ పిలుపునిచ్చారు. ఈ ద్వైపాక్షిక చర్చలతోనే వాటికి శ్రీకారం చుట్టాలని సూచించారు. విశాలధృక్పథం తో మన చర్చలు నిర్మాణాత్మక మార్గంలో కొనసాగాలనే



### చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌కు స్పష్టం చేసిన ప్రధాని మోడీ

### ఇరుదేశాధినేతల మధ్య ఐదేళ్ల తర్వాత ద్వైపాక్షిక భేటీ

ఆకాంక్షిస్తున్నట్లు జిన్‌పింగ్‌కు భారత ప్రధాని మోదీ స్పష్టంచేసారు. ప్రతిగా జిన్‌పింగ్ సైతం భారత ప్రధాని ప్రకటనతో ముందెత్తారు. చైనా, భారత రెండుదేశాల్లోనూ ప్రాచీన నాగరికతలు పరిఢవిల్లుతున్నాయని, రెండుదేశాలు కూడా భారీగా అభివృద్ధిచెందుతున్న దేశాలని, గ్లోబల్ సౌత్ కూటమికి అత్యంత కీలక దేశాలని గుర్తుచేసారు. ద్వైపాక్షిక సంబంధాలు సవ్యదిశలో కొనసాగేందుకు ఈభేటీ తోడ్పడుతుందని రెం డుదేశాల శ్రేయస్సుకోసం జరుగుతున్న ఈ భేటీపై ఇపుడు ప్రపంచ దేశాలన్నీ ఎంతో ఆసక్తిచూపిస్తున్నాయని జిన్‌పింగ్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. పరస్పర సహకారం, సమాచార మార్పిడి అవసరమని, మనమధ్య అభిప్రాయబేధాలు, కుదిరిన ఒప్పందాలు చర్చలతోనే శాంతియుతంగాపరిష్కరించు కుంటామని చెప్పారు. అభివృద్ధి కారకంగా మన బంధం కొనసాగాలని జిన్‌పింగ్ ఆకాంక్షించారు. అంతర్జాతీయ బాధ్యతలు కూడా మన రెండుదేశాలపై ఉన్నాయని, అభివృద్ధిచెందుతున్న దేశాల సామర్థ్యం, బలం కూడా ఈ భేటీద్వారా స్పష్టంఅవుతుందని అన్నారు. బ్రిక్స్ సదస్సు నేపథ్యంలో చైనా అధ్యక్షుడుజిన్‌పింగ్‌తో ప్రధాని మోడీ భేటీకి ఈసారి ప్రాధాన్యత చేకూరింది. గతంలో జీ20 సదస్సు సందర్భంగా ఇండోనేసియా నగరం బాలిలో 2022 నవంబరులో ఇరువురునేతలు భేటీ అయ్యారు. ఆ తర్వాత గత ఏడాది ఆగస్టులో దక్షిణాఫ్రికాలోని జోహన్స్‌బర్గ్‌లో జరిగిన బ్రిక్స్‌సదస్సులో కూడా రెండుదేశాల అధినేతలు భేటీ అయి వాణిజ్యం, ఆర్థికరంగం, ఇతర కీలక అంశాలపై చర్చలుజరిపారు. నాలుగేళ్లుగా రెండు దేశాలమధ్య నేరుగా విమానసర్వీసులు లేవు. చైనా సాంకేతిక వేత్తలకు వీసాలపై కూడా ఆంక్షలు ఉన్నాయి. పలుదఫాల్లో సమీక్షించిన తర్వాతనే వీసాలు మంజూరు అయ్యాయి. పెట్టుబడులు కూడా చైనా కంపెనీల నుంచి వచ్చేవాటిని బహుముఖంగా పరిశీలించిన తర్వాత మాత్రమే క్లియరెన్స్ ఇచ్చిన సందర్భా లున్నాయి. ఇపుడు కొత్తగా జరిగిన ద్వైపాక్షిక భేటీతో వాణిజ్యం, ఆర్థికరంగాల్లో ఉన్న పరిమితులు తొలగిపోతాయని రెండుదేశాల అధినేతలు స్పష్టంచేస్తున్నారు.

# ఇజ్రాయెల్ దాడిలో నేలమట్టం అయిన బహుళ అంతస్తులభవనం

**బీరూట్, అక్టోబరు 27:** లెబనాన్ రాజధాని బీరుట్ సబర్బన్ ప్రాంతంలో ఇజ్రాయిలీ దళాలు టార్గెట్‌చేసిన ఒక బహుళ అంతస్తులభవనం క్షణాల్లో కుప్పకూలిపోయింది. హెజ్‌బొల్లా స్థావరాలు ఇక్కడే ఉన్నాయన్న సమాచారంతో ఇజ్రాయెల్‌ఐడిఎఫ్ దాడులకు పూనుకుంది. ఈక్షిపణి ప్రయోగాలతో ఆ భవనం ఒక్కసారిగా కూలిపోయింది. కొన్ని వందల మీటర్ల దూరం మేరకు ఈ దాడికి సంబంధించిన దట్టమైన పొగ అలుముకుంది. అలాగే ఈ వారంతంలోనే తమ డ్రోన్ ఇజ్రాయిలీ ప్రధానమంత్రి నివాసాన్ని పాక్షికంగా ధ్వంసంచేసిందని మిలిటెంట్‌గ్రూప్‌ప్రకటించుకుంది. ఇజ్రాయెల్ దళాలు ఈ రెండుభవనాలను ఖాళీచేయాలనిచేసిన హెచ్చరికలకు 40 నిమిషాలతర్వాతనే ఈ దాడిజరిగింది. ఈభవనాన్ని హెజ్‌బొల్లా వాడుకుంటున్నదని ఇజ్రాయెల్‌వద్ద స్పష్టమైన సమాచారం ఉందని ఐడిఎఫ్ కమాండర్లు తెలిపారు. హెజ్‌బొల్లా ముఖ్య ప్రతినిధి మహ్మద్ ఆఫీఫ్‌మాట్లాడుతూ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు నివాసంపై దాడికి ప్లాన్‌చేసింది తామేనని ప్రకటించారు. సెసారియా ప్రాంతంలోని నెతన్యాహు నివాసంపై దాడిచేసామని అన్నారు. అయితే ఇజ్రాయిల్‌దళాలు మాత్రం తమ ప్రధానమంత్రి ఆయన భార్య ఆసమయంలో లేరని ప్రకటించింది.

అమెరికా రక్షణ మంత్రి ఆటోని బ్లింకెన్ ఇజ్రాయెల్‌లో దిగిన కొద్దిగంటలకే హెజ్‌బొల్లా కొన్ని రాకెట్లను మధ్య ఇజ్రాయెల్‌పైకి దాడికి పంపించింది. ఇదిలా ఉంటే ఇపుడు లెబనాన్‌లోని ఆసుపత్రి యాజమాన్యాలు భయపడుతున్నాయి. తమపై ఇజ్రాయెల్‌దళాలు ఎక్కడ దాడిచేస్తాయోనని ఆందోళన చెందుతున్నారు.



దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ ఆసుపత్రిపై ఇటీవలే ఇజ్రాయెల్‌దళాలు దాడిచే సాయి. 18 మంది చనిపోగా 60మందికిపైగా బీరూట్ ఆసుపత్రిలో గాయపడ్డారు. తాము హెజ్‌బొల్లా టార్గెట్‌గా మాత్రమే దాడులు చేస్తున్నట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది.

# వరిధాన్యం సేకరణలో త్వరలో విప్లవాత్మక నిర్ణయం

### ఇ-కుబేర్ ద్వారా నేరుగా రైతు ఖాతాలోకి రూ. 500 బోనస్

### వరిపై కేబినెట్ సబ్‌కమిటీ నివేదిక సిద్ధం

### నేడు ముఖ్యమంత్రికి నివేదించనున్న కేబినెట్‌సబ్ కమిటీ




బుధవారం సబ్‌కమిటీ సమావేశ దృశ్యం

**హైదరాబాద్, అక్టోబరు 23,ప్రభాతవార్త:** వరిధాన్యం సేకరణలో త్వరలోనే తెలంగాణ ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయం తీసుకొని రైతులకు మేలు చేసే దిశగా అడుగులు వేయనున్నదని తెలంగాణ నీటిపారుదల,పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. ఇ-కుబేర్ ద్వారా నేరుగా రైతు ఖాతాలోకి బోనస్ క్వింటాల్‌కు రూ.500 జమచేస్తామని ఉత్తమ్ కుమార్‌రెడ్డ తెలిపారు. నిజామాబాద్ జిల్లా ప్రజాప్రతినిధులతో బుధవారం సివిల్ సప్లయ్ భవన్‌లో నిజామా బాద్, కామారెడ్డి జిల్లా ప్రజాప్రతినిధులులతో సమావేశమైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం క్యాబినెట్ సబ్‌కమిటీ నివేదికను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అంద జేస్తామని తెలిపారు. సివిల్‌సప్లయ్ భవన్‌లో ఏర్పాటైన సమావేశంలో ఐటిశాఖ మంత్రి క్యాబినెట్‌సబ్‌కమిటీ మెంబర్ శ్రీధర్‌బాబు, ప్రభుత్వవిప్ లక్ష్మణ్, ప్రభుత్వ సలహాదారు పోచారంశ్రీనివాసరెడ్డి, మహ్మద్ షబ్బీర్‌అలీ, టిపిసిసి చీఫ్ ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడన, ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, లక్ష్మీకాంతరావు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకటన్, ప్రిన్సిపల్‌సెక్రటరీ సివల్‌సప్లయ్ డిఎస్‌చౌహాన్,డైర్టెర్ ప్రసాద్ తదితరులు పాల్గొని వరి ధాన్యం సేకరణ వివిధ సమస్యలపై చర్చించారు. క్యాబినెట్ సబ్‌కమిటీ నివేదికపై అక్టోబర్ 26న చర్చించి ఖరీప్ సీజన్ ధాన్యం సేకరణలో ఆ నిర్ణయాలు అమలు చేసేందుకు చర్యలు చేపడుతామని ఆయన తెలిపారు.బ్యాంకు గ్యారెంటీ, సెక్యూరిటి డిపాజిట్ మిల్లర్ల నుంచి తీసుకొనే అంశంపై డిప్యూటి ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క అధ్యయనంచేస్తున్నారని ఆయన తెలిపారు. సన్నబియ్యం నూకశాతం 10శాతంకు పెంచే అంశంపై కూడా అధ్యయనం చేస్తున్నామని తెలిపారు. ముప్పై ఎళ్ళుగా మిల్లింగ్ చార్జీలు పెంచలేదని రైసు మిల్లరునుంచి వస్తున్న డిమాండ్‌పై కూడా భట్టి విక్రమార్క అధ్యయనం చేయనున్నారని తెలిపారు. వరిధాన్యం ఆరిన తరువాత వచ్చే నష్టంపై కూడా అధ్యయనం చేశామని వీటికి శాస్త్రీయంగా ఒక పరిష్కారం కనుగొనే విధంగా క్యాబినెట్ సబ్‌కమిటీ పలు సార్లు సమావేశమై కసరత్తు చేసిందని ఉత్తమ్‌కుమార్ తెలిపారు.

తెలంగాణ వ్యాప్తంగా 60.73 లక్షల ఎకరాలలో వరిసాగుచేయగా 146.70 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి అవుతుందని అంచనావేశామని అందులో కేవలం 80లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే అమ్మకానికి మార్కెట్‌కు వస్తుందని ఆయన తెలిపారు. దీనిలో 50లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం సన్నరకాలు,30లక్షల మెట్రిక్ టన్నులు దొడ్డురకాలు ఉంటాయనితెలిపారు. ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత కార్యక్రమమైన ధాన్యంకు క్వింటాల్‌కు ఐదువందలు బోనస్ చెల్లిపంపు విషయంలో ఇప్పటికే ప్రాథమిక ఆదేశాలు జిల్లా యంత్రాం గంకు ఇచ్చామని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. సన్నాలకు దొడ్డు రకాలకు వేరువేరుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని 7248 కొనుగోలు కేంద్రాలకు అదనంగా 2539 పిపిసి తెరిచామని తెలిపారు.ధాన్యం రవాణాకు లారీలను తేమకొలిచే యంత్రాలను జనుప సంచులను, ఊక తొలగించే పరికరం డయల్ కాలిపర్స్ ఎలక్ట్రానిక్ తూకాలు ఆరబెట్టి మిషన్లు సమకూర్చినామని తెలిపారు. రాష్ట్రస్థాయి కమిటీ టెండర్ రేట్లు ఖరారు పెండింగ్‌లో ఉన్నా కొత్త కాంట్రాక్టర్లకు క్యాబినెట్ మీటింగ్ తరువాత అమలుచేసే రేట్లతోనే చెల్లింపు చేడుతామని తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కనీస వసతులు ఉంటాయని వరి కొనుగోళ్ళు ట్యాబ్‌లో ఎంట్రీ చేస్తారు. బుక్‌కీపింగ్ హామాలీలు ఇతర సిబ్బంది ఉంటారని తెలిపారు.జిల్లా కలెక్టర్ల నిరంతర పర్యవేక్షణచేస్తామని తెలిపారు. టోల్ ఫ్రీనెంబర్ పెట్టామని తెలిపారు. నల్లగొండలో కొనుగోళ్లు ప్రారంభమైనానయి 230 మందిరైతుల వద్ద మంగళవారం నాటికి 1440మె.ట వరిధాన్యం సేకరిచామని తెలిపారు. రూ.3.34కోట్ల విలువ కలిగిన ధాన్యం సేకరించామని తెలిపారు.

# తెలంగాణలో మరోసారి రోడ్డెక్కిన స్పెషల్ పోలీసు బెటాలియన్ల కుటుంబీకులు

### ఒక ప్రాంతంలో భర్తీ, సుదూర ప్రాంతాల్లో ఉద్యోగాలు...సాదాసీదా సమస్యలు కూడా అపరిష్కృతం

### బ్రిటీష్ కాలంనాటి చట్టాలు రద్దు చేయాలంటూ ఆందోళనకు దిగిన పోలీసు కుటుంబాలు

**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** తెలంగాణ పోలీసు శాఖలో ఎంతో కీలకమైన స్పెషల్ పోలీసు బెటాలియన్ల సిబ్బంది మరోసారి పోరుబాట ఎంచుకున్నారు. సిబ్బంది తరపున వారి కుటుంబీకులు రోడ్డెక్కి ఆందోళనకు దిగడం ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. వారం రోజుల వ్యవధిలో వరంగల్, నల్లగొండ జిల్లా లలో గల మామనూన్, అన్నెపర్తి బెటాలియన్ల సిబ్బంది కుటుంబీకులు తమ డిమాండ్ల సాధనకు రోడ్లపై ధర్నా చేయడం స్థానికంగా తీవ్ర సంచలనం రేపింది. ఈ ఘట నపై ఉన్నతాధికారులు తీవ్రంగా స్పందించి ఆరుగురిపై వేటు వేసినా పోరుబాట పట్టిన వారు తమ డిమాండ్ల సాధనకు వెనుకడుడు వేసేది లేదని చెప్పడం గమనార్హం. వీరి ఆందోళన ఇప్పటిది కాదు. దశాబ్దాలుగా అపరిష్కృతంగా వున్న సమస్యలను పరిష్కరించాలని ఇక్కడి సిబ్బంది కుటుంబీకుల డిమాండ్. ఉమ్మడి ఎపి హయాంలో 11 క్రితం అప్పట్లో ఎపిలోని పలు బెటాలియన్లలో ఇలాంటి ఆందోళన చెలరేగితే అధికారులు దిగివచ్చి కొన్ని డిమాండ్లను పరిష్కరించారు. అయితే తెలంగాణ ఏర్పాట య్యాక పోలీసు శాఖకు ఎనలేని ప్రాధాన్యత ఇచ్చిన సర్కారు స్పెషల్ పోలీసు బెటాలియన్ల సిబ్బంది సమస్యలను మరచిపోవడం గమనార్హం. 2013లో ఉమ్మడి ఎపి హయాంలో సిఎంగా కిరణ్ కుమార్ రెడ్డి వున్న సమయంలో ఎపిఎస్‌పి సిబ్బంది కుటుంబీకులు ఒక్కసారిగా రోడ్డెక్కడం ఎంతటి సంచలనం రేపిందో తెలిసిందే. అప్పట్లో ఎపిఎస్‌పిలో పనిచే స్తున్న కానిస్టేబుళ్ల నుంచి ఇన్‌స్పెక్టర్ల వరకు గల అధికారుల భార్యలు, పిల్లలు, తల్లిదండ్రులు తమ వారి కోసం ఆందోళన చేయడం అప్పట్లో దేశ వ్యాప్తంగా దుమారం రేపింది. క్రమశిక్షణ కలిగిన పోలీసు శాఖలో అందునా మరింత క్రమశిక్షణతో వుండే విభాగంగా పేరొందిన ఎపిఎస్‌పి సిబ్బంది తరపున వారి కుటుంబీకులు నిరసనలు చేబట్టడం అప్పట్లో ప్రభుత్వానికి కూడా ముచ్చెమటలు పట్టించాయి. ఇంతకు వీరి ఆందోళన ఎందుకు చేశారంటే...తమ వారిని సుదూరంగా ఉద్యోగాలు చేయిస్తున్నందుకు, నెలకు నాలుగైదు రోజులు కూడా కుటుంబంతో గడిపేందుకు అవకాశాలు ఇవ్వనందుకు, సెలవులు ఇవ్వనందుకు. ఇంత చిన్నపాటి సమస్యల కోసం స్పెషల్ పోలీ సుల కుటుంబీకులు ఆందోళన చేయడంపై అప్పటి సర్కారు స్పందించి వీటిని వెంటనే పరిష్కరించాలని కోరింది. దీనిపై అధ్యయనం చేసిన ఉన్నతాధికారులు స్పెషల్ పోలీసుల పరిస్థితి దుర్భరంగా వున్నాయని తేల్చడంతో పాటు వీటి పరిష్కారం కోసం సర్కారుకు ఒక నివేదిక ఇచ్చారు. అయితే ఈ నివేదిక ఉమ్మడి ఎపిలో అమలు కాకపోగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక కూడా కాగితాలకే పరిమితమవడం గమనార్హం. వాస్తవానికి స్పెషల్ పోలీసుల సమస్యలు ఈనాటివి కావు. వీటిని పరిష్క రించేందుకు ఇప్పటి వరకు ఏ అధికారి కూడా గట్టిగా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని చెప్పాలి. ఒకప్పుడు స్పెషల్ పోలీసు విభాగం కోసం వేరుగా భర్తీలు జరిగేవి. అయితే నేడు పోలీసు శాఖలోని అన్ని విభాగాలకు కలిపి భర్తీలు నిర్వహిస్తున్నారు. స్పెషల్ పోలీసు విభాగంలో ఎంపికైన కానిస్టేబుల్ లేదా ఎస్ఐ ఏదో ఒక బెటాలియన్‌కు కేటాయించబడతారు. ఆ బెటాలియన్ రాష్ట్రంలోని ఏదో ఒక జిల్లాలో వుంటుంది. రాష్ట్ర వ్యాప్తంగా స్పెషల్ పోలీసు విభాగానికి సంబంధించి పది బెటాలియన్లు వుండగా వీటన్నింటిలో కలిపి రమారమి పదివేల మంది సిబ్బంది వున్నారు.

# కరుడుగట్టిన నేరస్థుడు అయాబ్‌ఖాన్ అరెస్ట్

**హైదరాబాద్ (చార్మినార్),అక్టోబరు 23 ప్రభాతవార్త:** పలు కేసులతో సంబంధం ఉన్న కరుడు గట్టిన రౌడీ షీటర్ అయూబ్‌ఖాన్‌ను దక్షిణ మండలం పోలీసులు అరెస్ట్ చేసి కామాటిపుర పోలీసులకు అప్పగించారు.కామాటిపుర పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కమల్ కుమార్ కథనం ప్రకారం...పాతబస్తీ శాలిబడం పోలీస్ స్టేషన్ పరిధిలోని కుమ్మరివాడి ప్రాంతానికి చెందిన మహ్మద్ అయూబ్ ఖాన్ (54)పై 72 క్రిమినల్ కేసులు,14 హత్య కేసులు,14 హత్యాయత్నం కేసులతో పాటు ఆర్మ్ యాక్టులు కేసులు ఉన్నాయని ఇన్‌స్పెక్టర్ కమల్ కుమార్ తెలిపారు.కోర్టు అరెస్ట్ వారెంట్లు ఉన్నప్పటికి తప్పించుకు తిరుతున్న అయూబ్‌ఖాన్ కర్ణాటకలో ఉంటున్నాడు. ఓ కేసులో అయూబ్‌ఖాన్‌ను అదుపులోకి తీసుకున్న టాస్క్‌ఫోర్సు పోలీసులు కామాటిపుర పోలీసులకు అప్పగించారు.అయూబ్‌ఖాన్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని కామాటిపుర సిఐ కమల్ కుమార్ తెలిపారు.

# తెలంగాణలో రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తున్న రాహుల్‌గాంధీ: హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబరు23:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ద్వంద్వ విధానాలు,మోసపూరిత వైఖరి టిపిసిసి చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ వ్యాఖ్యలతో మరోసార రుజువైందని మాజీ మంత్రి,బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. రాహుల్‌గాంధీ దేశమంతా తిరిగి రాజ్యాంగ రక్షణ కోసం ప్రవచిస్తుంటే, తెలంగాణలో మాత్రం ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులు ప్రోత్సహించడం కాంగ్రెస్ పార్టీ రాహుల్‌గాంధీ ద్వంద ప్రమాణాలకు నిదర్శనం అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాల మేరకే ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నామని స్వయంగా రాష్ట్ర పిసిసి చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు.

# కొరియన్ స్పోర్ట్స్ వర్సిటీని సందర్శించిన రాష్ట్ర మంత్రుల బృందం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబరు23:** దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధుల బృందం పర్యటన మూడో రోజు కొనసాగింది. దక్షిణ కొరియాలో అత్యంత ప్రతిష్ఠాత్మక స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో ఒకటైన ఇంచియాన్ స్మార్ట్ సిటీని సందర్శించారు. సాంగ్డో ప్రాంతంలో దాదాపు 15 వందల ఎకరాల్లో పర్యావరణ అనుకూల విధానాలతో ఈ స్మార్ట్ సిటీని అభివృద్ధి చేస్తున్నారు. నగర పాలక సంస్థ డైరెక్టర్ యంగ్ జె సన్‌తో పాటు సభ్యులు, అక్కడి అధికారులతో సమావేశమయ్యారు. కమాండ్ సెంటర్ ద్వారా స్మార్ట్ సిటీల పర్యవేక్షణను బృందం పరిశీలించింది. ఇంచియాన్ అంతర్జాతీయ విమానాశ్రయానికి దగ్గరగా ఉండటం వల్ల ఈ ప్రాంతం ప్రపంచ వ్యాప్తంగా వ్యాపార, పర్యాటక హబ్‌గా మారింది. పర్యటనలో భాగంగా కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ యూనవర్సిటీని మంత్రులు, ఎమ్మెల్యే,అధికారులు సందర్శించారు. ఈ యూనివర్సిటీ సహకారంతో మన రాష్ట్రంలో యంగ్ ఇండియా వర్సిటీని ఏర్పాటు చేస్తున్నారు. ఒలింపిక్ సహా ఇతర ప్రతిష్ఠాత్మక టోర్నీల్లో దక్షిణ కొరియా సాధించే పతకాల్లో కొరియన్ స్పోర్ట్స్ వర్సిటీ వాటా దాదాపు 40 శాతం వరకు ఉంది. ఈ స్ఫూర్తితోనే మన రాష్ట్రంలోనూ క్రీడాకారులు పతకాలు సాధించేలా యంగ్ ఇండియా వర్సిటీలో శిక్షణ ఇచ్చేలా కొరియన్ స్పోర్ట్స్ వర్సిటీతో ఒప్పందం చేసుకున్నారు. ఈ క్రమంలో సియోల్‌లో ఉన్న ఆ వర్సిటీని సందర్శించి శిక్షణ కల్పిస్తున్నారన్నారు.



# రాష్ట్రంలో పెట్టుబడులకు కొరియా సంస్థల ఆసక్తి



**మంగళగిరి,అక్టోబర్ 23,ప్రభాతవార్త :** రాష్ట్రంలోపెట్టుబడుల ఆకర్షణ,ఉపాధి కల్పనే లక్ష్యంగా విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ ముందుకు సాగుతున్నారు.భారతదేశంలో ముఖ్యంగా ఏపిలో సీఎం చంద్రబాబు సమర్ధ నాయకత్వంపై విశ్వాసంతో రాష్ట్రంలోపెట్టుబడులు పెట్టేందుకు దక్షిణ కొరియా కి చెందని పలు సంస్థలు ఆసక్తి చూపిస్తున్నాయి.చెన్నై ్నలోని కొరియా కాన్సులేట్ జనరల్ కిమ్ చాంగ్ యున్‌తో పాటు కొరియాన ఎక్సిమ్ బ్యాంక్ ఈడిసిఎఫ్ ఆపరేషన్స్ డిపార్ట్‌మెంట్ 2 డైరెక్టర్ జనరల్ కెవిన్‌చోయ్,కెక్సిమ్ బ్యాంక్ ఎన్డీఆర్వో ముఖ్యప్రతినిధి జంగ్‌యవాన్ రియూ,కొరియా ఇంటర్నేషనల ్ కోఆపరేషన్స్ ఎజేన్సీ డైరెక్టర్ చాంగ్ వూ చాన్ బుధవార సచివాలయంలో మంత్రి నారా లోకేష్‌తో సమావేశమయ్యారు.పెట్టుబడులకు గల అవకాశాలపై చర్చించారు.రాష్ట్రంలోచేపడుతున్న పలు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు సహకారం అందిచేందుకు కిక్సిమ్ బ్యాంక్ సంసిద్ధ వ్యక్తం చేసంది.రాష్ట్రంలో పెట్టుబడులు అనుకూల వాతావరణం కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలు,అందిస్తున్న రాయితీలను ఈ సందర్భంగా ఎగ్జిమ్ బ్యాంక్ ప్రతినిధులకు మంత్రి నారా లోకేష్ వివరించారు.పరిశ్రమలకు త్వరితగతిన అనుమతులు మంజూరు కోసం ఈడిబిని పునరుద్ధరించామన్నారు.ఏపి అభివృద్ధిలో కోరియా సంస్థలు భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా కోరారు.

# పాఠశాలల అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

### కేంద్ర విద్యాశాఖ సహాయమంత్రి జయంత్ చౌదరిని కలిసిన మంత్రి నారా లోకేష్



**మంగళగిరి,అక్టోబర్ 23,ప్రభాతవార్త :** రాష్ట్రంలోని పాఠశాలల్లో కొత ్తగా అదనపు తరగతి గదులు నిర్మాణం,మౌలిక సదుపాయాల కల్పనకు రూ.6,762 కోట్లు మంజూరు చేయాల్సిందిగా విద్య,ఐటి,శాఖ మంత్రి నారా లోకేష్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఇటీవల న్యూఢిల్లీలోని కేంద్ర విద్యాశాఖ సహాయమంత్రి జయంత్ చౌదరిని కలిసిన మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలోని పాఠశాలలకు సంబంధించి పలు వినతిపత్రాలు సమర్పించారు.రా ష్ట్రంలోని 32,818పాఠశాలల్లో తరగతి గదుల మరమ్మతులు,టాయ్‌లెట్ల తాగునీటి వసతులకు రూ.4,141 కోట్లు,7579అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ.2621కోట్లు అవసరమని మొత ్తంగా పాఠశాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.6762కోట్లు మంజూరు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.మంత్రి లోకేష్ వినతులపై కేంద్రమంత్రి జయంత్ చౌదరి సానుకూలంగా స్పందిస్తూ..ఏపిలో సూ ్కళ్ళ అబివృద్ధికి పూర్తి సహాయ,సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

# వయనాడ్‌లో ప్రియాంక నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న సిఎం రేవంత్, డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబరు23:** కేరళ వెళ్లిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క బుధవారంనాడు వయనాడ్‌లో ప్రియాంకగాంధీ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారిద్దరు కేరళ పర్యటన ముగించుకుని తిరిగి హైదరాబాద్‌కు రాత్రి చేరుకున్నారు.

# రకరకాల వైద్య చికిత్సలు అందుబాటులో ఉండాలి

### త్వరలో వరంగల్ హాస్పిటల్స్ సందర్శన: మంత్రి దామోదర

**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త :** తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టీవీవీపీ) పరిధిలో ఉన్న జిల్లా, ఏరియా ఆసుపత్రుల్లో ఎక్కువ మంది రోగులు చికిత్స పొందుతున్నారనీ, అందుకు అనుగుణంగా అన్ని రకాల వైద్య చికిత్సలు అందుబాటులో ఉండాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా అన్నారు. భవిష్యత్ అవసరాలు, ఒపీ, ఐపీ, బెడ్ స్ట్రెంత్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రతిపాదనల్లో మార్పులు చేయాలని సూచించారు. ఈమేరకు టీవీవీపీ ఆసుపత్రుల పనితీరు, సెకండరీ హెల్త్ కేర్ డైరెక్టరేట్‌గా బలోపేతం చేయడానికి ఆస్కి రూపొందించిన ప్రతిపాదనలపై మంత్రి దామోదర ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్టు ఆధ్వర్యంలో హెల్త్ సెక్రటరీ క్రిస్టినా చొంగ్తు, టీజీఎంఎస్ఐడీసీ ఎండి హేమంత్, వివిపి కమిషనర్ డా.అజయ్‌కుమార్, అధికారులు శ్రీనివాస్, పద్మజ, ఆస్కి కన్సల్టెంట్స్ సుభోద్, వీరభద్రయ్య, శ్రీదేవి, అభిషేక్ తదితరులతో కలసి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. కాగా, హన్మకొండలోని కాకతీయ మెడికల్ కళాశాలతో పాటు దానికి అనుబంధంగా ఉన్న ఎంజిఎం, సీకేఎం, జీఎంహెచ్, టీబీ, కంటి దవాఖానాలపై మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు.



బుధవారం స్వదేశీ మేళాను ప్రారంభిస్తున్న గవర్నర్ జిష్ణుదేశ్ వర్మ

# స్వదేశీ అనేది స్వచ్ఛమైన భారతీయ ఆత్మతో కూడుకున్న యోజన

### తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

**హైదరాబాద్ (బేగంపేట), అక్టోబరు 23,ప్రభాతవార్త:** స్వదేశీ అనేది కేవలం ఆర్థిక పరమైన విధానం మాత్రమే కాదు.స్వదేశీ అనేది స్వచ్ఛమైన భారతీయ ఆత్మతో కూడుకున్న యోజన అని తెలంగాణా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు.స్వదేశీ జాగరణ్ మమంచ్ మరియూ స్వావలంబి భారత్ అభియాన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ పీపుల్స్ ప్లాజాలో బుధవారం నుంచి ఈ నెల 27వరకు నిర్వహిస్తున్న స్వదేశీ మేళా కార్యక్రమం బుధవారం ఘనంగా నప్రారంభం అయింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ రిబ్బన్ కట్ చేసి స్వదేశీ మేళా ను ప్రారంభించారు.ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ స్వదేశీ అనేది మన స్వయం సమృద్ధికి తద్వారా ఆత్మ నిర్భరతను అన్ని రంగాల్లో సాకారం చేసే అద్భుత తారక మంత్రమని అన్నారు. కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న స్వదేశీ జాగరణ్ మంచ్ మరియూ స్వావలంబీ భారత్ అభియాన్ నిర్వహకులను అభినందిస్తూ ,ఈ కార్యక్రమంలో భాగంగా స్టాల్స్ ఏర్పాటు చేసిన ప్రతి ఒక్కరికీ గవర్నర్ శుభాకాంక్షలు తెలియజేసారు. స్వదేశీ మేళా కార్యక్రమంలో భాగంగా బుధవారం నిర్వహించిన స్వదేశీ జాబ్ మేళాలో దాదాపు 16000మందికి పైగా పాల్గొనగా ఉద్యోగం సాధించిన 3000మందిలో కొందరికి గవర్నర్ చేతుల మీదుగా ఆఫర్ లెటర్లను అందించారు.దాదాపు 4500మంది రెండవ రౌండ్‌కి సెలక్ట్ అయ్యారు. ఈ కార్యక్రమంలో స్వదేశీ జాగరణ్ మంచ్ తెలంగాణా ప్రాంత కన్వీనర్ హరీష్ బాబు,గంగోత్రి డెవలపర్స్ ఛైర్మన్ మధురాంరెడ్డి,స్వావలంబి భారత్ అభియాన్ ప్రాంత కన్వీనర్ జి.రమేష్‌గౌడ్ ,స్వదేశీ మేళా కన్వీనర్ ఇంద్రసేన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# యూనివర్సిటీలను ఉన్నతంగా తీర్చిదిద్దాలి

### కొత్తగా నియమితులైన వీసీలతో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్తః తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలను ఉన్నతంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కొత్తగా నియమితులైన విశ్వవిద్యాలయాల ఉపకులపతులను ఆదేశించారు. యూనివర్సిటీలకి ఛాన్సలర్ హోదాలో.. కొత్తగా నియమితులైన 11 విశ్వవిద్యాలయాల ఉప కులపతులతో గవర్నర్ బుధవారం రాజ్‌భవన్‌లో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. యూనివర్సిటీల్లో నాణ్యమైన విద్యను అందిం చేలాగా.. ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని సూచిం చారు. ఉన్నత విద్యను ప్రోత్సహించే ఉద్దేశంతో ఉన్నారన్నారు.

# 'మేడమ్ టుస్సాడ్స్ ఆఫ్ ది ఫ్యూచర్ అవార్డు'


గ్లోబల్ రామ్‌చరణ్ మేడమ్ టుస్సాడ్స్ సింగపూర్‌లో మైనపుబొమ్మతో తన గ్లోబల్‌స్టార్‌డమ్‌ను చిరస్థాయిగా మార్చుకోబోతున్నారు. 2025 వేసవిలో రామ్‌చరణ్ మైనపు బొమ్మ ఆవిష్కరించనున్నారు. అబుదాబిలో జరిగిన స్టార్- స్టడెడ్ 2024 ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ అకాడమీ (ఐఐఎఫ్‌ఎ) అవార్డ్సులో ఈ ప్రకటన చేశారు. చలన చిత్ర రంగానికి ఆయన చేసిన విశేష మైన సేవలకు, ప్రపంచవ్యాప్త ఆకర్షణకు గుర్తింపుగా చరణ్ "మేడమ్ టుస్సాడ్స్ ఆఫ్ ది ఫ్యూచర్ అవార్డు"ను అందించారు. సింగపూర్‌లోని మేడమ్ టుస్సాడ్స్‌లో ప్రతిష్ఠాత్మకమైన సూపర్‌స్టార్ల లైనప్‌లో చేరటం నిజంగా గౌరవంగా భావిస్తున్నట్లు రామ్‌చరణ్ తెలిపారు. చిన్నప్పుడు, దిగ్గజ నటుల జీవితకాలపు వ్యక్తులను చూసి నేను ఆశ్చర్య పోయేవాడిని. ఏదో ఒక రోజు వారి మధ్యనేను కూడా ఉంటానని కలలో కూడా అనుకోలేదు. ఇది అద్భుతమైన అవకాశం. మేడమ్ టుస్సాడ్స్ ఇస్తున్న ఈ గుర్తింపుకు నాక్రాఫ్ట్ పట్ల కృతజ్ఞతతో ఉన్నాను అన్నారు. రామ్‌చరణ్ కటౌట్ కి ఒక ప్రత్యేకమైన టచ్ జోడిస్తూ, రామ్‌చరణ్ ప్రియమైన పెంపుడు జంతువు రైమ్ కూడా ఈ మైనపు బొమ్మలో కలిసి ఉండటం విశేషం. దీంతో క్వీన్ ఎలిజబెత్ 2 కాకుండా, వారితో పాటు ఒక పెంపుడు జంతువుతో కూడిన మైనపు బొమ్మ కలిగిన ఏకైక సెలబ్రిటీగా చెర్రీ నిలవబోతున్నారు. ఈ స్పెషల్ ఎక్స్‌పీరియన్స్‌లో రైమ్ నాతో చేరటం ఎంతోసంతోషంగాఉంది. నావ్యక్తిగత జీవితంతో ఎంతో ముడిపడి ఉన్న అంశం అని రామ్ చరణ్ పేర్కొన్నారు. 2017లో ప్రారంభమైన ఐఐఎఫ్‌ఎ, మేడమ్ టుస్సాడ్స్ సింగపూర్ మధ్య భాగస్వామ్యం ప్రపంచ వేదికపై భారతీయ సినిమా వేడుకలను ఒకచోట చేర్చి, అభిమానులను తమ అభిమాన తారలతో ప్రత్యేకమైన రీతిలో నిమగ్నమయ్యేలా కొనసాగిస్తోంది. "ఐఐఎఫ్‌ఎతో మా భాగస్వామ్యాన్ని కొనసాగించటం, మేడమ్ టుస్సాడ్స్ సింగపూర్‌లో ప్రతిష్ఠాత్మకమైన భారతీయ సినిమా దిగ్గజాల శ్రేణికి రామ్‌చరణ్‌ను స్వాగతి స్తున్నందుకు మేము సంతోషిస్తున్నాము" అని అన్నారు.




# 'రాజా సాబ్' లేటెస్ట్ అప్‌డేట్

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి రూపొందిస్తున్న క్రేజీ మూవీ రాజా సాబ్ నుంచి రెబల్ ఫ్యాన్స్ ఎదురుచూస్తున్న అప్‌డేట్ వచ్చేసింది. ప్రభాస్ పుట్టిన రోజు సందర్భంగా ఈ సినిమా నుంచి అప్‌డేట్ ఇస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. రాజా సాబ్ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌లో నిర్మాత టిజి విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. ప్రభాస్ ఇప్పటి వరకూ చేయని రొమాంటిక్ హారర్ జానర్‌లో రాజా సాబ్ సినిమాను దర్శకుడు మారుతి రూపొందిస్తుండడంతో ఈ సినిమా మీద అందరిలో క్యూరియాసిటీ ఏర్పడుతుంది. రాజా సాబ్ అప్‌డేట్ అనౌన్స్‌మెంట్ సందర్భంగా రిలీజ్ చేసిన పోస్టర్‌లో ప్రభాస్ అల్ట్రా స్టైలిష్‌గా కనిపిస్తున్నారు. రాజా సాబ్ సినిమాలో ప్రభాస్ లుక్, మేకోవర్ చాలాకొత్తగా ఉండబోతోంది. సూపర్ హిట్ సినిమాలతో టాలీవుడ్‌లో దూసుకెళ్తున్న ప్రెస్టీజియస్ బ్యానర్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ రాజా సాబ్ సినిమాను భారీ ప్రొడక్షన్ వాల్యూస్‌తో ఎక్కడా రాజీపడకుండా గ్రాండ్‌గా ప్రొడ్యూస్ చేస్తోంది. రాజా సాబ్ సినిమా తమ సంస్థలో ఒక బెంచ్ మార్క్ మూవీగా మిలిగి పోయేలా నిర్మిస్తోంది. రాజా సాబ్ పాన్ ఇండియా స్థాయిలో తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడ, హిందీలో వచ్చే యేడాది ఏప్రిల్ 10న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ప్రస్తుతం రాజా సాబ్ చిత్రీకరణ తుదిదశలో ఉంది. నటీనటులు: ప్రభాస్, నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ తదితరులు. టెక్నికల్ టీమ్: ఎడిటింగ్: కోట గిరి వెంకటేశ్వర రావు, సినిమాటోగ్రఫీ: కార్తీక్ పళని, మ్యూజిక్: తమన్, ఫైట్ మాస్టర్: రామ్ లక్ష్మణ్, కింగ్ సోలొమన్, వివిఎఫ్ ఎక్స్: ఆర్.సి.కమల్ కన్నన్, ప్రొడక్షన్: డిజైనర్:రాజీవన్, క్రియేటివ్ ప్రొడ్యూసర్: ఎస్‌కెఎన్, పిఆర్ఒ: జిఎస్‌కె మీడియా, వంశీ కాకా, కో ప్రొడ్యూసర్: వివేక్ కూచిభొట్ల, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: కృతి ప్రసాద్, ప్రొడ్యూసర్: టిజి విశ్వ ప్రసాద్, రచన, దర్శకత్వం: మారుతి.






# 'కాఫీ విత్ ఎ కిల్లర్' 'సోలో బాయ్' విడుదల

ప్రముఖ నిర్మాత సెవెన్ హిల్స్ సతీష్, తన పుట్టిన రోజు సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, గతంలో నేను తీసిన బట్టల రామస్వామి బయోపిక్, అందరి బంధువయా సినిమాలు నాకు మంచి పేరుని తీసుకొచ్చాయి. కొవిడ్ టైంలో కూడా బట్టల రామస్వామి బయోపిక్‌ని ప్రజలు ఆదరించారు. అలాగే రిలీజ్‌కి రెడీగా ఉన్న కాఫీ విత్ ఏ కిల్లర్, సోలో బాయ్ సినిమాలు మిమ్మల్ని త్వరలోనే అలరిస్తాయి. క్రైం థ్రిల్లర్‌గా రానున్న కాఫీ విత్ ఏ కిల్లర్ సినిమాని ఆర్పీ పట్నాయక్ డైరెక్ట్ చేసారు. జీరో టూ హీరో జోనర్‌లో సోలో బాయ్ సినిమా రెడీ అయింది అని తెలిపారు. అంతేకాకుండా కంటెంట్ ఉంటే, సినిమాని తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారు. నా గత సినిమాల మాదిరిగానే, డెఫినిట్‌గా ఈ రెండు సినిమాలు డిఫరెంట్ జోనర్స్‌లో చేసాము. సోలో బాయ్ సినిమా ద్వారా నవీన్ కుమార్ అనే కొత్త దర్శకుడిని పరిచయం చేస్తున్నాం. ఈ సినిమా కూడా ప్రేక్షకులని అలరిస్తుందని కోరుకుంటున్నాను అన్నారు సెవెన్ హిల్స్ సతీష్. సోలో బాయ్ సినిమా గురించి మాట్లాడుతూ, సినిమా విడుదల ప్లాన్ చేస్తుంటే మా హీరో గౌతమ్ కృష్ణకి బిగ్ బాస్ అవకాశం వచ్చింది. అతను మళ్లీ రాగానే, రిలీజ్ డేట్ అనౌన్స్ చేస్తాము. సెవెన్ హిల్స్ ప్రొడక్షన్స్‌పై సెవెన్ హిల్స్ సతీష్ కుమార్ నిర్మాతగా పి.నవీన్ కుమార్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. నటీనటులు: గౌతం కృష్ణ, శ్వేతా అవస్తి, రమ్య పసుపులేటి, పోసాని కృష్ణ మురళి, అనితా చౌదరి, షఫీ, ఆర్కే మామ, భద్రమ్, ఆనంద్ చక్రపాణి, సూర్య, ల్యాబ్ శరత్, అరుణ్ కుమార్, రజినీ వర్మ తదితరులు.



# 'పొట్టేల్' ప్రీ రిలీజ్ ఈవెంట్

యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల లీడ్ రోల్స్‌లో సాహిత్ మోత్ఖూరి డైరెక్ట్ చేస్తున్న రూరల్ యాక్షన్ డ్రామా పొట్టేల్. ఈ చిత్రంలో అజయ్ పవర్ ఫుల్ రోల్ పోషిస్తున్నారు. నిసా ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై నిశాంక్ రెడ్డి కుడితి, ప్రజ్ఞ సన్నిధి క్రియేషన్స్‌పై సురేష్ కుమార్ సడిగే ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్‌కు స్ట్రాంగ్ బజ్ క్రియేట్ చేశాయి. శేఖర్ చంద్ర అందించిన సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. పొట్టేల్ అక్టోబర్25న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ని నిర్వహించారు. సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా చీఫ్ గెస్ట్‌గా హాజరైన ఈ వేడుక చాలా గ్రాండ్‌గా జరిగింది. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో డైరెక్టర్ సందీప్‌రెడ్డి వంగా మాట్లాడుతూ, ఈ కథ విన్నాను. చిన్న కథ చేసుకున్నానని సాహిత్ చెప్పాడు. కథ విన్నాక, ఇది చిన్న కథ కాదు చాలా పెద్ద కథ అనిపించింది అన్నారు. హీరో యువ చంద్ర మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. సందీప్ అన్న మాకు టైమ్ ఇవ్వడం వెలకట్టలేనిది. ఇలాంటి సినిమాకి ఆయన ఇచ్చిన సపోర్ట్ ఎప్పుడు మర్చిపోలేం. మైత్రి మూవీ వారు ఈ సినిమాని రిలీజ్ చేయడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. యాక్టర్ అజయ్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. థిస్ ఫిలిం వెరీ క్లోజ్ టు మై హార్ట్. ఎందుకంటే విక్రమార్కుడు తర్వాత మళ్లీ అలాంటి ఇంపాక్ట్‌ఫుల్ క్యారెక్టర్ చేయగలుగుతానా లేదా అనిపించేది. థాంక్యూ సాహిత్ రైటింగ్ థిస్ రోల్. యూనిట్ అంతా తీవ్రమైన ఎండలో దాదాపు 60రోజులు ఒక విలేజ్‌లో షూట్ చేశారు. సినిమా కోసం చాలా కష్టపడ్డారు అన్నారు. హీరోయిన్ అనన్య నాగళ్ల మాట్లాడుతూ, సందీప్ సార్ థాంక్యూసో మంచ్ ఫర్ గ్రేసింగ్ థిస్ ఈవెంట్. ఒక్కసారి కాదు టూ టైమ్స్ వచ్చారు మా సినిమా కోసం. ఫరెవర్ గ్రేట్ ఫుల్ టు యు. ఒక చిన్న సినిమానే పెద్ద సినిమాగా తీసుకెళ్లడంలో సందీప్ సపోర్ట్ మాటల్లో చెప్పలేను అన్నారు. డైరెక్టర్ సాహిత్ మోత్ఖూరి మాట్లాడుతూ, సందీప్ అన్న థాంక్స్‌సోమచ్. నాకు ఇండస్ట్రీ లో ఎవరూ తెలియదు. ఏదైనా ఉంటే సందీప్ అన్నకి కాల్ చేస్తాను. తనకు ఎంతో వర్క్ ఉన్నప్పటికీ కూడా టైం తీసుకుని రావడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా ఇచ్చే ఎక్స్‌పీరియన్స్ ఏదైతే ఉంటుందో అది ఇంతకుముందు మీరు ఎక్కడ కూడా ఎక్స్‌పీరియన్స్ చేసి ఉండరు. అదైతే నేను కాన్ఫిడెంట్‌గా చెప్పగలను. చదువు కోవడానికి కచ్చితంగా స్టన్ అవుతారు. ఈ సినిమాలో యాక్ట్ చేసిన ప్రతి ఒక్కరికీ థాంక్యూ సో మచ్ అన్నారు. పెంచల్ దాస్ మాట్లాడుతూ, పొట్టేల్ అనే పేరే ఒక పవర్ అనిపించింది. ఇందులో ఒక పాట రాశాను. నన్నే పాడమన్నారు. పాడాను. శేఖర్ చంద్ర అద్భుతంగా స్వరపరిచారు. ఈ సినిమాలో చాలా అద్భుతమైన కాస్టింగ్ ఉంది అన్నారు. యాక్టర్ నోయల్ మాట్లాడుతూ, సాహిత్ ఈ సినిమాని చెప్పిందానికంటే 200 టైమ్స్ అద్భుతంగా తీశాడు. ఈ సినిమాలో ఒక్క షాట్‌లో ఉన్నా అది నా అదృ ష్టమే. ఇది మనస్ఫూర్తిగా చెబుతున్నాను. చాలా మంచి సినిమా చేశాను. ఈ సినిమాతో ఆర్టిస్ట్‌గా మళ్లీ పుట్టబోతున్నాను అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ శేఖర్ చంద్ర మాట్లాడుతూ, సందీప్‌కి థాంక్స్ సో మచ్. డైరెక్టర్ సాహిత్‌తో సవారీ అనే సినిమా చేశాను. అందులో పాటలు కూడా హిట్ అయ్యాయి. పొట్టేల్ కథ విన్నప్పుడు చాలా ఎమోషనల్‌గా అనిపించింది. ఈ సినిమా చేసినప్పుడు చాలా ఎంజాయ్ చేశాను. చాలా మంది పర్పస్‌తో తీసిన సినిమా ఇది అన్నారు. మైత్రి డిస్ట్రిబ్యూటర్ శశి మాట్లాడుతూ, అందరికీ ధన్యవాదాలు. పొట్టేల్ సినిమా అందర్నీ ఆలోచింపజేసే సినిమా అవుతుంది. అజయ్ నెక్స్ట్ లెవెల్ యాక్టింగ్ చేశారు అన్నారు.



# ఎంవై3 ఆర్ట్స్ మూవీ లండన్‌లో షూటింగ్ షురూ

ఐదు భాషలలో 34 చిత్రాలకు డిఒపిగా పనిచేసిన ప్రముఖ సినిమాటోగ్రాఫర్ ఆండ్రూ బాబు, అను ఇమ్మాన్యుయేల్, శివ కందుకూరి లీడ్ రోల్స్‌లో నటిస్తున్న మూవీతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. బిగ్‌మూవీ మేకర్స్ లిమిటెడ్, ఎంవై3 ఆర్ట్స్ బ్యానర్‌లపై లండన్ గణేష్, డా.ప్రవీణ్ రెడ్డి వూట్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సితార ఫిల్మ్స్ లిమిటెడ్ లైన్ ప్రొడక్షన్‌ని నిర్వహిస్తోంది. ఈ మూవీ ఎడ్జ్ ఆఫ్ ది సీట్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది. లండన్‌లో అద్భుతమైన లొకేషన్లలో చిత్రీకరిస్తున్న మూవీ స్పైన్ చిల్లింగ్ థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్‌ని అందించనుంది. కాగా, రియల్ సతీష్ స్టంట్ డైరెక్టర్. ఈ సినిమా షూటింగ్ ప్రస్తు తం లండన్‌లో జరుగుతోంది. త్వరలోనే ఈ సినిమా టైటిల్‌ను విడుదల చేయనున్నారు. నటీనటులు: అను ఇమ్మాన్యుయేల్, శివ కందుకూరి, వైవా హర్ష, వెన్నెల కిషోర్, ఎస్ నివాసిని, షకలక శంకర్, మహేంద్ర, రెడిన్ కింగ్స్లీ తదితరులు. సాంకేతిక సిబ్బంది: ఫిల్మ్ ప్రొడక్షన్ కంపెనీ: బిగ్ మూవీ మేకర్స్ లిమిటెడ్ అండ్ ఎంవై3 ఆర్ట్స్, నిర్మాతలు: లండన్ గణేష్ అండ్ డా.ప్రవీణ్ రెడ్డి వూట్ల, లైన్ ప్రొడక్షన్స్: సితార ఫిల్మ్స్ లిమిటెడ్, డైరెక్టర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ: ఆండ్రూ బాబు, సంగీతం: అనూప్ రూబెన్స్, ఎడిటర్: కోటగిరి వెంకటేశ్వరరావు, ఆర్ట్ డైరెక్టర్: డిఆర్‌కె కిరణ్, యాక్షన్ డైరెక్టర్: రియల్ సతీష్, సాహిత్యం: రామజోగయ్యశాస్త్రి, శ్రీమణి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: షాని సాల్మన్, పిఆర్ఒ: వంశీ-శేఖర్.



డైరెక్షన్‌తో పాటు టెక్నికల్ ఎక్సలెన్స్‌తో కూడుకున్న ఈ సినిమాకు ఆండ్రూ బాబు సినిమాటోగ్రఫీ కూడా నిర్వహిస్తున్నారు. అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తుండగా, కోటగిరి వెంకటేశ్వర రావు ఎడిటింగ్‌ను నిర్వహిస్తున్నారు. డిఆర్‌కె కిరణ్ ఆర్ట్ డైరెక్టర్

## రిలీజ్‌కు రెడీ 'వెనోమ్: ది లాస్ట్ డ్యాన్స్'



టామ్ హార్డీ నేతృత్వంలోని వెనోమ్ ఫ్రాంచైజీలోని మూడో చిత్రం మరో రెండు రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. సోనీ పిక్చర్స్, కొలంబియా పిక్చర్స్ సంయుక్త నిర్వహణలో వస్తున్న ఈ సినిమా టైటిల్ వెనోమ్: ది లాస్ట్ డ్యాన్స్. దర్శకుడు కెల్లీ మార్సెల్ నేతృత్వంలో హార్డీ, జూనో టెంపుల్, చివెటెల్ ఎజియోఫోర్ ఈ చిత్రంలో నటించారు. టామ్ హార్డీ 2018లో విడుదలైన మొదటి చిత్రంలో అతను పోషించిన మార్వెల్ బ్యాడ్ గై ఎడ్డీ బ్రాక్. వెనోమ్‌గా తన పాత్రను తిరిగి పోషించనున్నాడు. ఇటీవలే ఈ సినిమాకు సంబంధించిన ప్రీమియర్లు నిర్వహించారు. వాటికి ప్రేక్షకుల నుండి విశేష స్పందన రావటంతో చిత్ర యూనిట్ ఉత్సాహంగా ఉన్నారు. ఈ మూడవ భాగం ఐమ్యాక్స్, పల్స్‌లలో ప్రదర్శించబడుతుంది. కేవలం యాక్షన్ అంశాలు మాత్రమేకాకుండా, ఈ సినిమా ఎమోషనల్‌గా కూడా అందరినీ ఎంతగానో ఆకట్టుకుంటుందనితెలిసింది. వెనోమ్ ఫ్రాంచైజీలో ఈ మూడో చిత్రం ఇప్పటి దాకా వచ్చిన అన్నిసినిమాల కన్నా బెటర్‌గా ఉండబోతుందని ప్రీమియర్స్ టాక్.

# త్వరలో 'భద్రం బి కేర్‌ఫుల్ బ్రదరు'

దర్శక సంచలనం మారుతి దర్శకత్వ పర్యవేక్షణలో తెరకెక్కి చెప్పుకోదగ్గ విజయం సాధించిన 'భద్రం బి కేర్‌ఫుల్ బ్రదరు' చిత్రంతో హీరోగా పరిచయమైన యువ కథానాయకుడు "రాజ్ దాసిరెడ్డి" త్వరలో ఓ యాక్షన్ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సన్నాహాలు చేసుకుంటున్నాడు. అమెరికా, ఊటీ, హైదరాబాద్, వైజాగ్ తదితర ప్రదేశాల్లో రూపొందే ఈ ఔట్ అండ్ ఔట్ యాక్షన్ కథా చిత్రం కోసం దాసిరెడ్డి అమెరికాలో యాక్షన్‌కు సంబంధించిన పలు అంశాల్లో ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నాడు! 'భద్రం బి కేర్‌ఫుల్ బ్రదరు' సినిమా తర్వాత రాజ్ దాసిరెడ్డికి తెలుగులో పలు ఆఫర్స్ వచ్చినప్పటికీ, అదే సమయంలో ఓ హాలీవుడ్ ప్రాజెక్ట్‌లో నటించే అవకాశం రావటంతో అక్కడికి వెళ్లాడు. అయితే అనివార్య కారణాల వల్ల ఆ ప్రాజెక్ట్ అసాధారణ రీతిలో ఆలస్యమవుతుండటంతో ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు రాజ్ దాసిరెడ్డి! ప్రస్తుతం ప్రి ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలోనే అధికారికంగా వెల్లడి కానున్నాయి.



# 'సంతాన ప్రాప్తిరస్తు' ఫస్ట్ లుక్

విక్రాంత్, చాందిని చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా సంతాన ప్రాప్తిరస్తు. ఈ చిత్రాన్ని మధుర ఎంటర్‌టైన్‌మెంట్, నిర్వి, ఆర్ట్స్ బ్యానర్‌పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఎబిసిడి మూవీ, అహ నా పెళ్లంట వెబ్ సిరీస్‌లను తెరకెక్కించిన యంగ్ డైరెక్టర్ సంజీవ్ రెడ్డి ఈ సినిమాను డైరెక్ట్ చేస్తున్నారు. ఆయన రీసెంట్‌గా మెగాస్టార్ చిరంజీవితో తెలంగాణ ప్రభుత్వానికి చెందిన యాంటీ డ్రగ్స్ యాడ్‌ను రూపొందించి ప్రశంసలు అందుకున్నారు. వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, ఏక్ మినీ కథ, ఎక్స్‌ప్రెస్ రాజా వంటి సూపర్ హిట్ సినిమాలకు స్క్రీన్ ప్లే అందించిన రచయిత షేక్‌దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే రాస్తున్నారు. మ్యూజికల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా రూపొందుతోంది. హీరోయిన్ చాందిని చౌదరి పుట్టిన రోజు సందర్భంగా ఆమె క్యారెక్టర్ ఫస్ట్‌లుక్‌పోస్టర్‌ను రిలీజ్ చేశారు. సంతాన ప్రాప్తిరస్తు సినిమాలో చాందినీ చౌదరి కల్యాణి ఓరుగంటి అనే పాత్రలో నటిస్తోంది. ప్రభుత్వ ఉద్యోగి తన జీవిత భాగస్వామిగా కావాలని, సాఫ్ట్‌వేర్ ప్రొఫెషనల్స్ వద్దని ఆమె కోరుకుంటున్నట్లు పోస్టర్ ద్వారా రివీల్‌చేశారు. ప్రస్తుతం చాలా మంది ఎదుర్కొంటున్న సమస్యసంతానలేమి. ఆ సమస్యను సంతాన ప్రాప్తిరస్తు సినిమాలో వినోదాత్మకంగా చూపించబోతున్నారు. ప్రస్తుతం ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ జరుపుకుంటోంది. నటీనటులు: విక్రాంత్, చాందినీ చౌదరి, వెన్నెల కిషోర్, శ్రీలక్ష్మి, అభినవ్ గోమటం, మురళీ ధర్ గౌడ్, హర్ష వర్ధన్, బిందుచంద్రమౌళి, జీవన్ కుమార్, తాగుబోతురమేష్, అభయ్ బేతి గంటి, అనిల్ గిలా, కిరీటి, సద్దాం, తదితరులు.



# 'మట్కా' సెకండ్ సింగిల్ రిలీజ్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ మట్కా రిలీజ్‌కు రెడీగా ఉంది. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి నిర్మిస్తున్న ఈ చిత్రానికి కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ప్రచార కార్యక్రమాలు కూడా జోరందుకున్నాయి. టీజర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఫస్ట్ సింగిల్ లే లే రాజా చార్ట్ బస్టర్ హిట్ అయ్యిం ది. మేకర్స్ సెకండ్ అప్ డేట్ ఇచ్చారు. మట్కా సెకండ్ సింగిల్ తస్సాదియ్యా అక్టోబర్ 24న రిలీజ్ కానుంది. వరుణ్ తేజ్ రెట్రో అవతార్‌లో కనిపించిన సాంగ్ ఎనౌన్స్‌మెంట్ పోస్టర్ అదిరిపోయింది. ఈ చిత్రంలో మీనాక్షిచౌదరి, నోరా ఫతేహి హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. నవీన్ చంద్ర, సలోని, అజయ్ ఘోష్, కన్నడ కిషోర్, రవీంద్ర విజయ్, పి రవి శంకర్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం జివి ప్రకాష్ కుమార్ అందించగా, ఎ కిషోర్ కుమార్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటర్. నవంబర్ 14న సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. తారాగణం: వరుణ్ తేజ్, నోరా ఫతేహి, మీనాక్షి చౌదరి, నవీన్ చంద్ర, సలోని, అజయ్ ఘోష్, కన్నడ కిషోర్, రవీంద్ర విజయ్, పి రవి శంకర్, తదితరులు. సాంకేతిక సిబ్బంది: కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: కరుణ్ కుమార్, నిర్మాతలు: డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి, బ్యానర్లు: వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్, సంగీతం: జివి ప్రకాష్ కుమార్, డిఓపి: ఎ కిషోర్ కుమార్, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్ ఆర్, సిఇఒ: ఇవివి సతీష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఆర్కే జానా, ప్రశాంత్ మండవ, సాగర్, కాస్ట్యూమ్స్: కిలారి లక్ష్మి, పిఆర్వో: వంశీ-శేఖర్, మార్కెటింగ్: హ్యాష్‌ట్యాగ్ మీడియా.



## సమానత్వం కోసం పోరాడుతూ..

లోన్ తీసుకుంటారా? పది నిమిషాల్లో ప్రాసెస్ పూర్తవుతుంది.. ఇలాంటి కాల్స్ చాలామందికి వస్తుంటాయి కదూ! చాలావరకూ 'వద్దు' అని చెప్పడమో సమాధానం ఇవ్వకుండా పెట్టేయడమో చేస్తుంటాం. ఎప్పుడైనా సరదాగా కావాలి. ఏమేం సర్టిఫికెట్లు కావాలి అని అడిగి చూడండి. మీరు అమ్మాయైతే కచ్చితంగా ఎవరైనా ఒకబ్బాయి గ్యారెంటీ లేకుండా లోను రాదంటోంది సిమ్రన్ సైనాని.



ఈమెది ముంబయి. 'కర్ల్ కేర్' అనే బ్యూటీ ఉత్పత్తుల సంస్థని సమర్థంగా నిర్వహించడమే కాదు లాభాల్లో నడిపిస్తోంది. ఇటీవల లోన్ అవసరమై ఓ డిజిటల్ లెండింగ్ సంస్థను సంప్రదించినప్పుడు ఆమెకు ఎదురైంది అనుభవం. 'అరె.. లోనన్నాక ఎవరినైనా గ్యారెంటీ అడుగుతారు. అందులో తప్పేముంది అన్న సందేహమొచ్చిందా? ఇక్కడ గ్యారెంటీ అడగడం కాదు.. కేవలం మగవాళ్లే కావాలని అడిగారు. అదీ వాళ్ల వయసు 55కి మించకూడదు. సిమ్రన్ వాళ్ల నాన్నకి 62 ఏళ్లు. అన్నదమ్ములు లేరు. దీంతో వ్యాపారంలో నిలదొక్కుకున్న తన స్నేహితురాలిది ఇస్తానందామె. కానీ ఆ సంస్థ తప్పకుండా మగవారే అయ్యుండాలి అనడంతో తనకు కోపమొచ్చింది. ఇది 2024..లోను విషయంలోనూ అమ్మాయిలు సమానత్వం కోసం పోరాడాల్సి వస్తోందంటూ సంస్థతో జరిపిన సంభాషణనంతా లింక్డిన్‌లో పంచుకుంది. అది చూసిన ఎంతోమంది మహిళలు మాకూ ఈ అనుభవం ఎదురైంది. క్రెడిట్ స్కోర్ ఉన్నా మగవారి గ్యారెంటీ లేదని తిరస్కరించారు. అంటూ కామెంట్లు పెడుతున్నారు. అరె అమ్మాయిలైతే సమయానికి డబ్బులు చెల్లిస్తారు అంటారే! వాళ్లకే ఈ పరిస్థితా? 19వ శతాబ్దం మొదట్లో సమానత్వం కోసం పోరాడారు అనుకున్నా. ఇప్పటికీ పోరాడుతున్నారన్న మాట అని మగవాళ్లూ ఆమెకు మద్దతు తెలుపుతున్నారు. ఇదిప్పుడు సోషల్‌మీడియాలో వైరల్ అవ్వడమే కాదు.. లోన్లు పొందడంలో అసమానతలకు నిదర్శనమంటూ చర్చకీ దారితీసింది.

## నేటి విద్యార్థులకు స్ఫూర్తి నిస్తూ..

సెలవుల్లోనూ పుస్తకాలతో దోస్తీ చేసే ఆమెను.. పుస్తకాల పురుగు అనేవారు చిన్నప్పుడు లక్షణంగా చదువు కున్న లక్ష్మి.., పెద్దయ్యాక చదువుల దేవత సరస్వతికి ప్రతిరూపంగా మారారు. దేశంలోనే ప్రతిష్ఠాత్మకమైన ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ (ఇఫ్లూ)కి ప్రస్తుతం వైస్ ఛాన్స్‌లర్‌గా ఉన్నారు ప్రొఫెసర్ హరిబండి లక్ష్మి.నేటి విద్యార్థులకు స్ఫూర్తినిచ్చే ఆ ప్రయాణం ఆమె ప్రయాణం గూర్చి తెలుసుకుందాం.


మాది కృష్ణా జిల్లా నందిగామ దగ్గర్లోని శనగపాడు. రైతు కుటుంబం. 1950ల్లో నాన్న ఎస్.ఎస్.ఎల్.సి పూర్తిచేశారు. ఉద్యోగం చేస్తానంటే పెద్ద కొడుకుగా.. కుటుంబ బాధ్యత తీసుకోవాలి అన్నారట తాతయ్య. బాబాయిల్లో ఒకరు డాక్టర్. మరొకరు ఇంజినీర్ అలయ్యారు ఉద్యోగం చేయలేదనే అసంతృప్తి నాన్నకు ఉండేది. పిల్లల్ని అయినా బాగా చదివించాలనుకున్నారు. ఆరో తరగతికి నందిగామలో చేరాను. కాలువగట్లూ, పంటపొలాల మీదుగా ఊరి నుంచి నందిగామకు రానూపోనూ పది మైళ్లు. మధ్యలో ఒక కాలువ. వర్షాకాలంలో దాన్ని దాటేటప్పుడు కొన్నిసార్లు బట్టలు తడిచిపోయేవి. నాన్న మరో జత పట్టుకొని నాతోపాటు వచ్చేవారు. చెట్టుచాటున మార్చుకుని స్కూల్‌కి వెళ్లేదాన్ని. ఒక్కరోజైనా బడి మానేదాన్ని కాదు. సెలవుల్లోనూ చదువుతుంటే పుస్తకాల పురుగు అనేవారు.

**పెళ్లి తర్వాతా చదువు ఆపలేదు.....** ఇంటర్ వరకూ నందిగామలోనే చదువుకున్నా. నన్ను డాక్టర్‌గా చూడాలని నాన్న కోరిక. మొదటి ప్రయత్నంలో మెడిసిన్‌లో సీటు రాకపోయేసరికి బిఎస్సీలో చేరాను. డిగ్రీ ఫస్టియర్‌లో పెళ్లి అయ్యింది. మావారు వి.వెంకయ్యది మాపక్క ఊరు చందాపురం. ఆంధ్రా యూనివర్సిటీలో ఎం.కామ్. గోల్డ్ మెడలిస్ట్. ఉస్మానియాలో లెక్చరర్‌గా చేస్తూ పిహెచ్‌డి చేసేవారు. చదువుకు ఆటంకం ఉండదని చెప్పి పెళ్లికి ఒప్పించారు. సెకండ్ ఇయర్‌కి హైదరాబాద్‌లోని రెడ్డి విమెన్స్ కాలేజీకి మారాను. ఊరి బడిలో మా హెచ్.ఎం.తోపాటు వాళ్ల భార్య కూడా వచ్చి ఇంగ్లీష్ నేర్పేవారు. అలా చిన్నప్పుడే ఇంగ్లీష్‌లో మంచి పునాది పడింది. తర్వాతా ఇష్టంగా చదివేదాన్ని. ఆంధ్రా యూనివర్సిటీ నుంచి ఎం.ఎ ఇంగ్లీష్ చేశాను. 1984లో హైదరాబాద్‌లోని ఇఫ్లూ (అప్పుడు సీఫెల్) నుంచి పిజి డిప్లొమా ఇన్ టీచింగ్ ఇంగ్లీష్. ఎం.లిట్, ఆపై ట్రాన్స్‌లేషన్ స్టడీస్‌లో పిహెచ్‌డి చేశా. జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ వచ్చింది కూడా. అనువాద ప్రక్రియలో సమస్యల్ని తెలుసుకోవడానికి విపుల మాస పత్రిక కోసం కొన్ని కథల్ని ఇంగ్లీష్ నుంచి తెలుగులోకి అనువదించాను. పిహెచ్‌డి తర్వాత లింగ్విస్టిక్స్‌లో పిజి చేశా. పెళ్లయ్యాకా 15 ఏళ్ల విద్యార్థిగానే ఉన్నా. గ్రామీణ నేపథ్యమే పట్టుదలతో కష్టపడి చదివేలా చేసింది. 1995లో ఇఫ్లూలోనే అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా చేశాను . ఓ వైపు పాఠాలు చెబుతూనే.. మరోవైపు అనేక కథల్ని తెలుగు నుంచి ఇంగ్లీష్‌లోకి ఇంగ్లీష్ నుంచి తెలుగులోకి అనువదించా. తెలుగులో కొన్నిన కథలూ రాశా. ఈనాడు చదువు పేజీలో అయిదేళ్లు కాలమ్ నిర్వహించా. క్యాంపస్‌కి వచ్చి, తిరిగి వెళ్లేంతవరకూ నా దృష్టి పనిమీదే ఉంటుంది. మా డిపార్ట్‌మెంట్‌కు అత్యధిక కాలం హెచ్‌ఓడిగా ఉన్నా. 2020లో సీనియర్ ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందా. తర్వాత వీసీగా అరుదైన గౌరవం దక్కింది. సెప్టెంబరులో బాధ్యతలు తీసుకున్నా. మేలో రిటైర్మెంట్. ఇఫ్లూలో ప్రతి ఒక్కరూ, ప్రతి అంగుళం తెలుసు. యూనివర్సిటీ ఉన్నతికి సమష్టిగా కృషిచేస్తున్నాం.



**తాతయ్య మార్గనిర్దేశం..** నా వ్యక్తిత్వ నిర్మాణంలో, జీవన యానంలో తాతయ్య వీరభద్రయ్య, నాన్న శేషగిరిరావు, అమ్మ వెంకట్రావమ్మ పాత్ర ఉంది. తాతయ్య గ్రామ పెద్ద. కష్టమైన పంచాయితీలూ తీర్చేవారు. మాకూ ఎన్నో మంచి మాటలు చెప్పేవారు. వాటిని పాటించడంవల్లనే మేం (అన్నయ్య, తమ్ముడు-ప్రభుత్వ ఉద్యోగులే) ఈ స్థాయికి చేరుకోగలిగాం. నాన్న అకాల మరణంతో అమ్మ నాతోపాటే ఉండేది. నా కెరియర్‌కి ఆటంకం లేకుండా పిల్లల బాగోగులు చూసుకునేది. మావారు కృష్ణా యూనివర్సిటీకి విసిగా చేశారు. నా ఎదుగుదలలో ఆయన ప్రోత్సహమూ ఉంది. అమ్మాయి శశిప్రియ, అబ్బాయి సందీప్‌తేజ్ అమెరికాలో ఉద్యోగాలు చేస్తున్నారు. ఇఫ్లూకి దేశవిదేశాలకు చెందిన విద్యార్థులు వస్తారు. వాళ్లకు పాఠాలు చెప్పడమే కాదు, వాళ్ల నుంచీ ఎన్నో నేర్చుకుంటాం. వారితో ఉండటంతో మేమూ ఇప్పటికీ యవ్వనంలో ఉన్నట్లే అనిపిస్తుంది.

## కళ తెచ్చే ముక్కు పుడక









పండగ రోజు ముఖంలో కళ కనిపించాలంటే..పట్టు దుస్తులే కాదు, నిండుగా నగలూ వేసుకోవాలి. అలాంటప్పుడు ముక్కుపుడక లేకపోతే ఎలా? ఆధ్యాత్మిక శోభనూ, అందాన్నీ తెచ్చిపెట్టే దీన్ని కచ్చితంగా ధరించాల్సిందే. అమ్మ, అమ్మమ్మల తరంలో దీన్ని ధరించడం సంప్రదాయమనేవారు. కాలం తిరిగే సరికి దీన్నే ఫ్యాషన్‌గానూ భావిస్తున్నారు. మరి వారిని మెప్పించాలంటే.. అవి కాస్త ఆధునికంగానూ కనిపించాలి. అందుకోసమేనయా డిజైన్లు ఎన్నో తీసుకొచ్చారు డిజైనర్లు. బంగారంతో చేసిన దిద్దుల్లానే కాదు, పచ్చలు, పూసలు, ముత్యాలు వంటి వాటినిపొదిగిన రకాలెన్నో వచ్చేశాయి. ప్రాంతాలతో సంబంధం లేకుండా అన్ని శైలుల్నీ ఇముడ్చుకుని అదరగొట్టేస్తున్నాయి. అలాంటివే ఈ నాసికాభరణాలన్నీ. మీరూ చూసేయండి.













## లైమ్ సిరప్ కేక్




కావల్సినవి : మైదా-200గ్రా, బేకింగ్‌సోడా-చెంచా, బాదంపొడి-100గ్రా, పంచదారపొడి-కప్పున్నర, బటర్-రెండు చెంచాలు, గుడ్లు-రెండు, పాలు-అరకప్పు, కివిపండ్ల తురుము-నాలుగు చెంచాలు(అనాస లేదా స్ట్రాబెర్రీలని ప్రత్యామ్నాయంగా వాడుకోవచ్చు), నిమ్మ రసం-అరకప్పు తీసిపెట్టుకోవాలి), నిమ్మ చెక్కపైన పొట్టు సన్నగా తరిగి ఉంచాలి.

**తయారీ :** ముందుగా అవెన్‌ని 180 డిగ్రీల దగ్గర వేడి చేసుకుని.. కప్‌కేకులు తయారు చేసుకునే పాన్‌కి నెయ్యి రాసి ఉంచు కోవాలి. ఒక పాత్రలో సగం చక్కెరపొడి, బాదంపొడి, మైదా వేసి కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని కప్‌కేకుల పాన్‌లో నింపి ఇరవైనిమిషాల పాటు బేక్ చేసుకోవాలి. ఇప్పుడు నిమ్మచెక్కు, నిమ్మరసం, పంచదార ఒక పాత్రలో వేసి పాకం పట్టుకుని చల్లారనివ్వాలి. టూత్‌పిక్‌తో కప్‌కేకులపై రంధ్రాలు చేసుకుని సిరప్‌ని వేసుకోవాలి.

### చెలి చిట్కా

- సబ్జా ఆకు పిండి రసము తీసి చెవిలో పోసిన చెవినొప్పి మాయమవును.
- మామిడి ఆకుల నుండి తీసిన పసరు కొద్దిగా వేడిచేసి చెవిలో వేసుకుంటే చెవిపోటు తగ్గుతుంది.
- వేపాకు మరిగించిన నీటితో తలస్నానం చేస్తే జుత్తు ఉడడంతగ్గి నల్లగా బారుగా పెరుగుతుంది.


## మందుల భయం, చికిత్సతో నయం



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

ప్రశ్న: మా అమ్మాయి మందుల వేసుకోవాలంటే భయపడుతోంది. బలవంతంగా మందు బిళ్లలు మింగిస్తే ఆందోళన చెందుతోంది. మందులు వేసుకున్న కొద్ది సేపటికి తలనొప్పి రావడం, ఛాతీలో నొప్పి అనిపించడం జరుగుతోంది. ఒక్కోసారి విపరీతంగా చెమటపడుతోంది. రెండు మూడుసార్లు కళ్లు తిరిగి పడిపోయింది. గత ఏడాది నుంచి ఆమె డిప్రెషన్‌తో బాధపడుతున్నది. బిటెక్ చదివి సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నది. వయస్సు **26** ఏళ్ళు. రెండేళ్ల క్రితం పెళ్లయింది. ఏడాది క్రితం ఒక పాపకు జన్మనిచ్చింది. పాపపుట్టినప్పటి నుంచి కొంత దిగులుగా కనిపిస్తోంది. అర్థం లేని ఆలోచనలతో తనలో తాను బాధపడుతున్నది. తాను దురదృష్టవంతురాలినని, కాబట్టే ఆడపిల్ల పుట్టిందని అంటోంది. ఆడపిల్ల కన్నందుకు తన భర్త తనను వదిలేసి వేరే పెళ్లి చేసుకుంటాడని అనుమానిస్తోంది. ఒక్కోసారి తాను ఎక్కువ రోజులు బ్రతకనని చెప్పి ఏడుస్తుంది. బిడ్డపట్ల కూడ కోపం, చిరాకు ప్రదర్శిస్తున్నది. దీనితో సైకియాట్రిస్టుకు చూపించాము. ఆయన అన్ని పరీక్షలు చేసి ఆమె పోస్ట్‌నేటల్ డిప్రెషన్‌తో బాధపడుతున్నదని చెప్పారు. కొన్నాళ్ళు మందులు వాడితే తగ్గిపోతుందని వివరించారు. అయితే రెండు మూడు రోజులు కూడ ఆమె సక్రమంగా మందులు వాడలేదు. ఆ మాత్రలు వేసుకుంటే నిద్ర ఎక్కువగా వస్తోందని, తలనొప్పి, వికారం వాంతి అయ్యే భావన కలుగుతున్నదని తెలిపింది. సైకియాట్రి మందులు వాడితే అనవసరంగా బరువు పెరుగుతానని అనుమానిస్తోంది. అవన్నీ అపోహలే అని మేము ఎంత చెప్పినా వినిపించుకోవడం లేదు. ఆడపిల్ల పుట్టినందుకు తమకు ఎలాంటి బాధ లేదని భర్త, అత్త మామ అనునయించి చెప్పినా నమ్మడం లేదు. మాత్రలు వేసుకోకపోతే రుగ్మత మరింత తీవ్రమవుతుందని చెప్పి బలవంతం చేసి మింగిస్తే ఆందోళన చెంది, లేని పోని నొప్పులు వస్తున్నట్టు నమ్మించే ప్రయత్నం చేస్తోంది. ఈ విష యం డాక్టరుకు చెపితే సైకాలజిస్టు ద్వారా కౌన్సెలింగ్ ఇప్పించమని సలహా ఇచ్చారు. మేము ఎంత చెపినా వినని ఆమె సైకాలజిస్టు మాటలకు మారుతుందా? దీనిపై అవగాహన కల్పించగలరు.

**- ఒక సోదరి, గుంటూరు.**




**జవాబు :** అమ్మా సైకియాట్రిస్టు చెప్పినట్టు మీ కూతురు పోస్ట్ నేటల్ డిప్రెషన్‌తో బాధపడుతోంది. అలాగే ఆమెలో ఫార్మా కోఫోబియా లక్షణాలు కనిపిస్తున్నాయి. అంటే ప్రసవానంతర డిప్రెషన్‌తో పాటు మందులపట్ల ఫోబియా పెంచుకున్నది. ఫోబియా, భయం, ఆందోళన తదితర సమస్యలను కౌన్సెలింగ్‌తో తగ్గించవచ్చు. సమస్య తీవ్రంగా ఉన్నప్పుడు మందులు వాడుతూ, కౌన్సెలింగ్ నయం అవు తుంది. కౌన్సెలింగ్ అంటే మాటలు చెప్పడం మాత్రమే కాదు. అందులో కొన్ని థెరపి పద్ధతులను అనుసరిస్తారు. అంటేమాటల చికిత్సగా భావించాలి. సమస్య ఉన్న వ్యక్తి వ్యక్తిత్వం, భావాలు, అనుభవాలు నమ్మకాలు, విశ్వాసాలను అర్థం చేసుకుని అందులోని అపోహలను తొలగించే ప్రయత్నం చేస్తారు. దీని కోసం కాగ్నెటివ్ బిహేవియర్ థెరపి, ఎక్స్‌పోజర్ మరియు రెస్పాన్స్ ప్రివెన్షన్ థెరపి. కోపింగ్ స్ట్రాటజీ, హిప్నోథెరపి లాంటి పద్ధతులను అనుసరిస్తారు. మన సమాజంలో 10 శాతం మంది ఇంజక్షన్ వేసుకోవలంటే భయపడు తుంటారు. చాల మందికి మందుల పట్ల అపోహలు ఉంటాయి. అయితే వారిలో భయం, ఆందోళన, అనుమానం అపోహలు తగ్గించి అవగాహన పెంచితే సమస్య తగ్గుతుంది సరైన చికిత్సతో మందుల భయాన్ని నయం చేయవచ్చు. కాబట్టి ఆమెకు తక్షణం కౌన్సెలింగ్ చేయించండి. మందుల వల్ల కొన్ని సైడ్ ఎఫెక్ట్స్ ఉన్న మాట వాస్తవమే అయినప్పటికి డాక్టర్లు తగిన సహాయం అందిస్తారు.

వ్యథ

## జుట్టు ఆరోగ్యానికి..

ఒత్తైన, నల్లని కురులు కావాలని అందరూ కోరుకుంటారు. ఇందుకోసం వివిధ రకాల కేశ సంబంధిత ఉత్పత్తులను వాడుతుంటారు. మరోవైపు ఇంటి చిట్కాలూ పాటిస్తుంటారు. ఇన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. ఆహారం విషయంలో మాత్రం నిర్లక్ష్యం చేస్తుంటారు. ఈ నిర్లక్ష్యమే కురుల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని చెబుతున్నారు సౌందర్య నిపుణులు. ఈ క్రమంలో జుట్టు ఆరోగ్యాన్ని పెంపొందించే కొన్ని పదార్థాల గురించి తెలుసుకుందాం..



బెర్రీ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇందులోని విటమిన్ 'సి' కొలాజెన్ ఉత్పత్తికి, శరీరం ఐరన్‌ను గ్రహించడానికితోడ్పడుతుంది. ఫలితంగా జుట్టు ఒత్తుగా పెరుగుతుంది.



- ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉండే చేపలు తినడం వల్ల జుట్టు సమస్యలు తగ్గిపోయి. ఒత్తైన, నల్లని కురుల్ని సొంతం చేసుకోవచ్చు.
- చిలగడదుంపల్లో ఉండే విటమిన్ 'ఎ' కుదుళ్లలో సీబమ్ ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. ఫలితంగా కుదుళ్ల పొడిబారిపోకుండా జాగ్రత్తపడచ్చు.
- 'బి', 'ఇ' విటమిన్లతో పాటు జింక్, ఇతర అత్యవసర ఫ్యాటీ ఆమ్లాలు నిండిన నట్స్ జుట్టు ఎదుగుదలను ప్రేరేపిస్తాయి. ఇక గింజల్లో ఉండే ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు జుట్టు ఆరోగ్యానికి ఎంతో అవసరం.
- ఆకుకూరల్లో ఫోలేట్, ఐరన్, 'ఎ' 'సి' విటమిన్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి కుదుళ్లను దృఢంగా చేసిజుట్టు ఒత్తుగా పెరిగేలా చేస్తాయి.

## తుంగభద్ర తట వాసినే నమః

ఆధ్యాత్మికం



**శ్రీ బి.వి. నరసింహ స్వామిగారు** సాయిబాబాను ఓం గోదావరి తట షిరిడి వాసినే నమః అనీ కీర్తిస్తారు. అష్టోత్తర శత నామావళిలో, మహాసమాధి అనంతరం సాయి తెలుగు ప్రాంతాలలో మందిరాలు నిర్మింపచేసుకున్నాడు. తొలినాటి సాయి మందిరాలలో ఒకటి తుంగభద్ర నదీ తీరం వద్ద గల కర్నూలులోనిది. అసలు తుంగభద్ర నదీ తీరానికి సాయిబాబా రావటం ఒక విశేషం కాదు. సాయి ఆరతులలో నిర్మలనది తుంగ జల ప్రానీ అని కీర్తించటం ఈనాటిది కాదు. ఈ ఆలయ కర్త శ్రీ కె. వీరాస్వామిగారు ఆయన శ్రీమతి అన్నపూర్ణమ్మగారు 1949లో షిరిడీ వెళ్ళి, ఆ తరువాత అప్పటి కర్నూలు బస్‌స్టాండ్ వద్ద చిన్న పాకవేసి సాయి పూజ చేయటం నారాయణ స్వామి అనే మహనీయులు అటువైపు వచ్చాడు. ఆయన ఒక చోటును చూపి అచ్చట సాయి మందిరాన్ని నిర్మింపుమని శ్రీ వీరాస్వామిని కోరారు. 1949లో ఆలయ నిర్మాణం మొదలైంది. సాయి సహచర విద్యార్థిగా చెప్పబడే బ్రహ్మశ్రీ హిమవత్ పర్వత ఋషి బాల సన్యాసి మే 10, 1949న ఆలయానికి శంకుస్థాపన చేశారు. ఇక్కడ ప్రతిష్ఠించిన విగ్రహం ఆగ్రాలో తయారై పాకిస్థాన్‌కు వెళ్ళి అక్కడ నుండి నాగర్‌కర్నూలుకు వెళ్ళి తరువాత కర్నూలుకు చేరింది.



ఈ ఆలయం నక్షత్ర ఆకారంలో ఉంటుంది. ఈ మందిరం దక్షణ షిరిడీగా ఖ్యాతి పొందింది. ఈ ఆలయాన్ని గూర్చి పలువురు పలుగాథలు చెబుతారు. 1954లో తెలుగు ప్రఖ్యాత రచయిత శ్రీ త్రిపురనేని గోపీచంద్‌గారు కర్నూలులో పనిచేసేవారు. ఆయనకు నాస్తిక భావాలుండేవి. ఒకసారి ఆయన భార్య శకుంతల దేవి ప్రసవం నిమిత్తం కర్నూలు ఆసుపత్రిలో చేరింది. ప్రసవం కష్టమవుతున్నది. సాయి మందిరం ప్రక్కనుండి వెళ్తూ అప్రయత్నంగా సాయి బాబా సర్వ శక్తిమంతుడైతే నా భార్య ప్రసవం వెంటనే జరగాలి అనుకున్నారు. ఆయన ఆసుపత్రి చేరేలోగా ఒక ఫకీరు వచ్చి గోపీచంద్‌గారి భార్యను బిడ్డా! భయంలేదు. సుఖ ప్రసవమవుతుంది అని దీవించారు. ఆమె నుదుట ఊదిపెట్టి, నీరుత్రాగించారు. సుఖ ప్రసవమైంది. ఆ బిడ్డకి సాయిచంద్ అనే నామకరణం చేశారు. ఆ తుంగభద్ర తటవాసిని ధ్యానించెదము గాక !

**- యం.పి.సాయినాథ్**

## ఆస్ట్రేలియా పర్యటనకు టీమిండియా ఖరారు

### జట్టు కెప్టెన్‌గా రుతురాజ్ గైక్వాడ్

**ఢిల్లీ:** ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లే 15 మంది సభ్యులతో కూడిన టీమిండియా-ఎ జట్టును భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ప్రకటించింది. గత కొంత కాలంగా దేశవాళీ క్రికెట్‌లో అద్భుతాలు సృష్టిస్తున్న ఆటగాళ్లందరికీ భారత్ ఎ జట్టులో చోటు దక్కింది. మహారాష్ట్ర ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్‌కు కెప్టెన్సీగా బాధ్యతలు అప్పగించారు. ఓపెనర్ అభిమన్యు ఈశ్వరన్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు.



ఇండియా ఎలో ఇద్దరు లెఫ్ట్ ఆర్మ్, టూ ఆర్మ్ పేసర్లు ఎంపికయ్యారు. గత కొన్ని నెలలుగా భారత్ జట్టుకు ఎంపిక కాని యువ వికెట్ కీపర్ ఇషాన్ కిషన్‌కు భారత్-ఎ జట్టులో చోటు దక్కింది. వికెట్ కీపర్లుగా ఇషాన్ కిషన్, అభిషేక్ పోరెల్ ఎంపికయ్యారు. ఇషాన్ గత కొన్ని నెలల్లో రెడ్ బాల్ క్రికెట్‌లో మూడు సెంచరీలు సాధించాడు. అతను డిసెంబరు 2023లో దక్షిణాఫ్రికా పర్యటన నుండి తిరిగి వచ్చినప్పటి నుండి భారత్ క్రికెట్ బోర్డు అతన్ని కనికరించడం లేదు. ఇప్పుడు దేశవాళీ క్రికెట్ ద్వారా మళ్లీ సీనియర్ జట్టు వైపు అడుగులు వేశాడు. సుతార్ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్ బౌలర్ కాగా, కోటియన్ ఆఫ్ స్పిన్నర్ ఎంపికయ్యారు. ఇక నితీష్ కుమార్‌రెడ్డి ఫాస్ట్ ట్రాక్ చేస్తూనే సీమ్ బౌలింగ్ ఆలౌండర్‌గా ఎంపికయ్యాడు. హార్ధిక్ పాండ్యా వారసుడిగా అతడిని పరిగణిస్తున్నారు. నితీశ్‌రెడ్డి ఇటీవలే బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్‌లో అంతర్జాతీయ అరంగేట్రం చేసి మెరుపు ఇన్నింగ్స్ ఆడిన రికార్డుఉంది. అయితే ఈపర్యటనకు శ్రేయాస్ అయ్యర్ ఎంపిక కాలేదు. తాజాగా ముంబై తరపున సెంచరీ సాధించినా సెలక్టర్లు పట్టించుకో లేదు. టీమిండియా జట్టులో రుతురాజ్ గైక్వాడ్ (కెప్టెన్), అభిమన్యు ఈశ్వరన్ (వైస్ కెప్టెన్), సాయి సుదర్శన్, నితీస్ కుమార్‌రెడ్డి, దేవదత్ పడిక్కల్, రికీ భుయ్, బాబా ఇందర్‌జిత్, ఇషాన్ కిషణ్ (వికెట్ కీపర్), అభిషేక్ పోరెల్ (వికెట్ కీపర్), ముఖేష్ కుమార్, ఖలీల్ అహ్మద్, యష్ దయాల్, మానవ్ సుతార్, తనుష్ కొటియన్. ఇక టీమిండియా ఆస్ట్రేలియా పర్యటన షెడ్యూల్‌కు సంబంధించి భారత్-ఎ జట్టు రెండు ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడనుంది. ఈ మ్యాచ్‌లు వరుసగా ఈ నెల 31వ తేదీ, నవంబరు 7 నుండి మాకే, మెల బోర్న్‌లలో జరుగుతాయి. ఆ తర్వాత, టీమిండియా ఆటగాళ్లు భారత్ సీనియర్ల జట్టుతోనూ ఓ వార్మప్ మ్యాచ్ ఆడనున్నారు. నవంబరు 22వ తేదీన పెర్త్ టెస్టుకు ముందుకు ఈ మ్యాచ్ జరగనుంది.



## భారత్ హ్యాట్రిక్ విజయం

**ఢిల్లీ:** సుల్తాన్ జోహార్ కప్ అండర్-21 పురుషుల హాకీ టోర్నమెంట్‌లో భారత్ జట్టు వరుసగా మూడో విజయం సాధించి హ్యాట్రిక్ నమోదు చేసింది. ఆతిథ్య మలేషియా జట్టుతో కౌలాలంపూర్‌లో జరిగి రౌండ్ రాబిన్ లీగ్ మ్యాచ్‌లో భారత్ జట్టు 4-2 గోల్స్ తేడాతోగెలిచింది. భారత్ తరపున శారదానంద్‌తివారీ 11వ నిముషంలో, అర్షదీప్ సింగ్ 13వ నిములోను, తాలెమ్ ప్రియోబర్తా 39వ నిముషంలోనూ, రోహిత్ 40వ నిముషంలో ఒక్కో గోల్ చేశారు. మలేషియా జట్టుకు మొహమ్మద్ డానిష్ 8వి నిముషంలో, హారిస్ ఉస్మాన్ 9వ నిముషంలో ఒక్కో గోల్ అందించారు. భారత్ జట్టుకు 5 పెనాల్టీ కార్నర్‌లు, మలేసియా జట్టుకు 4 పెనాల్టీ కార్నర్‌లులభించాయి. 6జట్లు పోటీపడుతున్న ఈ టోర్నమెంట్‌లో భారత్ ఆడిన 3 మ్యాచ్‌ల్లోనూ గెలిచి 9 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. 5పాయింట్లతో న్యూజిలాండ్ రెండోస్థానంలో ఉంది. రౌండ్ రాబిన్ లీగ్ మ్యాచ్‌లు ముగిశాక టాప్-2లో నిలిచిన జట్లు ఫైనల్లో తలపడతాయి.

## టెస్ట్ ర్యాంకింగ్స్‌లో పై పైకి రిషబ్

### 8వ స్థానంలో కోహ్లీ.. 15వ ప్లేస్‌లో కెప్టెన్ రోహిత్



**ఢిల్లీ:** టెస్ట్ ర్యాంకింగ్స్‌లో రిషబ్ పంత్ విరాట్ కోహ్లీని అధిక మించాడు. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ బుధవారం తాజా టెస్టు ర్యాంకిం గ్స్‌ను విడుదల చేసింది. ఈ ర్యాకింగ్స్‌లో టీమిండియా యంగ్ బ్యాటర్ రిషబ్ పంత్ మూడు స్థానాలు ఎగబాకి విరాట్ కోహ్లీని దాడిపోయాడు. ప్రస్తుతం పంత్ 745 రేటింగ్స్‌తో ఆరో స్థానంలో నిలిచాడు. మరోవైపు కోహ్లీ 720 రేటింగ్స్‌తో ఒక స్థానం దిగజారి 8వ స్థానానికి పడిపోయాడు. ఇక యంగ్ బ్యాటర్ యశస్వి జైస్వాల్ 780 రేటింగ్స్‌తో 4వ స్థానంలో కొనసాగుతున్నాడు. టాప్ 5 బ్యాటర్లలో ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ 917 రేటింగ్స్‌తో అగ్రస్థానంలో ఉన్నాడు. రెండో స్థానంలో 821 రేటింగ్స్‌తో న్యూజిలాండ్ బ్యాటర్ కేన్ విలియమ్సన్, 803 రేటింగ్స్‌తో మూడో స్థానంలో ఇంగ్లాండ్ ప్లేయర్ హ్యారీ బ్రూక్, 780 రేటింగ్స్‌తో భారత్ బ్యాటర్ యశస్వీ జై స్వాల్, 757 రేటింగ్స్‌తో ఆస్ట్రేలియా ఆటగాడు స్టీవ్ స్మిత్ ఉన్నాడు. కాగా టాప్ 10లో ముగ్గురు టీమిండియా బ్యాటర్లు ఉన్నారు. ఇక టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ రెండు స్థానాలు కోల్పోయి 15వ స్థానంలో కొనసాగుతున్నాడు. మరోవైపు భారత్‌తో తొలి టెస్టులో భారీ శతకంతో అదరగొట్టిన రచిన్ రవీంద్ర తాజా ర్యాంకింగ్స్‌లో ఏకంగా 36 స్థానాలు ఎగబాకాడు. 681 రేటింగ్స్‌తో రచిన్ ప్రస్తుతం 18వ ప్లేస్‌లో ఉన్నాడు. ఇక పాకిస్తాన్ ప్లేయర్ సలమ్ అఘా 8 స్థానాలు మెరుగుపర్చుకుని 684 రేటింగ్స్‌తో 14వ స్థానంలో ఉన్నాడు. అలాగే పాకిస్థాన్ మాజీ కెప్టెన్ బాబర్ అజామ్, టీమిండియా యంగ్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ మరో 4 స్థానాలు కోల్పోయారు. ఈ ఇద్దరు 677 రేటింగ్స్‌తో ప్రస్తుతం 19వ స్థానంలో కొనసాగుతున్నారు. కాగా టెస్టు బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రిత్ బుమ్రా 871 రేటింగ్స్‌తో అగ్రస్థానం పదిలపరచుకున్నాడు. సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ 849 రేటింగ్స్‌తో 2వ స్థానంలను, జోష్ హేజల్‌వుడ్ 847 రేటింగ్స్‌తో, పాట్ కమిన్స్ 820 రేటింగ్స్‌తో, కగిసొ రబాడ 820 రేటింగ్స్‌తో వరుసగా తర్వాతి స్థానాల్లో ఉన్నారు.

## దగ్గరపడుతున్న రిటైనర్ల గడువు

### ఆటగాళ్లకు కోట్లు కురిపిస్తున్న వేలం

### రిటైనర్లకే రూ.55 కోట్లు సన్ రైజర్స్ ఖర్చు



**ఢిల్లీ:** రిటైన్ జాబితాలను సమర్పించడానికి ఫ్రాంచైజీలకు గడువు మరో వారం రోజులే ఉంది. ఈ నెల 31వ తేదీ లోపు ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) వేలానికి సంబంధించి ఫ్రాంచైజీలు తమ రిటైన్ ప్లేయర్ల జాబితాను దాఖలు చేయాల్సి ఉంటుంది. ఒక్కో ఫ్రాంచైజీ ఆరుగురు ప్లేయర్లను రిటైన్ చేసుకునే అవకాశం ఉంది. అందులో గరిష్టంగా 5గురు క్యాప్డ్ ప్లేయర్లు, ఇద్దరు అన్ క్యాప్డ్ ప్లేయర్లకు ఛాన్స్ ఉంది. ఇందుకు అనుగుణంగా నిర్ణయించిన ధరలతో రిటైన్ చేసుకోచ్చు. లేదా ఆర్‌టీఎమ్ కార్డ్ ద్వారా ఫ్రాంచైజీ దక్కించుకోవచ్చు. అయితే రిటైన్ చేసుకునే ప్లేయర్లకు వరుసగా రూ.18 కోట్లు, రూ.14 కోట్లు, రూ.11 కోట్లు చెల్లించాలి. నాలుగు, ఐదో ఆటగాడిని తీసుకోవాలనుకుంటే తిరిగి రూ.18 కోట్లు, రూ.14 కోట్లను ఇవ్వాలి. అన్‌క్యాప్డ్ ప్లేయర్‌ను రిటైన్ చేసుకుంటే మాత్రం రూ.4 కోట్లు చెల్లించాలి. రిటెన్షన్ నిర్ణీత ధర కంటే ఎక్కువ మొత్తాన్ని ఫ్రాంచైజీలు ఇవ్వాలనుకుంటే అది ఆయా ఫ్రాంచైజీలకే బిసిసిఐ వదలివేసింది. అయితే గతంలో ఫ్రాంచైజీలకు కలిసొచ్చే ఒక నిబంధనను బిసిసిఐ ఈ సారి తొలగించనుంది. 2022 మెగా వేలానికి బిసిసిఐ ఫ్రాంచైజీలకు లెస్సర్ ఎమౌంట్ రూర్ అమలు చేసింది. అంటే నిర్ణీత ధర కంటే ఎక్కువ మొత్తాన్ని ఫ్రాంచైజీ ఆటగాళ్లకు చెల్లించినా, దాన్ని పర్స్ నుండి మినహాయించింది. ఈ లెక్కన గత ఐపీఎల్ 2022 మెగా వేలానికి సంబంధించి ఓ ప్లేయర్ అత్యధిక ధర రూ.15 కోట్లు నిర్ణయించింది. విరాట్ కోహ్లీకి రూ.17 కోట్లు, రోహిత్ శర్మకు రూ.16 కోట్లు చెల్లించారు. అయితే సదరు ఫ్రాంచైజీలు రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు, ముంబై ఇండియన్స్ తమ మొత్తం నుండి రూ.15 కోట్లను మాత్రమే కోత విధించింది. కానీ ఈ సారి అలా కుదరదు. తమ మొత్తంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు రూ.17 కోట్లు, ముంబై ఇండియన్స్ రూ.16 కోట్లను చెల్లించాల్సి వస్తుంది.

సన్ రైజర్స్ హైదరాబాద్ అయితే తమ ఆటగాళ్లు హెన్రిచ్ క్లాసెన్, ప్యాట్ కమిన్స్, అభిషేక్ శర్మలకు వరుసగా రూ.23 కోట్లు, రూ.18 కోట్లు, రూ.14 కోట్లు చెల్లించి రిటైన్ చేసుకోవాలని చూస్తోంది. అయితే నిబంధనల ప్రకారం ఈ ఆటగాళ్లకు ఎక్కువ ధర వెచ్చించినా హైదరాబాద్ సన్ రైజర్స్ తమ పర్స్ వ్యాల్యూ నుండి రూ.43 కోట్లు (నిర్ణీత ధర రూ.18 కోట్లు, రూ.14 కోట్లు, రూ.11 కోట్లు మాత్రమే కోల్పోవాల్సి ఉండేది. కానీ ఇప్పుడు సన్ రైజర్స్ తమ పర్స్‌లోని రూ.120 కోట్లలో రిటైన్ చేసుకునే ఈ ముగ్గురుకి రూ.55 కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. మిగిలిన మొత్తం నుండి మెగా వేలంలో ఇతర ఆటగాళ్లను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో ఐపీఎల్ వేలం ఆటగాళ్లకు రూ.కోట్లను కురిపించడం విశేషం.




## టెస్ట్ సిరీస్‌లో ఎట్టకేలకు లీడ్‌లో బంగ్లా

### దక్షిణాఫ్రికాపై 81 పరుగుల ఆధిక్యం

**ఢిల్లీ:** టెస్టు సిరీస్‌లో ఎట్టకేలకు బంగ్లాదేశ్ జట్టు ఆధిక్యంలోకి వచ్చింది. దక్షిణాఫ్రికాతో రెండు టెస్టుల సిరీస్‌లో భాగంగా బుధవారం నాటి మూడో రోజు ఆట ముగిసే సరికి మిరాజ్ 87 పరుగులు, నయీం హసన్ 16 పరుగులతో క్రీజులో ఉన్నారు. బంగ్లాదేశ్ 85 ఓవర్ల ఆటలో 7 వికెట్ల నష్టానికి 283 పరుగులు చేసి 81 పరుగుల లీడ్‌లోకి వచ్చింది. ఇక బంగ్లా రెండో ఇన్నింగ్స్‌లో ప్రొటీస్ బౌలర్లలో కగిసో రబాడ 4 వికెట్లతో చెలరేగగా, కేశవ్ మహారాజ్ 3 వికెట్లు పడగొట్టాడు. కాగా సౌతాఫ్రికాతో తొలి టెస్టులో బంగ్లాదేశ్ స్పిన్ బౌలింగ్ ఆల్ రౌండర్ మెహదీ హసన్ మిరాజ్ అద్భుత ప్రదర్శన కనపరుస్తున్నాడు. ఈ మ్యాచ్‌లో 2 వికెట్లు తీయడంతో పాటు, బ్యాట్ ఝుళిపిస్తూ సత్తా చాటుతున్నాడు. మిరాజ్ సూపర్ బ్యాటింగ్ కారణ:గానే బంగ్లా ఇన్నింగ్స్ ఓటమి నుండి తప్పించుకుని మళ్లీ పోటీలోకి వచ్చే స్థితిలో నిలిచింది. కాగా రెండు టెస్టుల సిరీస్ ఆడేందుకు దక్షిణాఫ్రికా బాంగ్లాదేశ్‌లో పర్యటిస్తోంది. ఇందులో భాగంగా సోమవారం ఢాకా వేదికగా తొలి రోజు ప్రోటీన్ బౌలర్ల ధాటికి బంగ్లాదేశ్ నిలువ లేక తొలి ఇన్నింగ్స్‌లో 106 పరుగులకే ఆలౌట్ అయింది. దక్షిణాఫ్రికా బౌలర్లలో కగిసో రబాడ, వియాన్ ముల్డర్, కేశవ్ మహారాజ్ మూడేసి వికెట్లు పడగొట్టగా, డేన్ పీడ్ ఒక వికెట్ దక్కించుకున్నాడు. ఈ క్రమంలో బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా 308 పరుగులు చేసి తొలి ఇన్నింగ్స్‌లో బంగ్లా కంటే 202 రన్స్ ఆధిక్యంలో నిలిచింది. అయితే రెండో రోజు ఇన్నింగ్స్‌లోనూ బంగ్లాకు శుభారంభం లభించ లేదు. ఓపెనర్ షాద్మన్ ఇస్లాం, వన్‌డౌన్ బ్యాటర్ మొమినుల్ హక్ పూర్తిగా విఫలమయ్యారు. ఈ దశలో మరో ఓపెనర్ మహ్మదుల్ 40 పరుగులతో రాణించగా, కెప్టెన్ నజ్ముల్ షాంటో 23 పరుగులతో అతడికి సహకరించాడు. ముష్ఫికర్ రహీం 33 పరుగులతో చతికిలపడగా, వికెట్ కీపర్ లిటన్ దాస్ 7 పరుగులకే ఔటయ్యాడు. ఫలితంగా ఇన్నింగ్స్ తేడాతో ఓటమిపాలయ్యే దుస్థితిలో ఉన్న బంగ్లాదేశ్ మిరాజ్ ఆపద్బాంధవుడయ్యాడు. 7వ స్థానంలో బ్యాటింగ్ వచ్చిన అతడు ఊహించని తీరిలో దక్షిణాఫ్రికా బౌలర్లకు షాకిచ్చాడు. తన విశ్వరూపం ప్రదర్శిస్తూ అర్థ శతకం పూర్తి చేశ్వాడు. బుధవారం నాటి మూడో రోజు మ్యాచ్‌లో భాగంగా 171 బంతులు ఎదుర్కొని 87 పరులుగలతో అజేయంగా నిలిచాడు. మిరాజ్‌తో పాటు, వికెట్ కీపర్ బ్యాటర్ జాకిర్ అలీ 58 పరుగులతో సైతం హాఫ్ సెంచరీ చేసి రాణించాడు. ఈ క్రమంలో వీరిద్దరూ కలిసి దక్షిణాఫ్రికాపై సరికొత్త రికార్డు నెలకొల్పాడు. 138 పరుగుల భాగస్వామ్యం నమోదు చేయడంతో బంగ్లాదేశ్ లీడ్‌లోకి వచ్చింది.


# వాణిజ్యం

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 23:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిసాయి. ఉదయం లాభాల్లో చలించిన సూచీలు, మధ్యాహ్నం తర్వాత మళ్లీ నష్టాల్లోకి జారుకున్నాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్ రాణించినప్పటికీ, ఐసిఐసిఐ బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎల్‌అండ్‌టి షేర్లు సూచీలను పడేశాయి. ఉదయం సెన్సెక్స్ 79,921.13 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. కాసేపటికే లాభాల్లోకి వెళ్లిన సూచి, ఇంట్రాడేలో 80,646.31 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరింది. తర్వాత నష్టాల బాటపట్టింది. చివరికి 138.74 పాయింట్ల నష్టంతో 80,081.99 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 36.60 పాయింట్ల నష్టంతో 24,435.50 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.08గా ఉంది. మహీంద్రా అండ్ మహీంద్రా, సన్‌ఫార్మా, ఎల్‌అండ్‌టి, అదానీ పోర్ట్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. బజాజ్ ఫైనాన్స్. టెక్ మహీంద్రా, టిసిఎస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 75.14 డాలర్ల వద్ద, బంగారం ఔన్సు 2764 డాలర్ల వద్ద ట్రేడయింది. కొత్తగా యుపిఐ వినియోగదారులను చేర్చుకోవడానికి పేటిఎంకు ఎన్‌పిసిఐ అనుమతిచ్చిన నేపథ్యంలో ఆ కంపెనీ షేర్లు రాణించాయి. ఇంట్రాడేలో 12శాతం వరకు లాభపడ్డాయి. చివరికి ఎన్ఎస్ఇలో ఒక్కో షేరు 7.54శాతం లాభంతో 738.20 వద్ద ముగిసింది. మరో వైపు హ్యుండాయ్ మోటార్ ఇండియా షేర్లు కూడా బుధవారం రాణించాయి. ఇంట్రాడేలో 6శాతం వరకు షేరు లాభపడింది. చివరికి 4.42 శాతం లాభంతో 1900 రూపాయల వద్ద స్థిరపడింది.




## జొమాటో ప్లాట్‌ఫామ్ ఫీజు పెంపు




**ముంబై, అక్టోబరు 23:** ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ జొమాటో పండగ వేళ ప్లాట్‌ఫామ్ ఫీజును పెంచింది. ఇక నుంచి ప్రతి ఆర్డర్‌పై రూ.10 చొప్పున వసూలు చేయనుంది. ఇంతకు ముందు ఈ ప్లాట్‌ఫామ్ ఫీజు రూ.7గా ఉండేది. పండగ సీజన్‌లో సేవలు అందించేందుకు ప్లాట్‌ఫామ్ ధరలు పెంచాం. మా బిల్లులు చెల్లించేందుకు ఈ రుసుములు సాయపడతాయి అని కంపెనీ తన యాప్ ద్వారా తెలియ చేసింది. జొమాటో ప్లాట్‌ఫామ్ ఫీజును పెంచడం ఇదే మొదటిసారి కాదు. జొమాటో కంపెనీని లాభంలోకి తీసుకొచ్చేందుకు తొలిసారి 2023 ఆగస్టులో ప్లాట్‌ఫాం ఫీజును ప్రవేశపెట్టింది. మొదటి ఆర్డర్‌కు రూ.2 చొప్పున వసూలు చేసేది. క్రమంగా దాన్ని పెంచుతూ వచ్చింది. తాజాగా ఈ ఫీజుకు రూ.10కి తీసుకొచ్చింది. రోజుకు ఈ ప్లాట్‌ఫామ్ 2-2.5 మిలియన్‌ల ఫుడ్ ఆర్డర్లను డెలివరీ చేస్తుందని అంచనా. ప్లాట్‌ఫామ్ ఫీ పెంపుతో కంపెనీ వృద్ధిపై ప్రభావం చూపనుంది. ఈ ప్రకటన నేపథ్యంలో కంపెనీ షేర్లు రాణించాయి.

## విండ్ ఫాల్ టాక్స్ రద్దుకు సర్కార్ యోచన!

**న్యూఢిల్లీ, అక్టోబరు 23:** దేశీయంగా ఉత్పత్తి చేస్తున్న ముడి చమురుపై విధిస్తున్న విండ్‌ఫాల్ టాక్స్‌ను రద్దు చేయాలని కేంద్రం భావిస్తోంది. రద్దుకు ఇప్పటికే ఆర్థిక మంత్రిత్వ కసరత్తు మొదలుపెట్టిందని ప్రధానమంత్రి సలహాదారు తరుణ్ కపూర్ తెలిపారు. అతర్జాతీయంగా చమురు ధరలు తగ్గిన నేపథ్యంలో ఈ పన్నుకు ప్రాధాన్యం తగ్గిపోయిందని పేర్కొన్నారు. పెట్రోలియం శాఖ ఇప్పటికే ఈ విషయాన్ని ఆర్థిక మంత్రిత్వ శాఖకు తెలియచేసి ఉంటుందని తాను భావిస్తున్నట్లు ఓ కార్యక్రమం సందర్భంగా చెప్పారు. దీని రద్దును ఆర్థిక మంత్రిత్వశాఖ పరిశీలిస్తోందని పేర్కొన్నారు. ఇదే జరిగితే రిలయన్స్, ఓఎన్‌జిసి వంటి కంపెనీలకు ఊరట లభించినట్లే అవుతుంది. పెట్రోల్, డీజిల్, విమాన ఇంధనం (ఎటిఎఫ్) ఎగుమతులపై 2022 జులై 1 నుంచి భారత్ విండ్‌ఫాల్ టాక్స్ విధిస్తోంది. అంతకుముందు రెండు వారాల సగటు చమురు ధరల ఆధారంగా ప్రతి 15 రోజులకొకసారి ప్రభుత్వం పన్ను రేట్లను సవరిస్తుంటుంది. తమ ప్రమేయం లేకున్నా, బాహ్య కారకాల వల్ల



దేశీయంగా చమురు ఉత్పత్తి చేసే కంపెనీలకు వచ్చే లాభాలపై విధించే పన్నే ఈ విండ్‌ఫాల్ టాక్స్. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో పశ్చిమ దేశాలపై ఆంక్షలు విధించడంతో క్రూడాయిల్ ధరలు విపరీతంగా పెరిగాయి. ఈ సమయంలో దేశీయ కంపెనీలకు భారీ లాభాలు వస్తుండడంతో విండ్‌ఫాల్ టాక్స్‌ను కేంద్రం ప్రవేశపెట్టింది. అంతర్జాతీయంగా ధరలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో దీన్ని రద్దు చేయాలని కేంద్రం భావిస్తోంది.

## బిసిసిఐ ఆ సొమ్మును డిపాజిట్ చేయాలి:

### బైజూస్ కేసులో సుప్రీం ఆదేశం

**న్యూఢిల్లీ, అక్టోబరు 23:** బిసిసిఐతో సెటిల్‌మెంట్ కేసులోబైజూస్ కష్టాలు ఇప్పట్లో తీరేట్లు లేవు. ఇటీవల జాతీయ కంపెనీ లా అప్పిలేట్ ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌టి) ఆమోదించిన రూ.158.9 కోట్ల సెటిల్‌మెంట్‌ను నిలిపివేస్తూ ఆదేశాలు జారీచేసింది. భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు ఆ మొత్తం సొమ్మును క్రెడిటార్స్ కమిటీ వద్ద డిపాజిట్ చేయాలని పేర్కొంది. వాస్తవానికి గతంలో తీర్పునిచ్చే సమయంలో ఎన్‌సిఎల్‌టి తన బుర్రను ఏమాత్రం వాడకుండా బైజూస్ దివాలా పిటిషన్‌ను ముగించిందని వ్యాఖ్యానించింది. చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా డివై చంద్రచూడ్, జస్టిస్ జె.బి.పార్థివాలా, జస్టిస్ మనోజ్‌మిశ్రాతో కూడిన బెంచ్ ఈ మేరకు ఆదేశాలను జారీచేసింది. బిసిసిఐతో రూ.158.9 కోట్ల బకాయిల సెటిల్‌మెంట్‌ను జాతీయ కంపెనీ లా అప్పిలేట్ ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్ఎటి) ఈ నెల 2న ఆమోదిస్తూ, బైజూస్‌పై దివాలా ప్రొసీడింగ్స్‌ను పక్కనపెట్టాల్సిందిగా ఆదేశించింది. ఇది బైజూస్‌కు పెద్ద ఊరటగా నిలిచింది. కంపెనీ అధిపతి బైజూ రవీంద్రన్ చేతికి పగ్గాలు అందించేందుకు మార్గం సుగమం చేసింది. అయితే ఇది ఎంతోకాలం నిలవలేదు. ఇప్పటికే సదరు ఎడ్‌టెక్ సంస్థకు అమెరికాకు చెందిన గ్లాస్ ట్రస్ట్ కంపెనీ ఓ రుణదాత. అది ఈ తీర్పుపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఆగస్టు 14న ఈ తీర్పుపై స్టేను మంజూరుచేసింది. తాజాగా బిసిసిఐ ఆ సొమ్మును రుణదాతల కమిటీ వద్ద డిపాజిట్ చేయాలని ఆదేశించింది. మరోవైపు రుణదాతలు తనతో కొనసాగేందుకు సిద్ధపడితే, వారికి మొత్తం అప్పును తిరిగి చెల్లిస్తామని కొన్నాళ్ల క్రితమే బైజూస్ వ్యవస్థాపకుడు బైజూ రవీంద్రన్ తెలిపారు. బైజూస్‌పై దివాలా ప్రక్రియ కొనసాగితే రుణదాతలకు ఎటువంటి డబ్బూ అందదు. ఒకవేళ వారు నాతో కలిసి పనిచేస్తే, నేను కంపెనీ నుంచి ఒక్క రూపాయి తీసుకోవడానికి ముందే వారి బకాయిలు చెల్లిస్తాను. మేం 140 మిలియన్ డాలర్లు చెల్లించినా, మొత్తం రుణం 1.2 బిలియన్ డాలర్లు ఇవ్వాలని వారు అంటున్నారు. ఇప్పటికే వాటిని పెట్టుబడులుగా పెట్టాం. చాలా మంది సెటిల్‌మెంట్ కావాలంటున్నారు. కానీ ఒకరిద్దరు ఒప్పుకోవట్లేదు అని నాడు వెల్లడించారు. సంస్థాగత ఇన్వెస్టర్ల నుంచి 1.2 బిలియన్ డాలర్ల టర్మ్‌లోని బిను బైజూస్ సమీకరించింది. అమెరికాకు చెందిన ఈ రుణదాతలు 1.35 బిలియన్ డాలర్ల బకాయిలు కట్టాలంటూ భారతకోర్టుల్లో బైజూస్‌పై కేసులు వేశారు. తాజాగా ఈబకాయిలను 1.5 బిలియన్ డాలర్లుగా వారు చెప్పడం ఆ సంస్థకు తలనొప్పిగా మారింది.



## బీమా రంగంలో జెవి ఏర్పాటుకు జియో యత్నాలు!

**ముంబై, అక్టోబరు 23:** రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన జియో ఫైనాన్షియల్ సర్వీసు బీమా రంగంలో జాయింట్ వెంచర్ (జెవి) ఏర్పాటుకు యత్నాలు మొదలుపెట్టింది. ఇప్పటికే ఈ అంశంపై అలియాంజ్ ఎస్ఇతో చేతులు కలిపేందుకు చర్చలు జరుపుతున్నట్లు కథనాలు వెలువడ్డాయి. ఈ జర్మనీ సంస్థ భారత్‌లో బజాజ్ ఫిన్‌సర్వ్‌తో కలిసి పనిచేస్తోంది. తాజాగా ఆ భాగస్వామ్యం నుంచి బయటకు రావాలని బజాజ్ యత్నిస్తున్నట్లు ఒక నివేదిక పేర్కొంది. మరోవైపు భారత్ మార్కెట్లో కొనసాగుతామని అలియాంజ్ చెబుతోంది. ప్రస్తుతం జియో ఫైనాన్షియల్‌కు నాన్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ హోదాలో ప్రముఖ బ్యాంకర్ కె.వి.కామత్

ఇప్పటికే ఉన్న రెండు జెవిలను రద్దు చేసుకోవాలని చూస్తోంది. ఈ క్రమంలో అలియాంజ్, జియో కలిసి జనరల్ ఇన్సూరెన్స్, లైఫ్ ఇన్సూరెన్స్ సేవల సంస్థను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నాయి. ప్రస్తుతం ఈ అంశంపై చర్చలు ప్రాథమిక స్థాయిలో ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై జియో ఫైనాన్షియల్స్ ప్రతినిధి మాట్లాడుతూ తాము ఊహాగానాలపై స్పందించలేమన్నారు. ఏమైనా ఆ దిశగా పరిణామాల్లో పురోగతి చోటు చేసుకొంటే, ఎప్పటిలాగానే నిబంధనల ప్రకారం బహిర్గతం చేస్తాం అని పేర్కొన్నారు. ఈ కథనాలపై అలియాంజ్ వైపు నుంచి ఎటువంటి స్పందనా రాలేదు. మ్యూనిచ్ కేంద్రంగా పనిచేసే అలియాంజ్ భారత్‌లో

వ్యవహరిస్తున్నారు. ఆయనకు ఇప్పటికే బ్యాంకింగ్, ఇన్సూరెన్స్ బ్రోకరేజీ రంగంలో విశేష అనుభవం ఉంది. భారత్‌లో బీమా రంగం వేగంగా అభివృద్ధి చెందుతోంది. ప్రస్తుతం ఇక్కడ బీమా వాడకం, ప్రీమియం టూ జిడిపి నిష్పత్తి దక్షిణాఫ్రికా, కెనడా



కంటే తక్కువగా ఉంది. భవిష్యత్తులో ఈ రంగం వేగంగా అభివృద్ధి చెందుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## పాలసీదారుల డేటా లీక్!

**ముంబై, అక్టోబరు 23:** పాలసీదారుల డేటా లీకేజీ ఉదంతాల నేపథ్యంలో ఐటి సిస్టమ్‌లను ఆడిట్‌చేయాలని బీమా రంగ నియంత్రణ సంస్థ ఐఆర్‌డిఎఐ బీమా కంపెనీలను ఆదేశించింది. ఇందుకోసం స్వతంత్ర ఆడిటర్‌ను నియమించుకోవాలని సూచించింది. ఆయా సంస్థల యాజమాన్యాలతో కలిసి పరిస్థితిని పర్యవేక్షిస్తామని వివరించింది. ఐఆర్‌డిఎఐ ప్రకటనలోని వివరాల ప్రకారం డేటా ఉల్లంఘనలను చాలా తీవ్రంగా పరిగణిస్తున్నాం. పాలసీదారుల ప్రయోజనాలు కాపాడేందుకు సంస్థ చర్యలు తీసుకుంటోంది. బీమా తీసుకున్న వారి డేటా లీకేజీ ఉదంతాల నేపథ్యంలో రెండు సంస్థలకు చెందిన ఐటి సిస్టమ్‌లను ఆడిట్ చేయాలి. ఇందుకు స్వతంత్ర ఆడిటర్‌ను నియమించుకోవాలి. ఆయాసంస్థల యాజమాన్యాలతో కలిసి ఐఆర్‌డిఎఐ పరిస్థితిని పర్యవేక్షిస్తుంది అని తెలిపింది. రెండు సంస్థల పేర్లను ఐఆర్‌డిఎఐ వెల్లడించకపోయినప్పటికీ, ఆ జాబితాలో స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ఉన్నట్లుగా భావిస్తున్నారు. డేటా లీకేజీ జరిగిన మాట వాస్తవమేనని ఆ కంపెనీ ఇటీవలే వెల్లడించడం ఇందుకు కారణం. ఇక డేటా ఉల్లంఘన బారినపడిన రెండో సంస్థ పేరు తెలియరాలేదు. ఇదిలా ఉండగా, స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్‌కు చెందిన 3.1 కోట్ల మంది చందాదారుల వ్యక్తిగత డేటా ఆన్‌లైన్‌లో అమ్మకానికి పెట్టారు. హ్యాకర్ షెన్‌జెన్ ఏర్పాటు చేసిన ఓ వెబ్ పోర్టల్‌లో స్టార్ హెల్త్ కస్టమర్ల ఫోన్ నంబర్, పాన్, చిరునామా, ముందస్తు వ్యాధుల చరిత్ర తదితర వివరాలు విక్రయానికి పెట్టినట్లు తెలిసింది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.